జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967, 7989694528

కృష్ణ శుక్రవారం 15 మే 2026 సంపుటి : 01 సంచిక : 112 పేజీలు : 12 వెల :3/- PRGI No. APTEL/26/A0119,

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## 16 రాష్ట్రాలు, 3 కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఎస్ఐఆర్ మూడో దశ

- మే 30 నుంచే అమలు : ఈసీ
- ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సహా 16 రాష్ట్రాలు, మూడు కేంద్రపాలిత ప్రాంతాల్లో మూడో దశ ఎస్ఐఆర్
- మే 30 నుంచి దశలవారీగా చేపట్టనున్న ప్రక్రియ
- మూడో దశలో దాదాపు 36.73 కోట్ల మంది ఓటర్ల వివరాల పరిశీలన




## నీట్ క్వశ్చన్ పేపర్‌కు రూ.5 లక్షలు విద్యార్థులతో నిందితుల డీల్!?

- నీట్-యూజీ 2026 పేపర్ లీక్ కేసును విచారిస్తున్న కొద్దీ సంచలన విషయాలు బయటకు
- స్థానికంగా డాక్టర్‌గా చలామణి అవుతోన్న శుభం, ఒక్క రోజు కూడా వైద్యకళాశాలకు వెళ్లకపోవడం గమనార్హం






## బ్యాక్‌లాగ్‌లు తగ్గించాలి

- గ్యాస్ పంపిణీలో జాప్యంపై మంత్రి నాదెండ్ల ఆగ్రహం
- కొన్నిచోట్ల సిలిండర్ల పంపిణీలో భారీ బ్యాక్‌లాగ్‌లు
- ఐదు రోజుల్లో డెలివరీ చేయాలని మంత్రి ఆదేశం
- పౌరసరఫరాల అధికారులతో మంత్రి నాదెండ్ల మనోహర్



## సమయపాలన పాటించరా?

- కార్యదర్శులపై సీఎం చంద్రబాబు ఆగ్రహం
- ఇంధన పొదుపు భేటీ
- అధికారుల ఆలస్యంపై సీఎం చంద్రబాబు ఆగ్రహం
- అధికారులు లేరేంటని విజయానంద్‌ను ప్రశ్నించిన సీఎం
- సీరియస్ యాక్షన్‌కు ఆదేశం

# వారానికి ఒకరోజు నో వెహికల్ డే

ప్రధాని పొదుపు చర్యలపై కేబినెట్ భేటీలో కీలక చర్చ

సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం

దాదాపు 40కి పైగా అజెండా అంశాలకు ఆమోదం తెలిపిన మంత్రివర్గం

ప్రధాని మోదీ పొదుపు పిలుపు చర్యలపై ప్రత్యేకంగా చర్చ



**అమరావతి**

ప్రధాని మోదీ పొదుపు చర్యల పిలుపుపై ఈ రోజు సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ప్రత్యేకంగా చర్చించారు. దాదాపు నాలుగు గంటలు జరిగిన ఈ సమావేశంలో 40కిపైగా అజెండా అంశాలపై చర్చించారు. ఇప్పటికే తమ కాన్వాయ్ వాహనాలు తగ్గించాలని భద్రత సిబ్బందికి ఇప్పటికే చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేశ్? సహా మంత్రులు ఆదేశాలు ఇవ్వగా అధికారులు, ఆ దిశగా చర్యలు తీసుకుని కాన్వాయ్?ని తగ్గించారు. అలానే కాన్వాయ్‌లు తగ్గించుకుంటే సరిపోదని ఇతర మార్గాలు చూడాలని ఇంక ప్రజలు బంగారం కొనుగోళ్లు తగ్గించాలని సీఎం సూచించారు. రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోం కల్పించే కీలక అంశంపై చర్చించారు. భారీ పెట్టుబడులు, పారిశ్రామికాభివృద్ధి, - మిగతా3లో



## సంక్షోభాల నివారణలో బ్రిక్స్ నిర్మాణాత్మక పాత్ర

- ఉగ్రవాదంపై కనికరం అస్సలొద్దు: ఎస్ జైశంకర్
- ప్రపంచ స్వరూపం మారుతున్న వేళ బ్రిక్స్ సమావేశానికి ప్రాధాన్యం
- కొత్త సవాళ్లతో అనేక దేశాల ఆందోళన.. సైనిక ఘర్షణలకు బదులు శాంతి చర్చలకు ప్రాధాన్యమివ్వాలి
- బ్రిక్స్ విదేశాంగ మంత్రుల సదస్సులో ఎస్ జైశంకర్ స్వాగతోపన్యాసం

## శబరిమల కేసులో తీర్పు రిజర్వ్ చేసిన సుప్రీంకోర్టు



- మే 29లోపు లిఖితపూర్వక వాదనలకు అనుమతి
- అయ్యప్ప ఆలయంలో మహిళలపై వివక్ష అంశంపై ముగిసిన వాదనలు
- మే 29లోపు లిఖితపూర్వక వాదనలు సమర్పించవచ్చన్న సుప్రీంకోర్టు

## ‘గ్రేటర్’ నగరాలుగా విజయవాడ, తిరుపతి

రెండు నగరాల్లో 138 పంచాయతీల విలీన ప్రతిపాదన

మహా విశాఖలో మరో 63 పంచాయతీలను చేర్చేందుకు కసరత్తు

జనగనణ పూర్తయ్యేలోగా ప్రక్రియ పూర్తి చేయనున్న పురపాలకశాఖ

3 నగరాల్లో పంచాయతీలు విలీనమైతే పెరగనున్న విస్తీర్ణం

**విజయవాడ**

విజయవాడ, తిరుపతిని ‘గ్రేటర్’ నగరాలుగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. పంచాయతీల విలీనంతో నగరాల విస్తీర్ణం విపరీతంగా పెంచి అభివృద్ధికి కొత్త దిశ చూపే ప్రయత్నం మొదలైంది. విశాఖలోనూ మరిన్ని పంచాయతీలు చేర్చి మహానగర విస్తరణకు కసరత్తు చేస్తోంది. జనగనణ పూర్తయ్యేలోగా ప్రక్రియ పూర్తి చేసి పట్టణాభివృద్ధికి బలమైన పునాది వేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో - మిగతా3లో






## రాహుల్ గాంధీ ఆదాయం, విదేశీ పర్యటనల ఖర్చుల్లో వ్యత్యాసం ఉంది

- ఆరోపణలను ఖండించిన కాంగ్రెస్
- గత 22 ఏళ్లలో రాహుల్ గాంధీ 54 విదేశీ ట్రిప్పులు
- ఈ పర్యటనల మొత్తం ఖర్చు రూ.60 కోట్లు
- ఆస్తుల విలువ రూ. 20.39 కోట్లే
- బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి సంబిత్ పాత్ర

# వేగంగా మంత్రుల బంగ్లాల నిర్మాణ పనులు

- అమరావతిలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల క్వార్టర్స్
- 12 టవర్లలో సౌకర్యాలు ఎలా ఉన్నాయంటే?
- దశల వారీగా పూర్తవుతున్న భవనాలు
- తుదిదశలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ క్వార్టర్లు
- గేటెడ్ కమ్యూనిటీ తరహాలో సకల సదుపాయాలు
- మంత్రుల కోసం 35 అత్యాధునిక బంగ్లాలు



**అమరావతి**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రోజూ అమరావతి అనే పేరు వినబడుతూనే ఉంది. అభివృద్ధి పనుల్లోనూ వేగం పెరిగింది. దశల వారీగా అక్కడి భవనాల నిర్మాణం పూర్తవుతోంది. అమరావతి కేంద్రంగా పరిపాలన సాగాలన్న ఉద్దేశంతో ప్రజా ప్రతినిధులకు ఇక్కడే నివాసాలు ఏర్పాటు చేయాలని భావించింది ప్రభుత్వం. తగ్గట్టుగానే అత్యాధునిక సౌకర్యాలతో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ క్వార్టర్ల నిర్మాణం పూర్తైంది. వర్షాకాల సమావేశాల నాటికి కేటాయింపులు జరిగేలా కసరత్తు ప్రారంభమైంది. ఇవి ఒక్కటే కాదు. ఐఏఎస్? అధికారుల నివాస సముదాయాల నిర్మాణ పనులూ జోరుమీదున్నాయి. మంత్రుల నివాసాల నిర్మాణమూ జరుగుతున్నా ఇవి పూర్తి కావడానికి ఇంకాస్త సమయం పట్టేలా ఉంది. మొత్తంగా చూస్తే అమరావతి కొత్త కళ సంతరించుకుంటోంది. మరి ఈ నిర్మాణాలు ఎలా ఉన్నాయి? ఏ విధంగా ఇళ్లు నిర్మిస్తున్నారు? అనే విశేషాలు వివరంగా చూద్దాం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరవాత - మిగతా3లో



## కేరళ ముఖ్యమంత్రిగా సతీశన్

11 రోజుల తర్వాత వీడిన సస్పెన్స్

కేరళ సీఎల్పీ నేతగా సతీశన్‌ను ఎంపిక చేసిన కాంగ్రెస్ అధిష్ఠానం

11 రోజుల మథనం తర్వాత సీఎం పేరు ప్రకటించిన కాంగ్రెస్ అధిష్ఠానం

# రాహుల్ గాంధీ ఆదాయం, విదేశీ పర్యటనల ఖర్చుల్లో వ్యత్యాసం ఉంది

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విదేశీ పర్యటనలపై బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి సంబిత్ పాత్ర సంచలన ఆరోపణలు చేశారు. రాహుల్‌కు ఏటా వచ్చే వార్షిక ఆదాయాలకు, ఆయన విదేశీ పర్యటనలకు చేస్తున్న ఖర్చులకు మధ్య స్పష్టమైన వ్యత్యాసం ఉందన్నారు. ఫారిన్ పర్యటనల్లో ఖర్చు చేస్తున్న నిధుల మూలాలను రాహుల్ వెల్లడించాలని సంబిత్ పాత్ర డిమాండ్ చేశారు. గురువారం దిల్లీలోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రాహుల్ గాంధీ గత 22 ఏళ్లలో 54 విదేశీ ట్రిప్పులకు వెళ్లారని, వాటి మొత్తం ఖర్చు రూ.60 కోట్ల దాకా అయిందన్నారు. కానీ కాంగ్రెస్ అగ్రనేత గత పదేళ్లలో ఫైల్ చేసిన ఎన్నికల అఫిడవిట్లలో ప్రకటించిన వార్షిక ఆదాయాలన్నీ కలుపుకున్నా రూ.11 కోట్లకు మించి ఉండవని సంబిత్ పాత్ర తెలిపారు. ఈ ఆరోపణలపై కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి (కమ్యూనికేషన్స్) జైరాం రమేశ్ మండిపడ్డారు. మోదీ సర్కారు వైఫల్యాల నుంచి ప్రజల చూపును మళ్లించడానికి, కేంద్ర మంత్రి పదవి కోసమే సంబిత్ పాత్ర ఇలాంటి ఆరోపణలు చేశారని విమర్శించారు.

**రూ. 20.39 కోట్ల ఆస్తులకు, రూ. 60 కోట్ల ఖర్చులకు పొంతనేది?**

"రాహుల్ గాంధీ ఎన్నికల అఫిడవిట్ల ప్రకారం, 2004లో ఆయన మొత్తం ఆస్తుల విలువ రూ. 55.38 లక్షలు. 2024 నాటికి మొత్తం ఆస్తుల విలువ రూ. 20.39 కోట్లకు పెరిగింది. అంటే గత 22 ఏళ్లలో (2004 నుంచి 2026 వరకు) ఆస్తుల విలువ రూ. 55.38 లక్షల నుంచి రూ. 20.39 కోట్లకు చేరింది. సరిగ్గా ఇదే 22 ఏళ్ల వ్యవధిలో రాహుల్ గాంధీ 54 విదేశీ పర్యటనలకు దాదాపు రూ. 60 కోట్లను ఖర్చు చేశారు. రూ. 20.39 కోట్ల ఆస్తులకు, రూ. 60 కోట్ల విదేశీ పర్యటనల ఖర్చులకు లెక్క సరిపోవడం లేదు. ఈ విదేశీ పర్యటనలకు ఎవరు నిధులను సమకూర్చారో రాహుల్ గాంధీ, కాంగ్రెస్ వెల్లడించాలి" అని బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి సంబిత్ పాత్ర డిమాండ్ చేశారు.

**'రహస్య పర్యటనలపై వివరణ ఇవ్వాలి'**

"రాహుల్ గాంధీ తన అనేక విదేశీ పర్యటనల వివరాలను వెల్లడించలేదు. ఈ రహస్య పర్యటనలపై వివరణ ఇవ్వాల్సిన బాధ్యత కాంగ్రెస్ అగ్రనేతకు ఉంది. ఇది చట్టపరమైన ప్రశ్నలను లేవనెత్తుతోంది. ఎఫ్‌సీఆర్ఏ నిబంధనల ప్రకారం ఏ ఎంపీ, న్యాయమూర్తి లేదా ప్రభుత్వ అధికారి విదేశీ పర్యటనలకు ఏదైనా ఏజెన్సీ నిధులను సమకూరిస్తే ప్రభుత్వం, హోం వ్యవహారాల శాఖ నుంచి ముందస్తు అనుమతి తీసుకోవాలి. ఒకవేళ వ్యక్తిగత ఖర్చుతో ఏదైనా విదేశీ



పర్యటనకు వెళితే, దాన్ని ఆదాయపు పన్ను రిటర్న్‌లో వెల్లడించాలి. మీరు విదేశాల్లో ఏదైనా బహుమతి అందుకున్నా లేదా మీపై వెల్లడి చేయని విధంగా డబ్బును ఖర్చు చేసినా, అది బ్లాక్ మనీ యాక్ట్ 2015 నిబంధనల పరిధిలోకి వస్తుంది. రాహుల్ తన విదేశీ పర్యటనల కోసం హోం శాఖ నుంచి ముందస్తు అనుమతిని పొందారా? ఆ పత్రాలు ఎక్కడ ఉన్నాయి? ఆయన ఆదాయపు పన్ను వివరాలను వెల్లడించారా?" అని సంబిత్ పాత్ర ప్రశ్నలు సంధించారు.

**'మస్కట్ పర్యటన దృశ్యాలను అందించాలి'**

"2025 సెప్టెంబరులో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు సీఆర్పీఎఫ్ ఒక లేఖ రాసింది. 2024 డిసెంబరు నుంచి 2025 సెప్టెంబరు మధ్య కాలంలో రాహుల్ గాంధీ చేసిన ఆరు అప్రకటిత విదేశీ పర్యటనలపై సీఆర్పీఎఫ్ అభ్యంతరాలు వ్యక్తం చేసింది. ఈ పర్యటనలన్నీ ఎస్పీజీ రక్షణకు సంబంధించిన ఎల్లో బుక్ నిబంధనలను ఉల్లంఘించి జరిగాయి. అందువల్ల ఇది అత్యంత ఆందోళనకరమైన అంశమని లేఖలో సీఆర్పీఎఫ్ పేర్కొంది. 2026 మే 3న రాత్రి ఒమన్‌లోని మస్కట్‌లో రాహుల్ చేసిన వ్యక్తిగత పర్యటనకు సంబంధించిన దృశ్యాలను అందించాలని మేం కోరుతున్నాం. మస్కట్‌లో తనకు ఆతిథ్యం ఇచ్చిన వారి వివరాలను కానీ, పర్యటన ప్రణాళికను కానీ కాంగ్రెస్ అగ్రనేత వెల్లడించలేదు. ఇంతకీ ఆయనను అక్కడికి ఎవరు ఆహ్వానించారు? ఎఫ్‌సీఆర్ఏ సెక్షన్ 6 కింద ఎలాంటి అనుమతినీ తీసుకోకుండా చేసిన పర్యటన అది" అని సంబిత్ పాత్ర వెల్లడించారు.

**'భారత ప్రభుత్వం రాహుల్‌ను వదిలిపెట్టదు'**

"ఒమన్ టూర్ సమాచారం రుజువైతే, అది ఎల్లో బుక్ భద్రతా నిబంధనలను ఉల్లంఘించి జరిగిన ఏడో విదేశీ పర్యటన అవుతుంది. భవిష్యత్తులో దేశానికి ప్రధానమంత్రి కావాలని ఆకాంక్షిస్తున్న రాహుల్, రహస్య విదేశీ పర్యటనలు చేస్తుండటం తీవ్రమైన ప్రశ్నలను లేవనెత్తుతోంది. ఇంతకీ ఆయన ఏ ఉద్దేశంతో ఒమన్‌కు వెళ్లారు? అక్కడ ఎవరిని కలిశారు? అక్కడ దేశానికి వ్యతిరేకంగా ఏం మాట్లాడారు? ఎలాంటి కుట్ర పన్నారు? అనేది బయటపడాలి. భారత ప్రభుత్వం రాహుల్‌ను వదిలిపెట్టదు. ఇది నూతన భారతదేశం. ప్రతిచోటా కెమెరాలు అమర్చి ఉన్నాయి. ప్రతీదీ లెక్కలోకి తీసుకుంటున్నారు. మేం ఈరోజు కేవలం ఒక చిన్న లెడ్జర్‌ను మాత్రమే విడుదల చేశాం. లెక్కలేనన్ని పత్రాలు, వాస్తవాలు అందుబాటులో ఉన్నాయి. రాహుల్ గాంధీని వదిలిపెట్టరు" అని సంబిత్ పాత్ర పేర్కొన్నారు.

**ఆర్థిక పతనం నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికే : కాంగ్రెస్**

మోదీ హయాంలో జరుగుతున్న దేశ ఆర్థిక పతనమనే అసలు సమస్య నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికే రాహుల్ విదేశీ పర్యటనల అంశాన్ని బీజేపీ లేవనెత్తిందని కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి (కమ్యూనికేషన్స్) జైరాం రమేశ్ విమర్శించారు. కేంద్ర మంత్రి పదవి రేసులో ఉండాలనే తాపత్రయంతోనే బీజేపీ నేత సంబిత్ పాత్ర ఈ అంశాన్ని లేవనెత్తారని మండిపడ్డారు. ఇందుకోసం సంబిత్ పాత్ర కాస్త బెటర్ టాపిక్స్‌ను ఎంపిక చేసుకుంటే మంచిదని ఆయన హితవు పలికారు.

**విశ్వగురువు వాదనలు బట్టబయలయ్యాయి!**

"రాజీపడిన ప్రధానిగా మోదీ వ్యవహరిస్తున్నారు. ఈ విషయం దేశంతో పాటు విదేశాల్లోనూ బట్టబయలైంది. తాను విశ్వగురువు అని ప్రధాని మోదీ చేస్తున్న వాదనలు కూడా పంక్చర్ అయ్యాయి. ఆయన నిత్యం చైనాకు లొంగిపోతున్నారు. వీటన్నింటి నుంచి దేశ ప్రజల దృష్టిని మళ్లించడానికే బీజేపీ నేతలు ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారు. కేంద్ర మంత్రి పదవి రేసులో ఉండేందుకే, రాహుల్ గాంధీ గత విదేశీ పర్యటనల అంశాన్ని సంబిత్ పాత్ర భుజాలకు ఎత్తుకున్నారు" అని జైరాం రమేశ్ ధ్వజమెత్తారు.

**బీజేపీ నాయకులందరి పర్యటనల వివరాలు వెల్లడిస్తారా?**

"ఉద్యోగాలు, రైతులు, మణిపుర్, చైనాపై మన దేశ ప్రజలు సమాధానాలను కోరుకుంటున్నారు. ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీపై రోజూ దుష్ప్రచారం చేయడం మానేసి, బీజేపీ ముందుగా నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, సరిహద్దు వైఫల్యాలు, బలహీనపడుతున్న ఆర్థిక వ్యవస్థపై ప్రశ్నలకు సమాధానం చెప్పాలి. ఒకవేళ ఆకస్మిక విదేశీ పర్యటనలు నేరమైతే, ప్రధాని మోదీ, బీజేపీ నాయకులందరి విదేశీ పర్యటనలు, ప్రతినిధి బృందాల పూర్తి వివరాలను బీజేపీ వెల్లడిస్తుందా" అని ప్రశ్నిస్తూ కాంగ్రెస్ నేత మాణిక్కం ఠాగూర్ ట్వీట్ చేశారు.

# 16 రాష్ట్రాలు, 3 కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఎస్ఐఆర్ మూడో దశ

ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్)మూడో దశకు సంబంధించి ఎన్నికల సంఘం (ఈసీ) కీలక ప్రకటన వెలువరించింది. ఆంధ్రప్రదేశ్?, తెలంగాణ సహా 16 రాష్ట్రాలు, మూడు కేంద్రపాలిత ప్రాంతాల్లో మే 30 నుంచి దశలవారీగా చేపట్టనున్నట్లు గురువారం తెలిపింది. దిల్లీ, ఒడిశా, మిజోరం, సిక్కిం, మణిపూర్, ఉత్తరాఖండ్, ఆంధ్రప్రదేశ్, అరుణాచల్ ప్రదేశ్, హరియాణా, చండీగఢ్, తెలంగాణ, పంజాబ్, కర్ణాటక, మేఘాలయ, మహారాష్ట్ర, ఝార్ఖండ్, నాగాలాండ్, త్రిపుర, దాద్రానగర్ హవేలి, డామన్ డయ్యూలో మూడో దశ ఎస్ఐఆర్ ప్రక్రియ జరగనుంది. అయితే, మంచు ప్రభావిత ప్రాంతాలైన హిమాచల్ ప్రదేశ్, జమ్ము కశ్మీర్, లద్ధాఖ్ ప్రాంతాల్లో వాతావరణాన్ని దృష్టిలో ఉంచుకుని ఎస్ఐఆర్ షెడ్యూల్‌ను తర్వాత ప్రకటిస్తామని పేర్కొంది.

**మూడో దశలో దాదాపు 36.73 కోట్ల మంది ఓటర్ల వివరాల పరిశీలన**

ఎస్ఐఆర్ మూడో దశలో భాగంగా 3.94 లక్షల మందికి పైగా బూత్ స్థాయి అధికారులు (దీూూ)లు ఇంటింటికీ వెళ్లి దాదాపు 36.73 కోట్ల మంది ఓటర్ల వివరాలను పరిశీలించనున్నారు. వీరికి రాజకీయ పార్టీలు నియమించిన 3.42 లక్షల బూత్ లెవల్ ఏజెంట్లు (దీూూ)లు సహకరించనున్నారు. అయితే, ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ పారదర్శకంగా ఉండేందుకు రాజకీయ పార్టీలు ప్రతి పోలింగ్ బూత్‌కు తప్పనిసరిగా దీూూలను నియమించాలని ఎన్నికల సంఘం కోరింది.




మరోవైపు, మూడో దశ షెడ్యూల్‌ను రాష్ట్రాల వారీగా ఎన్నికల సంఘం ప్రకటించింది. ఆంధ్రప్రదేశ్, అరుణాచల్ ప్రదేశ్, హరియాణా, చండీగఢ్ ప్రాంతాల్లో జూన్ 15 నుంచి జులై 14 వరకు బీఎల్?ఓలు ఇంటింటిటి వెళ్లి ఓటర్ల వివరాలను పరిశీలించనున్నారు. అనంతరం జులై 21న ముసాయిదా జాబితా విడుదల చేస్తారు. ఆగస్టు 20 వరకు అభ్యంతరాలు స్వీకరించి, సెప్టెంబర్ 22న తుది జాబితా విడుదల చేయనున్నారు.

**తెలంగాణ విషయానికొస్తే!**

ఇక, తెలంగాణ, పంజాబ్ రాష్ట్రాల్లో జూన్ 25 నుంచి జులై 24 వరకు దీూూలు ఇంటింటికీ వెళ్లనున్నారు. జులై 31న ముసాయిదా జాబితా విడుదల చేసి, అక్టోబర్ 1న తుది జాబితా ప్రకటించనున్నారు. కర్ణాటక, మహారాష్ట్ర, దిల్లీ, ఝార్ఖండ్, మేఘాలయ రాష్ట్రాల్లో జూన్ 30 నుంచి జులై 29 వరకు పరిశీలన కొనసాగుతుంది. అక్టోబర్ 7న తుది ఓటరు జాబితా విడుదల కానుంది. అలాగే, నాగాలాండ్‌లో ఆగస్టు 16 నుంచి సెప్టెంబర్ 14 వరకు పరిశీలన ఉండగా, నవంబర్ 22న తుది జాబితా విడుదల చేస్తారు. త్రిపురలో సెప్టెంబర్ 15 నుంచి అక్టోబర్ 14 వరకు ఇంటింటి పరిశీలన జరగనుంది. డిసెంబర్ 23న తుది జాబితా విడుదల చేయనున్నారు. ఒడిశా, మిజోరం, సిక్కిం, మణిపూర్ రాష్ట్రాల్లో జూన్ 28 వరకు ఇంటింటికి వెళ్లి ఓటర్ల వివరాలను పరిశీలించనున్నారు. జులై 5న ముసాయిదా ఓటరు జాబితా విడుదల చేసి, ఆగస్టు 4 వరకు అభ్యంతరాలు స్వీకరించను న్నారు. అనంతరం తుది జాబితా సెప్టెంబర్ 6న విడుదల కానుంది. అదేవిధంగా, దాద్రా నగర్ హవేలీ, దామన్ అండ్ డయ్యూ కేంద్ర పాలిత ప్రాంతాల్లో జూన్ 4 నుంచి జూలై 3 వరకు బీఎల్?ఓలు ఇంటింటిటిక వెళ్లి పరిశీలించున్నారు. అనంతరం ఓటర్ల తుది జాబితాను సెప్టెంబర్ 11న ప్రకటించనున్నారు. ఉత్తరాఖండ్‌లో జూన్ 8 నుంచి జులై 7 వరకు దీూూల పరిశీలన జరిగి, సెప్టెంబర్ 15న తుది ఓటరు జాబితా విడుదల చేయనున్నారు.

**ఆ రాష్ట్రాల్లో ఎస్ఐఆర్ ప్రక్రియ కంప్లీట్!**

కాగా, బిహార్, బంగాల్, తమిళనాడు, కేరళ, పుదుచ్చేరి, ఉత్తర్?ప్రదేశ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, గుజరాత్, ఛత్తీస్‌గఢ్, గోవా, అండమాన్ నికోబార్ దీవులు, లక్షద్వీప్‌లలో ూ×= ప్రక్రియ ఇప్పటికే పూర్తయింది. ఇప్పటివరకు జరిగిన తొలి రెండు దశల్లో 13 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో దాదాపు 59 కోట్లకు పైగా ఓటర్ల వివరాలను సేకరించినట్లు ఈసీ పేర్కొంది. ఆ దశల్లో 6.3 లక్షల బీఎల్ఓలు, 9.2 లక్షల బీఎల్?ఏలు పాల్గొన్నట్లు వెల్లడించింది.

# సంక్షోభాల నివారణలో బ్రిక్స్ నిర్మాణాత్మక పాత్ర

దిల్లీలోని భారత్ మండపంలో గురువారం ప్రారంభమైన 2026 బ్రిక్స్ విదేశాంగ మంత్రుల సదస్సులో భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ స్వాగతోపన్యాసం చేస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. సైనిక ఘర్షణలు, ఆర్థిక అనిశ్చితులు, వాణిజ్య అవరోధాలు, సాంకేతికత సవాళ్లు, వాతావరణ మార్పులు ప్రపంచ స్వరూపాన్ని మార్చేస్తున్న ప్రస్తుత తరుణంలో ఈ సమావేశానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని ఆయన తెలిపారు. అంతర్జాతీయ సంక్షోభాల నివారణలో బ్రిక్స్ కూటమి నిర్మాణాత్మకంగా, స్థిరత్వాన్ని అందించే పాత్రను పోషిస్తుందనే ఆశాభావాన్ని జైశంకర్ వ్యక్తం చేశారు. ప్రపంచ, ప్రాంతీయ పరిణామాలపై సమీక్షించుకోవడానికి, ఈ సంక్లిష్ట పరిస్థితుల్లోనూ పరస్పర సహకారాన్ని బలోపేతం చేసుకునే ఆచరణాత్మక మార్గాలను వెతుక్కోవడానికి ఈ సదస్సులో జరిగే చర్చలు అవకాశాన్ని కల్పిస్తాయన్నారు.

**కొత్త సవాళ్లతో అనేక దేశాల ఆందోళన**

ప్రస్తుత అంతర్జాతీయ సంక్షోభాలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థలకు సవాళ్లతో పాటు అంచనాలనూ సృష్టిస్తున్నాయని జైశంకర్ పేర్కొన్నారు. ముఖ్యంగా ఇంధన భద్రత, ఆహార భద్రత, ఎరువుల లభ్యత, ఆరోగ్య వ్యవస్థలు, ఆర్థిక సహాయం పొందడం వంటి విభాగాల్లో ఏర్పడిన కొత్త సవాళ్లతో అనేక దేశాలు ఆందోళనకు గురవుతున్నాయని ఆయన చెప్పారు. బ్రిక్స్ కూటమి దేశాల ఆర్థిక వృద్ధి కొనసాగాలంటే సప్లై చైన్లలో స్థిరత్వం, మార్కెట్ల వైవిధ్యీకరణ అనే అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ప్రపంచ రాజకీయ అస్థిరతలు, వాణిజ్య అంతరాయాలతో ఏర్పడుతున్న పర్యవసానాలను మరింత మెరుగ్గా ఎదుర్కొనేందుకు ఆచరణాత్మక మార్గాలను బ్రిక్స్ దేశాలు కనుగొనాలని భారత విదేశాంగ మంత్రి కోరారు.

**'శాంతి చర్చలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి'**

"ఇప్పుడు సైనిక సంఘర్షణలకు పాల్పడుతున్న దేశాలు, శాంతి చర్చలకు అధిక ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉంది. ప్రపంచంలో శాంతి, భద్రతల పరిరక్షణ జరగాలి. ఇక ఇదే సమయంలో ఉగ్రవాదానికి వ్యతిరేకంగా సహకారాన్ని బలోపేతం చేసుకోవడంపై బ్రిక్స్ దేశాలు అన్నింటికీ అమితమైన ఆసక్తి ఉంది. ఉగ్రవాదంపై బ్రిక్స్ కూటమి ఉమ్మడి పోరు జరపాలి. వాతావరణ మార్పులు యావత్ ప్రపంచ దేశాలను ఆందోళనకు గురి చేస్తున్నాయి. వాతావరణ మార్పులపై బ్రిక్స్ దేశాల చర్చలు సమానత్వం, విభిన్నమైన బాధ్యతలను కలిగిన ఉమ్మడి సూత్రాలను సమర్థించే దిశగా జరగాలి. ఈ విభాగంలో సుస్థిర అభివృద్ధి భావనను మనమంతా ముందుకు తీసుకెళ్లాలి" అని విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ పేర్కొన్నారు.

**బ్రిక్స్ పురోగతికి సంస్థాగత సంస్కరణలు అత్యవసరం**

"బ్రిక్స్ కూటమిని సంస్థాగతంగా అభివృద్ధి చేసే అంశంపై ఇప్పుడు చర్చలు ముందుకు సాగాల్సిన అవసరం ఉంది. ఈ కూటమి పురోగతికి సంస్థాగతమైన సంస్కరణలు అత్యవసరం. అధ్యక్ష హోదాలో దీనిపై భాగస్వామ్య దేశాలతో భారత్ నిరంతరం సంప్రదింపులు జరుపుతోంది. కొత్త సభ్య దేశాల అభిప్రాయాలనూ సేకరిస్తోంది. ఈ కూటమిని మరింత సమ్మిళితంగా, సహకార భావనతో కూడినదిగా మార్చడానికి భారత్ ప్రయత్నిస్తోంది. ఇందులో భాగంగా ప్రస్తుత బ్రిక్స్ యంత్రాంగాలను సమీక్షించి, అప్‌డేట్ చేస్తోంది. బ్రిక్స్ కూటమి సాఫీగా ముందుకు సాగాలంటే సభ్యదేశాలు వివిధ ముఖ్యమైన అంశాలపై ఏకాభిప్రాయాన్ని వచ్చి, వాటికి కట్టుబడి ఉండటం అత్యవసరం" అని భారత విదేశాంగ మంత్రి జైశంకర్ పేర్కొన్నారు.

## శబరిమల కేసులో తీర్పు రిజర్వ్ చేసిన సుప్రీంకోర్టు

శబరిమల ఆలయంతో సహా వివిధ మతపరమైన ప్రదేశాల్లో మహిళల పట్ల వివక్ష, మతస్వేచ్ఛపై దాఖలైన పిటిషన్లపై తీర్పును సుప్రీంకోర్టు వాయిదావేసింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలో 9 మంది సభ్యులతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం ఈ కేసును 16రోజులపాటు విచారణ జరిపింది. సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, సీనియర్ న్యాయవాదులు సి.ఎస్. వైద్యనాథన్, అభిషేక్ సింఘ్వి, ముకుల్ రోహత్గీ, ఇందిరా జైసింగ్‌ల వాదనలను ధర్మాసనం పరిగణనలోకి తీసుకుంది. విచారణకు ముందు శబరిమల ఆలయంలోకి రుతుక్రమం వయస్సున్న మహిళల ప్రవేశంపై ఉన్న నిషేధాన్ని సమర్థించాలని కేంద్రం లిఖితపూర్వకంగా విజ్ఞప్తి చేసింది. ఈ అంశం పూర్తిగా మత విశ్వాసాలకు సంబంధించినది అయినందున న్యాయసమీక్ష పరిధిలోకి రాదని పేర్కొంది. 2018 సెప్టెంబర్‌లో ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం 4:1 మెజారిటీతో శబరిమల ఆలయంలోకి మహిళల ప్రవేశంపై ఉన్న నిషేధాన్ని ఎత్తివేసింది. 2019 నవంబర్‌లో అప్పటి సీజేఐ రంజన్ గొగోయ్ నేతృత్వంలోని బెంచ్ ఈ వివాదంతోపాటు ఇతర మతాల్లోని మహిళలపై వివక్ష అంశాలను 9మంది సభ్యులతో కూడిన ధర్మాసనానికి బదిలీ చేసింది.

## నీట్ క్వశ్చన్ పేపర్‌కు రూ.5 లక్షలు విద్యార్థులతో నిందితుల డీల్!?

నీట్-యూజీ 2026 పేపర్ లీక్ కేసును విచారిస్తున్న కొద్దీ సంచలన విషయాలు బయటకు వస్తున్నాయి. నీట్ పేపర్‌ను పొందేందుకు విద్యార్థుల నుంచి రెండు లక్షల నుంచి ఐదు లక్షల రూపాయల వరకు వసూలు చేశారని సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) గుర్తించింది. అటు కీలక నిందితుడైన మహారాష్ట్రలోని నాసిక్ 'డాక్టర్' శుభం ఖైర్నార్‌ను సీబీఐ అరెస్ట్ చేయగా, అతడి గురించి కీలక విషయం బయటికొచ్చింది. స్థానికంగా డాక్టర్‌గా చలామణి అవుతోన్న శుభం, ఒక్క రోజు కూడా వైద్యకళాశాలకు వెళ్లకపోవడం గమనార్హం. ఈ దర్యాప్తులో భాగంగా కోచింగ్ ఇన్‌స్టిట్యూట్‌ల యజమానులు, సిబ్బందిని కూడా సీబీఐ ప్రశ్నించింది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం, లీకైన పేపర్‌ను చూసేందుకు తాము రూ. 2 లక్షల నుంచి రూ. 5 లక్షల వరకు చెల్లించినట్లు పలువురు విద్యార్థులు దర్యాప్తు అధికారులకు తెలిపారు. అలాగే యశ్ యాదవ్ అనే నిందితుడి ద్వారా లీకైన ప్రశ్నపత్రం రాజస్థాన్‌కు చేరిందని తేల్చింది. యశ్ యాదవ్‌కు మరో నిందితుడైన వికాస్ బీవాల్‌తో పరిచయం ఉందని, వికాస్ తండ్రి దినేష్ బీవాల్ నీట్-యూజీ ప్రశ్నపత్రం హార్డ్ కాపీని స్కాన్ చేసి, దానిని పీడీఎఫ్ ఫైల్స్‌గా మార్చారని విచారణలో వెల్లడైంది. రాజస్థాన్‌లోని సికార్ జిల్లాలోని కోచింగ్ సెంటర్లలో చదువుతున్న విద్యార్థులకు స్కాన్ చేసి, పంపిణీ చేయడానికి ముందు నిందితుడు ప్రశ్నపత్రంపై చేతితో రాశాడని వర్గాలు తెలిపాయి. యశ్ యాదవ్ స్వయంగా పరీక్షలో ఉత్తీర్ణత సాధించలేదని, అతడు బ్యాచిలర్ ఆఫ్ ఆయుర్వేదిక్ మెడికల్ సైన్సెస్ పట్టభద్రుడని వివరించాయి. ఈ పేపర్? లీక్ మొదటగా ఎక్కడ జరిగింది? ప్రశ్నపత్రం నిందితుడికి ఎలా చేరింది? ఆ తర్వాత పరీక్షకు సిద్ధమవుతున్న విద్యార్థులకు అది ఎలా లభించింది? అనే విషయాలపై ప్రస్తుతం సీబీఐ దర్యాప్తు చేస్తోంది. ఇందుకు సంబంధించిన విద్యార్థులు, నిందితుల వాంగ్మూలాలను నమోదు చేస్తుండగా, లీక్ నెట్‌వర్క్‌కు సంబంధించిన ఆర్థిక లావాదేవీల మార్గాలపై కూడా దర్యాప్తు అధికారులు దృష్టి సారించారు.

**డాక్టర్ అంటూ కన్సల్టెన్సీ**

శుభం స్వస్థలం నందగావ్. నాసిక్‌లోని అత్యంత రద్దీగా ఉండే కోచింగ్ కారిడార్‌లో 'ఎస్ఆర్ ఎడ్యుకేషన్ కన్సల్టెన్సీ'ని నిర్వహిస్తున్నాడు. ఈ కన్సల్టెన్సీ నేమ్ బోర్డుపై శుభం పేరు ముందు కూడా డాక్టర్ అని రాసి ఉంది. స్థానికంగానూ అతడు డాక్టర్‌గానే అందరికీ పరిచయం చేసుకున్నాడు. ఎంబీబీఎస్, బీహెచ్ఎంఎస్, బీడీఎస్ సహా ఇతర మెడికల్ కోర్సుల్లో అడ్మిషన్ల కోసం ప్రయత్నించే విద్యార్థులకు గైడెన్స్ ఇస్తుంటాడు. అయితే, 2021లో మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్ సమీపంలోని శ్రీ సత్యసాయి యూనివర్సిటీలో బ్యాచిలర్ ఆఫ్ ఆయుర్వేదిక్ మెడిసిన్ అండ్ సర్జరీ కోర్సుకు శుభం రిజిస్టర్ చేసుకున్నట్లు పోలీసుల విచారణలో గుర్తించారు. దీని గురించి ఆ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్‌ను సంప్రదించగా, కీలక విషయాలు బయటికి వచ్చాయి. కేవలం అడ్మిషన్ సమయంలోనే శు భం యూనివర్సిటీకి వచ్చాడని, ఆ తర్వాత ఏరోజు క్లాసులకు హాజరుకాలేదని వీసీ చెప్పారు. కనీసం పరీక్షలు కూడా రాయలేదని వివరించారు.

**రూ.10లక్షలకు కొని**

ఈ నీట్ లీకేజీ వ్యవహారం ముందుగా రాజస్థాన్‌లో బయటపడింది. అయితే, మరింత దర్యాప్తు చేయగా నాసిక్ నుంచే ఈ ప్రశ్నపత్నం లీకైనట్లు దర్యాప్తు అధికారులు గుర్తించారు. నీట్ పేపర్‌ను శుభం తనకు తెలిసిన ఓ వ్యక్తి నుంచి రూ.10 లక్షలకు కొనుగోలు చేసినట్లు దర్యాప్తులో వెల్లడైంది. కొరియర్‌లో వచ్చిన ఆ ప్రశ్నపత్రాన్ని శుభం పీడీఎఫ్ రూపంలోకి మార్చి వాట్సప్‌లో గురుగ్రామ్‌లోని ఓ వ్యక్తికి రూ.15లక్షలకు విక్రయించినట్లు అధికారులు తేల్చారు. అక్కడి నుంచి ఈ పేపర్ రాజస్థాన్, బిహార్, జమ్మూకశ్మీర్, కేరళ తదితర రాష్ట్రాలకు చేరినట్లు వివరించారు.

**గుర్తుపట్టొద్దని గుండు చేయించుకుని**

మరోవైపు నీట్ పేపర్ లీకేజీ దర్యాప్తులో శుభం గురించి తెలుసుకున్న రాజస్థాన్ పోలీసులు మహారాష్ట్ర అధికారులకు సమాచారం అందించారు. దీంతో అతడిని అరెస్ట్ చేసేందుకు నాసిక్ పోలీసులు రెడీ అయ్యారు. అయితే పేపర్ లీక్ బయటపడగానే శుభం తప్పించుకునేందుకు ప్రయత్నించాడు. తనను ఎవరూ గుర్తుపట్టకుండా ఉండేందుకు శు భం గుండు చేయించుకుని తిరిగాడు. ఈ క్రమంలో పక్కాగా డిజిటల్ ఆధారాలను సేకరించిన పోలీసులు మంగళవారం శుభంను అరెస్ట్ చేశారు. అనంతరం సీబీఐ స్పెషల్ టాస్క్‌ఫోర్స్‌కు శుభంను అప్పగించారు. నిందితుడితో పాటు సోదరుడిని కూడా అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

## కేరళ ముఖ్యమంత్రిగా సతీశన్

కేరళ ముఖ్యమంత్రి ఎవరనే ఉత్కంఠకు ఎట్టకేలకు తెరపడింది. 10 రోజులుగా సాగుతున్న మల్లగుల్లాలు, చర్చల అనంతరం కాంగ్రెస్ అధిష్ఠానం కేరళ ముఖ్యమంత్రిగా వీడీ సతీశన్ పేరును అధికారికంగా ప్రకటించింది. కేసీ వేణుగోపాల్, సతీశన్ మధ్య జరిగిన హోరాహోరీ పోటీలో చివరకు సతీశన్ వైపే అధిష్ఠానం మొగ్గుచూపింది. ఉద్ధండుల మధ్య జరిగిన పోటీలో, పినరయి విజయన్ సర్కార్‌పై పోరాడిన అనుభవం సతీశన్‌కు కలిసి వచ్చింది. దిల్లీలో ఖర్గే, రాహుల్ గాంధీ కసరత్తు, తిరువనంతపురంలో జరిగిన శాసనసభాపక్ష సమావేశం వెరసి కేరళ సీఎంగా సతీశన్ ఎంపిక జరిగింది. బుధవారం కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ భేటీ అయి తుది నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు కాంగ్రెస్ నిర్ణయాన్ని కేరళ ఏఐసీసీ ఇన్‌ఛార్జ్ దీపా దాస్‌మున్షీ, పార్టీ కేంద్ర పరిశీలకులు అజయ్ మాకెన్, ముకుల్ వాస్నిక్, కాంగ్రెస్ కమ్యూనికేషన్స్ ఇన్‌చార్జ్ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేష్ ప్రకటించారు. "2026 మే 7న తిరువనంతపురంలో జరిగిన కాంగ్రెస్ శాసనసభ పక్ష సమావేశంలో రాష్ట్రంలో సీఎల్పీకి కొత్త నాయకుడిని నియమించేందుకు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేకు పూర్తి అధికారం ఇవ్వాలని ఏకగ్రీవంగా తీర్మానించింది. దీనికి అనుగుణంగా కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు, ఎంపీలతో సహా అనేక ఇతర నాయకులతో సమావేశమైన ఏఐసీసీ పరిశీలకులతో కాంగ్రెస్ అధ్యక్షుడు, సోనియా గాంధీ, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ విస్తృత చర్చలు జరిపారు. ఈ చర్చలన్నింటి ఆధారంగా వీడీ సతీశన్‌ను సీఎల్పీ నాయకుడిగా నియమించాలని నిర్ణయించారు." అని కేరళ ఇంఛార్జ్? దాస్‌మున్షీ అన్నారు. అయితే, ప్రమాణ స్వీకారం ఎప్పుడు జరుగుతుందని ప్రశ్నించగా, తాను కేరళ వెళ్లిన తర్వాత నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.

**సతీశన్ ఎంపికపై ఎలాంటి అసంతృప్తి లేదు: కేసీ వేణుగోపాల్**

కేరళ సీఎంగా వీడీ సతీశన్ ఎంపికను స్వాగతిస్తున్నట్లు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ తెలిపారు. సతీశన్ ఎంపికపై ఎలాంటి అసంతృప్తి లేదని వెల్లడించారు. కాంగ్రెస్ అధిష్ఠానం నిర్ణయాన్ని తాను గౌరవిస్తానని స్పష్టం చేశారు. సతీశన్ నాయకత్వంలో కేరళ ప్రజల ఆకాంక్షను నెరవేరుస్తామని కేసీ వేణుగోపాల్ వెల్లడించారు. "సతీశన్ ఎంపికపై ఎలాంటి అసంతృప్తి లేదు. నేను పూర్తిగా సంతృప్తిగా ఉన్నాను. అధిష్ఠానం నిర్ణయాన్ని శిరసావహిస్తాను. కాంగ్రెస్‌లో హైకమాండ్ నిర్ణయమే శిరోధార్యం. అన్నిరకాలుగా ఆలోచించే అధిష్ఠానం నిర్ణయం తీసుకుంది" అని కేసీ వేణుగోపాల్ అన్నారు. మరోవైపు రాష్ట్ర ముఖ్యమంత్రిగా వీడీ సతీశన్‌ను ఎంపిక చేస్తూ అధిష్ఠానం తీసుకున్న నిర్ణయాన్ని కాంగ్రెస్ కార్యకర్తలు స్వాగతిస్తున్నారని కేరళ ూజజ అధ్యక్షుడు సన్నీ జోసెఫ్ అన్నారు.

# వారానికి ఒకరోజు నో వెహికల్ డే

-మొదటిపేజీ తరువాయి

శుద్ధ ఇంధన ప్రాజెక్టులు, మౌలిక వసతుల విస్తరణపై మంత్రివర్గం కీలక నిర్ణయాలు తీసుకుంది. డేటా సెంటర్లు, ఆటోమొబైల్, సిమెంట్, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో పెట్టుబడులు ప్రాజెక్టులకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రాష్ట్రంలో దాదాపు రూ.2 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టే 25 ప్రాజెక్టులకు కేబినెట్ ఆమోదం తెలిపింది. కీలక ప్రాజెక్టులకు కేబినెట్ పచ్చజెండా: తిరుపతిలో రూ.2,500 కోట్లతో రాయల్ ఎన్‌ఫీల్డ్ మోటర్ సైకిళ్ల తయారీ యూనిట్, విశాఖలో 1 లక్ష కోట్ల రూపాయలతో రిలయన్స్ డేటా సెంటర్ ఏర్పాటు, సత్యసాయి జిల్లాలో 51 వేల కోట్ల రూపాయలతో సోలార్ పవర్ ప్లాంట్, కడపలో 12 వేల కోట్ల రూపాయలతో అదానీ హైడ్రో ఎనర్జీ పంప్డ్ స్టోరేజ్ వంటి కీలక ప్రాజెక్టుల ఏర్పాటుకు మంత్రివర్గం పచ్చజెండా ఊపింది. 39 వేల ఉద్యోగాల కల్పనకు సంబంధించిన కీలక ప్రాజెక్టుల ఏర్పాటుకు గ్రీన్? సిగ్నల్ ఇచ్చింది. పీపీపీ మోడల్‌లో కర్నూలు విమానాశ్రయం అభివృద్ధి ప్రతిపాదనలపై చర్చించారు. వివిధ సంస్థలకు భూముల కేటాయింపులపైనా మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది.

ఎంఎస్ఎంఈలకు నిధుల సౌలభ్యం కల్పించేందుకు ప్రత్యేక ఎక్స్ఛేంజ్ ఏర్పాటు ప్రతిపాదనపై కేబినెట్ చర్చించింది. విద్యుత్ సంస్థల్లో ఇంజినీరింగ్ పోస్టుల భర్తీ, అగ్రిగోల్డ్ కేసులపై ప్రత్యేక బృందం నియామకం వంటి అంశాలపై చర్చించి మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. సాగునీటి కాలువల విస్తరణ, రహదారులు, పరిశ్రమలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై చర్చించింది. శుద్ధ ఇంధనం, ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్, భారీ సోలార్ ప్రాజెక్టులు, పంప్డ్ స్టోరేజ్, బయోగ్యాస్ యూనిట్ల ఏర్పాటుకు మంత్రివర్గం అనుమతులు ఇచ్చింది. శుద్ధ ఇంధన రంగంలో రాష్ట్రాన్ని ముందంజలో నిలబెట్టేలా చర్యలు తీసుకోనుంది.

### కృతజ్ఞత చాటే సమయం వచ్చింది

నాదేశం - నా బాధ్యత పేరుతో పొదుపుపై ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించాలని మంత్రివర్గంలో సీఎం చంద్రబాబు నిర్ణయించారు. మంత్రులు విదేశీ పర్యటనలు తగ్గించుకోవాలని సూచించారు. వర్చువల్ విధానానికి ప్రాధాన్యం ఇవ్వాలని దిశానిర్దేశం చేశారు. జిల్లా పర్యటనలలోనూ మంత్రులు కాస్ట్ కటింగ్ పాటించాలని ఆదేశించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఏసీల టెంపరేచర్‌ను 24 నుంచి 26 మధ్య నడపాలన్నారు. ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహణలో ఖర్చులు తగ్గించాలని సూచించారు. దేశాన్ని



కాపాడేందుకు పొదుపు చర్యలు పెద్ద ఎత్తున పాటిద్దామని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించే ప్రక్రియ మన దగ్గర నుంచే ప్రారంభిద్దామన్నారు. దేశం మనకెంతో ఇచ్చిందని ఆ కృతజ్ఞత చాటే సమయంగా ప్రస్తుత పరిస్థితిని చూడాలని వ్యాఖ్యానించారు.

సమయం తీసుకుని ప్రకటన చేద్దాం: పొదుపు చర్యలు ఒక్కసారిగా ప్రజల్ని భయపెట్టేవిధంగా కాకుండా దశల వారీగా చేపడదామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సూచించారు. పవన్ సూచనలకు చంద్రబాబు సానుకూలంగా స్పందించారు. ప్రతీ నిర్ణయానికి 48గంటల ముందు ప్రజల్ని సన్నద్ధం చేసి సమయం తీసుకుని ప్రకటన చేద్దామని సీఎం అన్నారు. తమ తమ శాఖల పరిధిలో పొదుపు చర్యలు, వర్క్ ఫ్రమ్ హోమ్ విధానాలపై అధ్యయనం చేసి కార్యాచరణ రూపొందించాలని కార్యదర్శులకు ఆదేశించారు.

రాయలసీమ, ప్రకాశం జిల్లాల్లో ఇంటిగ్రేటెడ్ హార్టీకల్చర్ డెవలప్?మెంట్ ప్లాన్ కింద లక్ష కోట్ల ఖర్చు ప్రణాళికకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అగ్రిగోల్డ్ బాధితులకు 6 నెలల్లో న్యాయం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఇందుకు త్రిసభ్య కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఒక్క ఏపీ లోనే 11.5 లక్షలకుపైగా బాధితులు ఉంటే 8 రాష్ట్రాల్లో దాదాపు 20 లక్షల మంది బాధితులు ఉన్నారని అన్నారు. గత ప్రభుత్వంలో సీఐడీ పెద్దలు సైతం అగ్రిగోల్డ్ సొమ్ము తిన్నారని చంద్రబాబు మండిపడ్డారు.

సైకిళ్ల వాడకం పెంచాలి: భేటీ అనంతరం మంత్రి పార్థసారథి మాట్లాడుతూ సూర్య ఘర్ కనెక్షన్లు పెంచాలని సీఎం ఆదేశించారని తెలిపారు. కాలుష్యకారక వాహనాలు వీలైనంత తగ్గించాలని సీఎం కోరారని పంటలకు ఎరువులు, రసాయనాల వినియోగం తగ్గించాలని చెప్పారని అన్నారు. సైకిళ్ల వాడకం పెంచాలని, పాదయాత్రగా వెళ్లాలని ఇంక ఈవీ వాహనాలు వాడేవారిని ప్రోత్సహించాలని సీఎం చెప్పినట్లు మంత్రి వెల్లడించారు యూనివర్సిటీలు ఆన్‌లైన్ తరగతులు పెంచాలని ప్రభుత్వ సంస్థల్లోనూ వర్క్ ఫ్రమ్ హోంను పరిశీలించాలని చెప్పినట్లు పార్థసారథి వివరించారు. "ఇంధనం విషయంలో తొలుత దేశం గురించి ఆలోచించాలి. పొదుపు చర్యలతో ఆదాయం తగ్గినా భరించేందుకు సిద్ధం. మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రజారవాణాను ప్రోత్సహించాలి. ప్రజాప్రతినిధులు తమ వాహనాలు తగ్గించుకోవాలి. వారానికి ఒకరోజు నో వెహికల్ డేగా పాటించాలి. ఇంధన వినియోగం తగ్గించుకోవాలని ఆర్టీసీని కోరాం. నేతలు, అధికారులు విదేశీ పర్యటనలు తగ్గించుకోవాలని కోరాం. బంగారం కొనుగోళ్లు తగ్గించాలని సీఎం కోరారు. బంగారం కొనడం తగ్గిస్తే విదేశీమారక ద్రవ్యం పెంచుకోవచ్చు."- పార్థసారథి, మంత్రి

# 'గ్రేటర్' నగరాలుగా విజయవాడ, తిరుపతి

-మొదటిపేజీ తరువాయి

విజయవాడ, తిరుపతి గ్రేటర్ ప్రతిపాదనలకు కదలిక వచ్చింది. రెండు చోట్ల ప్రాంతాల పరిధిలోని 10 మండలాల్లో 138 గ్రామ పంచాయతీలను విలీనం చేసే ప్రతిపాదనను ప్రస్తుతం ప్రభుత్వం పరిశీలిస్తోంది. దీని ఫలితంగా వాటి విస్తీర్ణం పెరగనుంది. అదే విధంగా 2 మున్సిపల్ కార్పొరేషన్లు గ్రేటర్?గా అవతరించనున్నాయి. మహా విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్?లో 64 పంచాయతీలను విలీనం చేసేందుకు ప్రతిపాదనలు ఇప్పటికే తెరపైకి వచ్చాయి. ప్రస్తుతం జనగణన ప్రక్రియ ముగిసేలోపే ఈ 3 నగరాలకు సంబంధించిన ముందస్తు ప్రక్రియ పూర్తి చేయాలని పురపాలకశాఖను ప్రభుత్వం తాజాగా ఆదేశాలు జారీ చేసింది. వాస్తవానికి గ్రేటర్?పై కార్పొరేషన్ల ఏర్పాటుపై నిర్ణయం ఇంతకు ముందే తీసుకోవాల్సి ఉన్నప్పటికీ, జనాభా గణన కారణంగా ఆ అంశం వాయిదా పడింది.

### నిధుల కొరతతో జరగని అభివృద్ధి

విజయవాడ చుట్టూ ఉన్న 6 మండలాల్లో 75 పంచాయతీలను నగరపాలక సంస్థలో విలీనం చేయాలన్న ప్రతిపాదనలపై 2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వంలోనే అప్పటి నగరపాలక సంస్థ పాలక వర్గం తీర్మానం చేసింది. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో ఆ ప్రతిపాదనలను పక్కన పెట్టారు. గ్రేటర్ నగరపాలక సంస్థ ఏర్పాటుతో కేంద్ర ప్రభుత్వం నుంచి పలు పథకాల కింద నగరాభివృద్ధికి నిధులు రానున్నాయి. జక్కంపూడి, గొల్లపూడి, కానూరు, పోరంకి, తాడిగడప, ప్రసాదంపాడు, ఎనికేపాడు, నిడమానూరు, గూడవల్లి వంటివి ఇప్పటికే విజయవాడ నగర విస్తరణలో పూర్తిగా కలిసిపోయాయి. ఇవి మున్సిపాల్టీలు, గ్రామ పంచాయతీలు కావడంతో అభివృద్ధికి నోచుకోవడం లేదు.

తిరుపతి నగరపాలక సంస్థ విషయానికి వస్తే తిరుపతి గ్రామీణం, రేణిగుంట, చంద్రగిరి మండలాల పరిధిలో ఉన్న 63 గ్రామ పంచాయతీలను కార్పొరేషన్?లో విలీనం చేయాలని ప్రతిపాదన ఉంది. ఈ మేరకు పాలకవర్గం ఇప్పటికే తీర్మానం చేసింది. మంగళం, అవిలాల వంటి ప్రాంతాలు భౌగోళికంగా తిరుపతి నగరంలో కలిసే ఉన్నప్పటికీ, అవి ఇంకా పంచాయతీలే కావడంతో నిధుల కొరత కారణంగా అభివృద్ధికి నోచడం లేదు. నగరంలో కలిసిన ప్రాంతాలతో గ్రేటర్ తిరుపతి నగరపాలక సంస్థను ఏర్పాటు చేయాలన్నది ఆలోచన.

ఒకప్పుడు విలీనమై అభివృద్ధి చెందినవే: ఈ ప్రతిపాదన ప్రకారం గ్రేటర్ విశాఖపట్నం నగరపాలక సంస్థలో ఆనందపురం, పద్మనాభం, పెందుర్తి మండలాల్లోని 64 గ్రామ పంచాయతీలను విలీనం చేయనున్నారు. వీటిలో 60 శాతం పంచాయతీలు ఇప్పటికే నగర పరిధిలోకి కలిసిపోయాయి. వీటికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడం ద్వారా మరింత అభివృద్ధికి మార్గం సుగమం అవుతుంది. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న మహా నగరంలో చుట్టూ ఉన్న పంచాయతీలను విలీనం చేయడం అత్యావశ్యమని ఆ ప్రాంత స్థానిక ఎమ్మెల్యేలు అభిప్రాయపడుతున్నారు. ఇదే విధంగా అనకాపల్లి, భీమునిపట్నం, గాజువాక పురపాలక సంఘాలు గ్రేటర్ విశాఖలో ఒకప్పుడు విలీనమై అభివృద్ధి చెందినవే.

విజయవాడ, తిరుపతి, విశాఖ నగరాల్లో పంచాయతీలు విలీనమైతే విస్తీర్ణం గణనీయంగా పెరగనుంది. విజయవాడలో 75 పంచాయతీలు కలిస్తే, ప్రస్తుతం ఉన్న 61.88 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణం 661.79 చదరపు కిలోమీటర్లకు పెరుగుతుంది. తిరుపతిలో 63 పంచాయతీల విలీనంతో 30.17 చదరపు కిలోమీటర్ల నుంచి 283.80 చదరపు కిలోమీటర్లకు విస్తరణ జరుగుతుంది. విశాఖలో 64 పంచాయతీలు చేర్చితే 635 చదరపు కిలోమీటర్ల నుంచి 740.24 చదరపు కిలోమీటర్లకు విస్తీర్ణం పెరిగి మహానగర రూపం మరింత బలపడనుంది.

# వర్క్ ఫ్రమ్ హోమ్ రియాల్టీ

**తిరుపతి :** పశ్చిమ ఆసియాలో యుద్ధ ప్రభావం మనదేశంలోనూ కనిపిస్తోంది. అందుకే ముందస్తు సన్నాహంలో భాగంగా ప్రధాని నరేంద్ర మోడీ పొదుపు సూచనలు చేశారు. ఇందన వినియోగాన్ని తగ్గించాలని, సొంత వాహనాలకు బదులు కార్ పూలింగ్, ప్రభుత్వ రవాణా వ్యవస్థలను ఉపయోగించుకోవాలని.. ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించాలని.. ఇలా పలు రకాల సూచనలు చేశారు ప్రధాని నరేంద్ర మోడీ. అయితే ప్రధాని సూచనలపై ఏపీ సీఎం చంద్రబాబు స్పందించారు. కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోదీ ప్రకటించిన ఎనిమిది అంశాలను పాటించాలని ప్రజలకు చంద్రబాబు పిలుపునిచ్చారు. ఒకటి రెండు రోజుల్లో దీనిపై రాష్ట్ర ప్రభుత్వ పరంగా ఒక కార్యాచరణ ప్రకటించనున్నట్లు చెప్పారు. వర్క్ ఫ్రం హోం విధానంపై మాట్లాడారు సీఎం చంద్రబాబు.కరోనా వచ్చిన తరువాత వర్క్ ఫ్రం హోం అనేది వెలుగులోకి వచ్చింది. కంపెనీలు ఆర్థిక భారం నుంచి తప్పించుకునేందుకు.. కోవిడ్ వ్యాప్తి నియంత్రణకు గాను అప్పట్లో వర్క్ ఫ్రం హోం అమలు చేశారు. అయితే ఇప్పటికీ వర్క్ ఫ్రం హోం అమలవుతూనే ఉంది. అందుకే కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత వర్క్ ఫ్రం హోం అంటూ ఒక సర్వే చేపట్టింది. ఇంట్లో ఉండి ఉపాధి పొందేందుకు వీలుగా ఈ సర్వే సాగింది. గత కొంతకాలంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ వర్క్ ఫ్రం హోం ద్వారా ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగుపరచాలని చూసింది. అయితే ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం 8 అంశాల్లో పొదుపు పాటించాలని పిలుపునివ్వడంతో.. వర్క్ ఫ్రం హోం ను పక్కాగా అమలు చేయాలని భావిస్తోంది రాష్ట్ర ప్రభుత్వం. ఈ విషయాన్ని సీఎం చంద్రబాబు స్వయంగా ప్రకటించారు. గజగదానిపై కీలక వ్యాఖ్యలు చేశారు.వర్క్ ఫ్రం హోం అనేది రియాలిటీ. ఇంటి నుంచి ప్రపంచం మొత్తం పనిచేసే పరిస్థితి ఉంటుంది. దీనికి ఎంతగానో ప్రోత్సాహం అందిస్తామని సీఎం చంద్రబాబు చెప్పడం విశేషం. ప్రభుత్వంలోనూ ఈ తరహా విధానం తెస్తామని.. తద్వారా దుబారా ఖర్చును తగ్గిస్తామన్నారు. ఇప్పటికే ప్రధాని నరేంద్ర మోడీతో పాటు హోంమంత్రి అమిత్ షా తమ కాన్వాయ్ వాహన శ్రేణిని తగ్గించుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వ పరంగా కూడా సెక్యూరిటీ తగ్గించుకునే పనిలో ఉన్నట్లు సీఎం చంద్రబాబు సంకేతాలు ఇచ్చారు. ప్రపంచ పర్యాటక ప్రాంతాలకు వెళ్లే కంటే మన దేశంతో పాటు సొంత రాష్ట్రాల్లో పర్యాటక ప్రాంతాలు ఉన్నాయన్న విషయాన్ని కూడా గుర్తు చేశారు. విదేశీ పర్యటనలకు వెళ్ళొద్దని ప్రధాని నరేంద్ర మోడీ పరోక్షంగా సూచించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు అదే విషయాన్ని చెబుతున్నారు ఏపీ సీఎం చంద్రబాబు. త్వరలో రాష్ట్ర ప్రభుత్వ పరంగా కూడా పొదుపు మంత్రం పై కీలక సూచనలు చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి.పెరుగుతున్న ప్రపంచ ఇంధన ధరల నేపథ్యంలో కేంద్రం పొదుపు, మితమైన వినియోగం కోసం విస్తృతంగా ప్రచారం చేస్తోంది. అయినప్పటికీ ఎలక్ట్రానిక్స్ దిగుమతులపై ఎలాంటి ఆంక్షలు విధించే ప్రణాళికలు లేవని ప్రభుత్వ వర్గాలు స్పష్టం చేశాయి. తయారీ, ఎగుమతులు, డిజిటల్ మౌలిక సదుపాయాల విస్తరణతో సహా ఆర్థిక వ్యవస్థలోని ఉత్పాదక రంగాలలో ఎలక్ట్రానిక్స్ దిగుమతులు కీలక పాత్ర పోషిస్తూనే ఉన్నాయని అధికారులు తెలిపారు.

పెరుగుతున్న ప్రపంచ మెమరీ చిప్ ధరలు సమీప భవిష్యత్తులో ఎలక్ట్రానిక్స్ దిగుమతుల విలువను పెంచవచ్చుని, అదే సమయంలో భారతదేశంలో కొనసాగుతున్న డేటా సెంటర్ల నిర్మాణం, డిజిటల్ మౌలిక సదుపాయాల కల్పనకు ఏఐ (ఒఎ) సర్వర్లు అత్యవసరంగా అవసరమని అధికార వర్గాలు పేర్కొన్నాయి. ప్రభుత్వ గణాంకాల ప్రకారం, 2026 ఆర్థిక సంవత్సరంలో భారతదేశ ఎలక్ట్రానిక్స్ దిగుమతులు 116.17 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి.కాగా సాధ్యమైన చోటల్లా ఉద్యోగులను రిమోట్‌గా పని చేయడానికి అనుమతించాలని ఈ మేరకు ఐటీ, ఐటీ ఆధారిత సేవల కంపెనీలకు సలహా ఇవ్వాలని కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖను నూతన సమాచార సాంకేతిక ఉద్యోగుల సెనేట్ (నైట్స్) కోరింది. ఇంధనాన్ని ఆదా చేయాలని, అనవసర ప్రయాణాలను తగ్గించాలని ప్రధాని ఇచ్చిన పిలుపునకు ఈ చర్య అనుగుణంగా ఉంటుందని ఆ సంఘం పేర్కొంది.

ఆర్థిక వ్యవస్థను కాపాడేందుకు పొదుపు..

ఇటీవల హైదరాబాద్ పర్యటనకు వచ్చిన ప్రధాని మోదీ సికింద్రాబాద్ లోని పరేడ్ గ్రౌండ్స్ లో బీజేపీ బహిరంగ సభలో మాట్లాడుతూ పొదుపు చర్యల గురించి ప్రస్తావించారు. దేశ విదేశీ మారక నిల్వలపై ఒత్తిడిని తగ్గించడానికి, పెరుగుతున్న ప్రపంచ చమురు ధరల నుండి ఆర్థిక వ్యవస్థను కాపాడటానికి, దిగుమతి చేసుకున్న పెట్రోలియం ఉత్పత్తులను తెలివిగా ఉపయోగించాలని పౌరులను కోరారు ప్రధాని మోదీ. ఇందులో భాగంగా వర్క్-ఫ్రమ్-హోమ్ ఏర్పాట్లు, వర్చువల్ సమావేశాలు, ఆన్‌లైన్ కాన్ఫరెన్స్‌లతో సహా కోవిడ్ రోజుల నాటి అనేక పద్ధతులను పునరుద్ధరించాలని ప్రధాని పిలుపునిచ్చారు. అలాగే ప్రజా రవాణా (పబ్లిక్ ట్రాన్స్ పోర్ట్), కార్-పూలింగ్, ఎలక్ట్రిక్ వాహనాలు, రైలు సరుకు రవాణ వినియోగాన్ని ప్రోత్సహించారు.

## 'సమయపాలన పాటించరా?'

సచివాలయంలో జరిగిన మంత్రివర్గ సమావేశానికి కార్యదర్శులు సకాలంలో రాకపోవడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సమయానికి రాని అధికారుల నుంచి వివరణ తీసుకుని సీరియస్ యాక్షన్ తీసుకోవాలని సీఎస్?ను ఆదేశించారు. ఇంధన పొదుపుపై చర్చించేందుకు అధికారులు గైర్హాజరు కావడంపై సీఎం అసహనం వ్యక్తం చేశారు. సమావేశానికి కార్యదర్శులు సకాలంలో హాజరు కాకపోవడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సచివాలయంలో జరిగిన సమావేశంలో అజెండా అంశాలు ముగిసిన అనంతరం తాజా పరిణామాలపై మంత్రులతో సీఎం చర్చించారు. 'సమాచారం ఇవ్వలేదా' అంటూ ప్రశ్న: ఇంధన పొదుపుపై చర్చించేందుకు మొదటి అజెండాగా పెట్టాలని గత రాత్రే సీఎం సీఎస్ కె. విజయానంద్‌కు స్పష్టం చేశారు. అయితే సంబంధిత అధికారులు సమావేశానికి హాజరుకాకపోవడంతో సీఎం అసహనం వ్యక్తం చేశారు. అధికారులు లేకపోవడంతో వారికి 'సమాచారం సరిగ్గా ఇవ్వలేదా' అని విజయానంద్‌ను ప్రశ్నించారు. సమాచారం ఇచ్చానని విజయానంద్ బదులిచ్చారు.

### వివరణ తీసుకుని చర్యలు

సమయపాలన పాటించని అధికారుల తీరుపై సీఎం మండిపడ్డారు. సమయానికి రాని అధికారుల నుంచి వెంటనే వివరణ తీసుకుని సీరియస్ యాక్షన్ తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ప్రాధాన్య అంశాలపై జరిగే సమావేశాల విషయంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని హెచ్చరించారు.

## వేగంగా మంత్రుల బంగ్లాల నిర్మాణ పనులు

-మొదటిపేజీ తరువాయి

నిర్ణీత గడువులోగా అమరావతిలో నిర్మాణాల పనులన్నీ పూర్తి చేయాలని లక్ష్యం పెట్టుకుంది. దానికి తగ్గట్టుగానే పనులు జరుగుతున్నాయి. అమరావతి కేంద్రంగా చట్టసభ సభ్యుల కోసం మొత్తం 12 టవర్లలో 288 క్వార్టర్స్ నిర్మాణం పూర్తై తుదిదశకు చేరుకుంది. వీటిని ఈ నెలలోనే సాధారణ పరిపాలన శాఖకు అప్పగించనున్నారు. స్విమ్మింగ్ పూల్, క్లబ్ హౌస్, ఆస్పత్రి సౌకర్యాలు, అత్యాధునిక భద్రతా వ్యవస్థలు వంటి అన్ని సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నారు. ఈ భవనాలకు సంబంధించిన ఎక్స్‌టీరియర్ పనులు ఇప్పటికే పూర్తి కాగా, ఇంటీరియర్ పనులు తుది దశకు చేరుకున్నాయి. ఈ భవనాలు అప్పగించే ప్రక్రియ పూర్తయితే, రానున్న అసెంబ్లీ సమావేశాల నాటికి అన్ని పార్టీల నాయకులకు ఇక్కడే వసతి కల్పించనున్నారు. ఫలితంగా ప్రజా ప్రతినిధులు రాజధానిలో అందుబాటులో ఉండి కార్యకలాపాలను నిర్వహించుకోవడానికి వీలవుతుంది.

ఈ నివాస ప్రాంతాలను అత్యాధునిక గేటెడ్ కమ్యూనిటీ తరహాలో తీర్చిదిద్దారు. నివాసాలతో పాటు పిల్లల ఆడుకునే స్థలాలు, బాస్కెట్ బాల్ కోర్టులు, వినోద కేంద్రాల వంటి సౌకర్యాలు ఉన్నాయి. భవనాల చుట్టూ ఉన్న రహదారులు, ఫుట్ పాత్‌లు, గ్రీన్ బెల్ట్, గార్డెన్ ఏరియాల అభివృద్ధి పనులు కూడా వేగంగా జరుగుతున్నాయి. వీటితో పాటు తాగునీరు, డ్రైనేజీ, విద్యుత్, గ్యాస్ సరఫరా వంటి కనీస మౌలిక వసతుల కల్పనపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఎలాంటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్త చర్యలు తీసుకుంది.

"అధికారుల కోసం 4,026 భవనాలు నిర్మాణంలో ఉన్నాయి. అందులో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు 12 టవర్లు దాదాపు పూర్తయ్యాయి. ఎమ్మెల్యేలవి అయితే ఒక వారంలో హ్యాండ్?ఓవర్? చేస్తామన్నారు. ఎమ్మెల్సీలవి కూడా 15 నుంచి 20 రోజుల్లో హ్యాండ్‌ఓవర్? చేస్తారు. ఐఏఎస్?, ఐపీఎస్ ఆఫీసర్లు, మంత్రుల బంగ్లాలు ఫైనల్ స్టేజ్?లో ఉన్నాయి" ఇక అమరావతిలో మంత్రుల బంగ్లాల నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి. అమరావతి గవర్నమెంట్ కాంప్లెక్స్‌లో భాగంగా, మంత్రుల కోసం నిర్మితమవుతున్న 35 బంగ్లాలు ఆధునిక మౌలిక సదుపాయాలతో సిద్ధమవుతున్నాయి. మొత్తం 26.09 ఎకరాల విస్తీర్ణంలో, +ం1 తరహాలో 35 అత్యాధునిక బంగ్లాలు నిర్మిస్తున్నారు. స్విమ్మింగ్ పూల్, ఆసుపత్రి, క్లబ్ హౌస్ వంటివి కూడా అందుబాటులోకి తెస్తున్నారు. ఇప్పటికే ఓ బంగ్లా నిర్మాణం పూర్తైంది.

### త్వరలోనే అధికారుల క్వార్టర్స్ సిద్ధం

రానున్న మూడేళ్లలో రాజధాని తొలిదశ పనులు పూర్తి చేసేలా ప్రభుత్వం కృషి చేస్తోంది. మౌలిక సదుపాయాలతో పాటు అన్ని రకాల వసతులతో ఒక రూపు వస్తుందని అంచనా. తరస్త్రవాత ప్రభుత్వ కార్యకలాపాలు మొదలవుతాయి. ఈ క్రమంలోనే ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల క్వార్టర్స్ కూడా అతి త్వరలోనే సిద్ధం కానున్నాయి. గ్రూప్-1 నుంచి గ్రూప్-4 వరకు ఉన్న ఉద్యోగుల కోసం నిర్మించిన టవర్లను ఈ ఏడాదిలోనే దశలవారీగా పూర్తి చేసి జీఏడీకి అప్పగించనున్నారు. ఈ భవనాల్లో చాలా వరకు 2018-19 కాలంలోనే అధిక శాతం పనులు పూర్తయ్యాయి. పెండింగ్‌లో ఉన్న మిగతా పనులన్నింటినీ ఇప్పుడు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తున్నారు. దీనివల్ల వివిధ స్థాయిల్లోని అధికారులు, సిబ్బంది అమరావతిలో బస చేయడానికి అవసరమైన వసతులు కలుగుతాయి.

## బ్యాక్‌లాగ్‌లు తగ్గించాలి

రాష్ట్రంలో వంట గ్యాస్ సిలిండర్ల పంపిణీలో నెలకొన్న నిరీక్షణ జాబితాలను (బ్యాక్‌లాగ్‌లు) తగ్గించేందుకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అధికారులను ఆదేశించారు. గుంటూరు జిల్లా తెనాలి నుంచి బుధవారం వివిధ జిల్లాల పౌరసరఫరాల శాఖ అధికారులతో ఆయన టెలికాన్ఫరెన్స్ నిర్వహించి గ్యాస్ పంపిణీ పరిస్థితిపై సమీక్షించారు.

### గ్రామీణ ప్రాంతాల్లో భారీ పెండింగ్

గ్రామీణ ప్రాంతాల్లోని కొందరు గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ల పరిధిలో ఒక్కోచోట 5 వేలకుపైగా సిలిండర్ల డెలివరీలు పెండింగ్‌లో ఉన్నాయని మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. గుంటూరు, ఏలూరు, పశ్చిమగోదావరి, అనకాపల్లి, విశాఖపట్నం జిల్లాల్లో పరిస్థితి మరింత తీవ్రంగా ఉందన్నారు. గ్యాస్ సరఫరాలో జాప్యం చేస్తున్న డీలర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

### నిర్లక్ష్య డీలర్లపై కఠిన చర్యలు

ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న గ్యాస్ డీలర్లను సస్పెండ్ చేయడంలో వెనుకాడొద్దని అధికారులకు సూచించారు. అవసరమైతే కేసులు నమోదు చేయాలని పేర్కొన్నారు. తగినన్ని ఎల్పీజీ నిల్వలు అందుబాటులో ఉన్నప్పటికీ బ్యాక్‌లాగ్‌లు కొనసాగడం సమంజసం కాదన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.

### ఐదు రోజుల్లోనే డెలివరీ లక్ష్యం

ఈ నెల 16 నాటికి రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో గ్యాస్ బుక్ చేసిన ఐదు రోజుల్లోపే వినియోగదారులకు సిలిండర్లు అందేలా చర్యలు తీసుకోవాలని మంత్రి స్పష్టం చేశారు. పెట్రోల్ బంకులపై నిత్య పర్యవేక్షణ కొనసాగించాలని, బల్క్ విక్రయాలపై నిఘా మరింత పెంచాలని సూచించారు. ప్రస్తుతం పరిస్థితి సాధారణ స్థితికి చేరుకున్నప్పటికీ పర్యవేక్షణలో నిర్లక్ష్యం వద్దన్నారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలపై హెచ్చరిక : సామాజిక మాధ్యమాల్లో అనవసర భయాందోళనలు సృష్టించే వారిపై పోలీసుల సహకారంతో చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ప్రజల్లో అపోహలు రేకెత్తించే ప్రచారాలను అరికట్టాలని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సూచించారు.

### పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాపై నిఘా

పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాను అరికట్టేందుకు జిల్లాల వారీగా ప్రత్యేక టాస్క్‌ఫోర్సులు ఏర్పాటు చేయాలని మంత్రి సూచించారు. గోదాములు, రేషన్ దుకాణాల నుంచి బియ్యం అక్రమంగా తరలిపోతోందన్న సమాచారం ఉందని పేర్కొన్నారు. బాధ్యులపై 6ఏ కేసులతో పాటు పీడీ యాక్ట్ కింద కూడా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కొన్ని జిల్లాల్లో నాణ్యతలేని రేషన్ సరుకులు పంపిణీ అవుతున్నాయన్న ఫిర్యాదులపై సమగ్ర నివేదికను ప్రధాన కార్యాలయానికి పంపాలని జిల్లా అధికారులను మంత్రి ఆదేశించారు.

## స్థానిక సంస్థల ఎన్నికల కోసం కసరత్తు

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తోంది. కొత్త ఎస్ఈసీ అనిల్ కుమార్ పునేఠా నిర్వహించిన సమీక్షా సమావేశం రాష్ట్రంలో ఎన్నికల వేడిని ఒక్కసారిగా పెంచింది. వచ్చే మూడు నెలల కాలంలో పెండింగ్‌లో ఉన్న పంచాయతీ, పరిషత్ , మున్సిపల్ ఎన్నికలను పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. గత ప్రభుత్వ హయాంలో జరిగిన ఏకపక్ష ఎన్నికల ఆరోపణల కారణంగా , ఈసారి అత్యంత పారదర్శకంగా ఎన్నికలు జరపాలని యంత్రాంగం లక్ష్యంగా పెట్టుకుంది.స్థానిక ఎన్నికల నిర్వహణ కూటమి ప్రభుత్వానికి అంత సులభం కాదు. సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కలిసి అద్భుత విజయం సాధించినప్పటికీ.. క్షేత్రస్థాయిలో సీట్ల సర్దుబాటు ఇప్పుడు అతిపెద్ద సవాల్‌గా మారింది.

# మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో లో పనిచేస్తున్న సెక్యూరిటీ సిబ్బంది నుంచి డ్యూటీ సమయంలో సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకోవడం మానుకోవాలి

## సెక్యూరిటీ సిబ్బంది పై వివక్షత, కార్మిక హక్కుల ఉల్లంఘనపై చర్యలు తీసుకోవాలని వినతి.

### ఆర్ఎంఓ కు వినతి పత్రం అందజేసిన ఏఐటీయూసీ నాయకులు

**మదనపల్లి మే 14 ప్రజా జ్యోతి మదనపల్లి** ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న సెక్యూరిటీ సిబ్బంది డ్యూటీ సమయంలో వారి సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకోవడం మానుకోవాలని సెక్యూరిటీ సిబ్బంది హక్కులను హరించే విధంగా వ్యవహరిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి తోపు కృష్ణప్ప, ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సురేష్ కుమార్ డిమాండ్ చేశారు. సెక్యూరిటీ సిబ్బంది పై జరుగుతున్న వివక్షపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు గురువారం ఏఐటీయూసీ నాయకులు, సెక్యూరిటీ సిబ్బంది ఆర్ఎంఓ డాక్టర్ రాధిక మేడమ్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెక్యూరిటీ సిబ్బంది నుంచి డ్యూటీ సమయంలో వారి సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకోని డ్యూటీ ముగిసిన తర్వాత మాత్రమే తిరిగి ఇస్తున్నారు. అదే సమయంలో ఆసుపత్రిలో పనిచేస్తున్న ఇతర ఉద్యోగులు, డాక్టర్లు, నర్సులు, ఇతర ఔట్ సోర్సింగ్ సిబ్బంది సెల్ ఫోన్లు వినియోగిస్తున్నప్పటికీ, సెక్యూరిటీ సిబ్బందిపైన మాత్రమే ఈ నిబంధనలు అమలు చేయడం స్పష్టమైన వివక్షతకు నిదర్శనం అన్నారు. ఇటువంటి దుర్మార్గం రాష్ట్రంలో, దేశంలో ఎక్కడా లేదన్నారు. ఈ విధానం వల్ల సెక్యూరిటీ సిబ్బంది అత్యవసర కుటుంబ అవసరాలు, ఆరోగ్య సమస్యలు




మరియు వ్యక్తిగత సంప్రదింపుల విషయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కార్మికుల గౌరవాన్ని దెబ్బతీసే విధంగా వ్యవహరించడం సరైంది కాదు. సెక్యూరిటీ సిబ్బందిపై అమలు చేస్తున్న వివక్షతపూరిత విధానాలను నిలిపివేయాలి. కార్మికుల సెల్ ఫోన్లను బలవంతంగా స్వాధీనం చేసుకోవడం ఆపాలి. ఆసుపత్రిలో పనిచేస్తున్న ఉద్యోగులందరికీ సమాన నిబంధనలు అమలు చేయాలని కోరారు. కార్మిక హక్కులను ఉల్లంఘిస్తున్న సంబంధిత అధికారులపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని సెక్యూరిటీ సిబ్బందికి గౌరవప్రదమైన పని పరిస్థితులు కల్పించాలని లేని పక్షంలో సెక్యూరిటీ సిబ్బంది తో ఏఐటీయూసీ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామన్నారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మదనపల్లి పట్టణ కార్యదర్శి తిరమల, రవి, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## బనగానపల్లె భారత్ గ్యాస్ పంపిణీదారు నిర్వాహకునిపై వెల్లువెత్తిన ఫిర్యాదులు



**బనగానపల్లె :మే=14 ప్రజాజ్యోతి** గురువారం నవాబ్ కోట ప్రాంతంలోని గ్యాస్ ఏజెన్సీ కార్యాలయం జిల్లా అధికారులు, స్థానిక రెవెన్యూ అధికారుల తనిఖీలు ఏజెన్సీ రద్దుకు సిఫారసు 9 వేల గ్యాస్ కనెక్షన్లు బేతంచెర్ల గ్యాస్ ఏజెన్సీకి అప్పగించాలని అధికారుల ఆదేశాలు

## పలు శుభ కార్యక్రమాలకు హాజరైన కాటసాని రామిరెడ్డి



**బనగానపల్లె :మే=14 ప్రజాజ్యోతి** బనగానపల్లె నియోజక వర్గం లోని పలు వివాహ మరియు శుభ కార్యక్రమాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి వైసీపీ నాయకులు కాటసాని అబిమానులు పాల్గోన్నారు

## సమ్మర్ క్యాంపస్ సందర్శించిన గ్రంథాలయ సంస్థ చైర్మన్



**ప్రజా జ్యోతి, చెన్నూరు, మే 14** చెన్నూరు గ్రంథాలయంలో సమ్మర్ క్యాంపును గ్రంథాలయ చైర్మన్ దాసరి భాను ప్రకాష్ గురువారం సందర్శించారు. సందర్భంగా విద్యార్థులకు సూచనలను చేశారు. వేసవిలో జరుగుతున్న శిక్షణ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. విద్యార్థిని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. అనంతరం ఆయన పిల్లలకు నీతి కథలు, పంచతంత్ర కథలను బోధించారు. ఈ కార్యక్రమంలో గజ్జల రామకృష్ణారెడ్డి, పెడపల్లి వెంకటరామి రెడ్డి,, గ్రంథాలయ అధికారి నాగాంజలి, పాఠకులు పాల్గొన్నారు,

# ఎట్టకేలకు రోడ్డు నిర్మాణ పనులు చేపట్టిన ఆర్ అండ్ బిఅధికారులు

**నంద్యాల (చిన్న కమ్ములూరు) ప్రజాజ్యోతి :మే=14** చిన్నకమ్ములూరు మెట్ట రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ బృందం పూర్తి నాణ్యత ప్రమాణాలతో రోడ్డు నిర్మాణం చేయాలని కాంట్రాక్టర్ ఎస్ఆర్కె కన్స్ట్రక్షన్స్ వారిని కోరిన సిపిఐ నాయకులు రోడ్డు నిర్మాణం కోసం ప్రభుత్వం నిధులు విడుదల చేసినా ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యం వహించడంతో గత ఏడు సంవత్సరాలుగా చిన్న కంబలూర్ మెట్ట నుంచి వక్కిలేరు వరకు 2.2 కిలోమీటర్లు రోడ్డు సరిగా లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్న సమయం లో గత సంవత్సరం సిపిఐ పార్టీ రుద్రవరం మండల సమితి ఆధ్వర్యంలో సంతకాల సేకరణ చేసి ఆళ్లగడ్డ లీగల్ సర్వీసెస్ అథారిటీలో సంబంధిత అధికారుల పైన కేసు వేయడం జరిగింది ఆళ్లగడ్డ కోర్టులో హాజరైన ఆర్ అండ్ బి అధికారులు 2026 జనవరి ఆఖరుకు రోడ్డు నిర్మాణం పూర్తి చేస్తామని జడ్జి గారితో చెప్పడం జరిగింది తదుపరి జనవరి దాటి మార్చినెల వస్తున్న రోడ్డు నిర్మాణం చేపట్టలేదు. మూడుసార్లు టెండర్లు పిలిచిన కాంట్రాక్టర్లు ముందుకు రావడంలేదని ఆర్ అండ్ బి అధికారులు చెప్పడంతో రుద్రవరం వచ్చిన గౌరవ శాసనసభ్యులు అఖిల ప్రియ మేడం గారికి సిపిఐ పార్టీ తరఫున అర్జీ ఇవ్వడం జరిగింది గౌరవ శాసనసభ్యులు చొరవ



చేసి రోడ్డు నిర్మాణం చేపట్టడంతో సిపిఐ బృందం రోడ్డు నిర్మాణ పనులను సందర్శించి రోడ్డు నిర్మాణం సక్రమంగా మంచి నాణ్యతతో రోడ్డు వేయాలని అక్కడ పనిచేస్తున్న ఎస్ఆర్కె కన్స్ట్రక్షన్స్ వారిని కోరినట్లు తెలిపారు సిబిఐ పార్టీగా మేము ఎమ్మెల్యే గారికి అందించిన వినతిపత్రంతో స్పందించి రోడ్డు నిర్మాణం జరిగేలా కృషిచేసిన ఎమ్మెల్యే గారికి ఆర్ అండ్ బి అధికారులకు సిపిఐ పార్టీ ఆళ్లగడ్డ సమితి తరఫున ధన్యవాదములు తెలియజేస్తున్నాను ఈ కార్యక్రమంల సిపిఐ ఆళ్లగడ్డ కార్యదర్శి భాస్కర్ రుద్రవరం మండల కార్యదర్శి బాల నరసింహుడు పెద్ద కమ్మలూరు శాఖ కార్యదర్శి ఏ నాగ నరసింహుడు మరియు పార్టీ సభ్యులు జీ పుల్లయ్య, జె రాజన్న ఎం పాములేటి పి వెంకటేష్ లాక వెంకటేశ్వర్లు కే సత్యనారాయణ క్లైమేట్ ఎస్ రసూల్ పాల్గొన్నారు

# ఇంటి స్థలాలు ఇచ్చేంతవరకు దశల వారి ఆందోళనలు

సిపిఐ

**నంద్యాల:మే=14 ప్రజాజ్యోతి** నంద్యాల పట్టణంలో ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలాలు వచ్చేంతవరకు దశల వారి ఆందోళనలను నిర్వహిస్తామని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు తెలిపారు పట్టణంలో ఇంటి స్థ లాల అర్జీదారుల సమావేశం సిపిఐ కార్యాలయంలో మహిళా సమాఖ్య పట్టణ కార్యదర్శి సుశీలమ్మ అధ్యక్షతన జరిగింది ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్ సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి సోమన్న సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి లక్ష్మీదేవి పాల్గొన్నారు అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు త్వరగా కాలయాపన చేయకుండా నంద్యాల పట్టణంలో ఇల్లు లేని నిరుపేదలకు రెండు సెంట్లు ఇంటి స్థలం కేటాయించాలని అన్నారు ప్రభుత్వము అధికారంలోకి వచ్చిన అప్పటినుండి ఇప్పటికి నాలుగు సార్లు పేపర్ స్టేట్మెంట్లకే పరిమితమైనది



త్వరగా పట్టణంలో అనుకూలమైన స్థలంలో ఇంటి స్థలం కేటాయించి ఇళ్ల నిర్మాణం చేపట్టాలని అన్నారు ఎందుకంటే నంద్యాల పట్టణంలో సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో దశలవారీగా సచి వాల యాలలో ఎమ్మార్వో కార్యాలయంలో ఇల్లు లేని నిరు పేదలతో వ్యక్తిగత అర్జీలు ఇప్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇంటి స్థలాల అర్జీదారులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది. సిపిఐ పట్టణ కార్యదర్శి నంద్యాల..

# ఈ నెల 17వ తేదీ చాగలమర్రి దూదేకుల సంఘం ఆధ్వర్యములో ప్రోత్సాహక బహుమతులు

**చాగలమర్రి , మే 14( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** నంద్యాల జిల్లా చాగలమర్రి గ్రామంలో ఈ నెల 17వ తేదీ ఆదివారం ఉదయం తొమ్మిది గంటలకు చైతన్య భారతి పాఠశాలలో చాగలమర్రి దూదేకుల సంఘం ఆధ్వర్యములో దూదేకుల విద్యార్థిని విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేస్తున్నారు. చాగలమర్రి మండలంలో దూదేకుల విద్యార్థులు పదవ తరగతిలో ఉత్తీర్ణులైన వారు ఎవరైనా ఉంటే శనివారం రోజు దూదేకుల సంఘం వద్దకు వచ్చి




పేర్లు నమోదు చేసుకోగలరని తెలియజేశారు. ప్రధాన కార్యదర్శి బ్రహ్మయ్య మాట్లాడుతూ చాగలమర్రి మండలం దూదేకుల విద్యార్థులు ఈ సదావకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దూదేకుల సంఘం మండల అధ్యక్షుడు లాలయ్య ప్రధాన కార్యదర్శి బ్రహ్మయ్య కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షల్లో మారుమూల గ్రామంలో మెరిసిన బి .విష్ణువర్ధన్



**నంద్యాల (మోత్కల పల్లె ) ప్రజాజ్యోతి :మే=14** ఆళ్లగడ్డ నియోజకవర్గం శాసన సభ్యురాలు భూమా అఖిలప్రియ గారి ఆదేశాల మేరకు సిరివెళ్ల మండలం మోత్కల పల్లె గ్రామానికి చెందిన బుడమయ్య గారి విజయ శేఖర్ కుమారుడు విష్ణువర్ధన్ పదవ తరగతి పరీక్షల్లో 598 మార్కులు సాధించి నందు గాను మోత్కల పల్లె గ్రామ మాజీ సర్పంచ్ భూమా వేణుగోపాల్ రెడ్డి మండల టిడిపి ప్రధాన కార్యదర్శి పాలూరు శివరాం రెడ్డి గారి ఆధ్వర్యంలో రాష్ట్ర కనీస వేతనాల కమిటీ డైరెక్టర్ శ్రీ కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి విష్ణువర్ధన్ సత్కరించడం జరిగింది భవిష్యత్తులో మరింత ఉన్నత చదువు చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని అభినందించడం జరిగింది

## స్కందాన్సీ కోవెల్ కాలనిలో నెలకొన్న డ్రైనేజి సమస్య సిసి రోడు పరిస్కారం కోసం వెల్లువెత్తిన మహిళల



**నంద్యాల( కోవెలకుంట్ల) ప్రజాజ్యోతి :మే=14** స్కంధాన్సీ కోవెల్ కాలనీ లో నెలకొన్న డ్రైనేజీ సమస్య పరిష్కారం కొరకు,అలాగే నాగలింగేశ్వర దేవాలయం వద్ద నుండి,పాత పోలీస్ క్వార్టర్స్ మీదుగా స్కంధాన్సీ కోవెల్ కాలనీ కమ్యూనిటీ హాలు ,ఉమెన్స్ పార్క్, కమ్యూనిటీ పార్క్ లను అనుసంధానిస్తూ దాదాపు 400 మీటర్ల డ్రైనుతో కూడిన సిసి రోడ్డు కొరకు మినిస్టరు గారిని కాలనీ మహిళా బృందం రిక్వెస్ట్ చేయడం జరిగింది, ఇందు కొరకు మంత్రి సానుకూలంగా స్పందించారు. దీని వల్ల కాలనీ వాసులే కాకుండా కోవెలకుంట్ల పట్టణ ప్రజలందరికీ కమ్యూనిటీ హాలు ద్వారా యోగ, ధ్యానం, కమ్యూనిటీ పార్క్ లో ఓపెన్ జిమ్, పాదచారులకు వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయుటకు అనువుగా ఉంటుంది. దీని వల్ల అటు కాలనీ ప్రజలు ఇటు కోవెలకుంట్ల పట్టణ ప్రజలందరికీ ఉపయోగకరంగా ఉంటుంది. సానుకూలంగా స్పందించిన మన గౌరవ మంత్రివర్యులు శ్రీ బి సి జనార్ధన రెడ్డి గారికి, కోవెలకుంట్ల సహకార బ్యాంకు మాజీ ప్రెసిడెంట్,తెలుగు దేశం నాయకులు శ్రీ గువ్వల సుబ్బారెడ్డి గారికి,శ్రీ గడ్డం అమర్ నాథ రెడ్డి గారికి, పంచాయితీ బోర్డు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ ప్రకాశ్ నాయుడు గారికి,స్కంధాన్సీ కోవెల్ సర్వీస్ సొసైటి ప్రజలందరి తరుపున హృదయ పూర్వక ధన్యవాదాలు

## నిజం రాసినందుకు విలేకరిపై దాడి




**నంద్యాల:మే=14 ప్రజాజ్యోతి** పోలవరం జిల్లా ఎటపాక మండలం, గౌరీదేవి పేట పంచాయతీలోని ఉపాధి హామీ పనుల విషయంలో పనిచేసిన వారికి డబ్బులు లేక ఇంట్లో ఉన్నవారికి డబ్బులు ఏపించుకొని మస్తర్లు చేయించుకుని నడిపిస్తు నారు ఈ విషయం ఒక విలేకరుకి విషయం చెప్పగా ఆయన వాళ్ళ ప్రూఫ్ తో సుద్దాగా పేపర్ కి ఇచ్చారు ఈరోజు బుధవారం 13.5 .26 నా విలేకరిపై గొడవ చేశారు కొట్టడానికి వెళ్లారు ఆయను చాలా ఇబ్బంది పెట్టారు ఉన్నది ఉన్నట్టుగా రాయటం లో కూడా ఇబ్బందులు ఉంటాయా దీనికి గౌరీపేట మాజీ ప్రెసిడెంట్ గా వాళ్ళ ఫ్యామిలీ మొత్తం విలేకరి మీద గొడవపడ్డారు వాళ్లు ఎస్టీకి చెందినవారు ఆయన ఏదైనా గట్టిగా మాట్లాడదామంటే ఎస్టీ అనేది ఒక ఆలోచన ఉంది .మూడు సంవత్సరాల నుంచి డబ్బులు తీసుకుంటూ కూడా రాసినందుకు గొడవకు దిగారు ఈ విషయం పని చేసే వారి మొత్తానికి కూడా తెలుసు కాబట్టి మీరు తగు చర్యలు న్యాయపూరితంగా ఐటిడిఏ పిఓ . కలెక్టర్. పోలీస్ డిపార్ట్మెంట్ విలేఖరుకు అండగా ఉండి చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుచున్నాము. ఉపాధి పనికి వచ్చిన కూలీలు యన్నం వాసు, త్రివేణి, మొలకలపల్లి కమలమ్మ, వెంకటేష్, ఆకుల సుజాత, ఆకుల లక్ష్మి, కొన్ని ఎల్లయ్య, రవణమ్మ, గుండెపూడి రమేష్, ములకలపల్లి విజయబాబు, ములకలపల్లి ఎంకన్న, ఆకుల శ్రీనివాసరావు, తానికొండ నాగమణి, కృష్ణార్జునరావ్, కళ్యాణి, మేడిపల్లి రఘు, గొల్లపల్లి అప్పలస్వామి,

## రామాలయం ముఖద్వారం నిర్మాణం కొరకు శంకుస్థాపన



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :**పొందూరు మండల కేంద్రంలో రాంభజన వీధిలో శ్రీ రామ సేవా సంఘం ఆధ్వర్యంలో రామాలయం ముఖద్వారం నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో జరిగిన ఈ కార్యక్రమానికి టిడిపి మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రామాలయం ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకున్నదని తెలిపారు. రామాలయంలో ప్రతీ ఏటా శ్రీనవమి వేడుకలను శ్రీరామ సేవా సంఘం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తుంటారు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు దేశాన మాస్టర్ ఉపాధ్యక్షులు సాయికిరణ్ సెక్రటరీ వెంకటేష్ ,జోగారావు ,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ఎస్ ఎస్ ట్యాంక్ రిజర్వాయర్ ను సందర్శించిన న్యూ డెమోక్రసీ నాయకులు

**రిజర్వాయర్ నీళ్లను తాగడానికి భయపడుతున్న ప్రజలు !!**

**బాధ్యులైన ఇంజనీరింగ్ అధికారుల మీద చర్యలు తీసుకోవాలి**



**గుంతకల్లు మే 14 (ప్రజా జ్యోతి):** పట్టణ శివారు ప్రాంతంలో ఉన్న ఎస్ ఎస్ ట్యాంక్ (రిజర్వాయర్) ను గురువారం సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో సందర్శించి అక్కడే ఉన్న మున్సిపల్ ఇంజనీర్ ఏఈ హరికృష్ణ , కార్మికులతో కలిసి నీటి సమస్య మీద మాట్లాడడం జరిగినది. సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గుంతకల్లు డివిజన్ కమిటీ కార్యదర్శి బి.సురేష్ మాట్లాడుతూ మోదీనాబాద్ కు చెందిన రవికుమార్ వ్యక్తి గత కారణాలతో రిజర్వాయ ర్ లోనికి దూకి ఆత్మహత్య చేసుకోవడం , 20 రోజుల క్రితం ఒక విద్యార్థి ఈతకు వెళ్లి రిజర్వాయర్ లో పడి మరణిం చడం జరిగినది. ఈ రెండు సంఘటనల వలన కలుషిత మైన రిజర్వాయర్ నీళ్లను ప్రజలు తాగడానికి తీవ్ర భయాందోళన కు గురి కావడం జరుగుతున్నది. ఈ విషయాలన్నీ మా దృష్టికి రావడంతో మేము ఎస్ ఎస్ ట్యాంక్ రిజర్వాయర్ ను సందర్శించడం జరిగినది. మా పరిశీలనలో అధికారుల పర్య వేక్షణ నిర్లక్ష్యం ఎక్కువగా ఉన్నది. ప్రజలకు శుద్ధి చేసిన మంచినీటిని అందించడంలో మునిసిపల్ ఇంజనీరింగ్ అధికారులు పూర్తి వైఫల్యం చెందినారు. మున్సిపాలిటీ ద్వారా లక్షలాది రూపాయలు ఖర్చు పెడుతున్న గత కొన్ని రోజులుగా కలుషితమైన నీళ్లు దుర్వాసన తో కూడిన పాచి తో ఉన్న నీళు కొళాయిలకు రావడం జరుగుతున్నది. ప్రజలు ఈ నీళ్లను సేవించడం వలన అనారోగ్య పాలు కావడం జరుగుతున్నది. మున్సిపల్ కమిషనర్ పన్ను లు వసూలు చేయడంలో చూపుతున్న శ్రద్ధ పరిపాలన మీద చూపితే ప్రజల అభిమా నాన్ని పొందుతారు లేకపోతే ప్రజల నుండి తీవ్ర వ్యతిరేకత వచ్చే పరిస్థితి ఉన్నదని తెలిపారు. కలుషితమైన నీళ్లను వదలకుండా ఆపి, ప్రజలకు శుద్ధిచేసిన సురక్షి తమైన మంచినీళ్లు అందించే విధంగా చర్యలు చేపట్టాల్సిం దిగా కోరుతున్నారు. ఇప్పటి కైనా మునిసిపల్ స్పెషల్ ఆఫీసర్ ఆర్డిఓ శ్రీనివాస్ విచారణ జరిపి బాధ్యులైన మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారుల పైన చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుచు న్నాము. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గుంతకల్లు డివిజన్ కమిటీ సభ్యులు సత్తార్, రామాంజనే యులు, రామ్ దాస్, భాష షేక్షావలి తదితరులు పాల్గొన్నారు.

# గొల్లప్రోలులో ఘనంగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ





**కాకినాడ జిల్లా గొల్లప్రోలు (ప్రజా జ్యోతి) ప్రతినిధి. బోర శివారెడ్డి.** ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చొరవ తో గొల్లప్రోలు పట్టణంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ( సీఎంఆర్ఎఫ్ ) చెక్కుల పంపిణీ కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది. గొల్లప్రోలు టౌన్ ఇన్‌ఛార్జ్ మామిడాల సూరిబాబు,వార్డ్ ఇంచార్జ్‌లు నాయకులు కలిసి లబ్ధిదారులకు ఈ చెక్కులను అందజేశారు.మొత్తం వివిధ ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ, వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ఈ చెక్కులను అందజేశారు.మొత్తం 9 మంది లబ్ధిదారులకు రూ. 3,23,721 (మూడు లక్షల ఇరవై మూడు వేల ఏడు వందల ఇరవై ఒక్క రూపాయిలు రబ్ధిదారులకు అందజేశారు.

**లబ్ధిదారుల వివరాలు,**

వారికి అందిన సహాయం:మొగిలి మంగ: రూ. 40,786 నందిపాటి సత్యనారాయణ: రూ. 68,000రేలంగి దొరబాబు: రూ. 47,114పర్ల బుల్లి వీర్రాజు: రూ. 36,000బండే సూర్య కృష్ణవేణి: రూ. 32,880చెక్కపల్లి లక్ష్మి: రూ. 28,400నరాల శెట్టి మంగాదేవి: రూ. 25,541రాపర్తి వరలక్ష్మి: రూ. 25,000పోతుల గగన్: రూ. 20,000.ఈ సందర్భంగా మామిడాల సూరిబాబు మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని అన్నారు. కార్పొరేట్ వైద్యం పేదలకు అందుబాటులోకి తీసుకురావడమే సీఎం ధ్యేయమని పేర్కొన్నారు. ఆపద కాలంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతోమంది ప్రాణాలను కాపాడుతోందని వివరించారు. సకాలంలో ఆర్థిక సహాయం అందించి ఆదుకున్నందుకు లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన టౌన్ ఇంచార్జ్ మామిడాల సూరిబాబు ,బసా చిట్టిబాబు, బలిరెడ్డి గంగబాబు, పర్ల రాజా ,మొగలి రాజా, వినుకొండ అమ్మాజీ మెడిశెట్టి నాగమణి ,బలిరెడ్డి నాని ,గండే కిరణ్ తలారి కమరాజు ఆకుల లోవరాజు, కరెడ్ల సత్తిబాబు ,పిడక బాబురావు పేకెటి సుబ్రహ్మణ్యం, (సుబ్బు ) నెమల రమేష్ బసా కమరాజు ,అక్కిరెడ్డి శ్రీను, అరిపి శ్రీను ,వెలుగుల సతీష్, పేకెటి బాబీ ,తలారి శ్రీనివాస్, మద్దాల శ్రీను, జనసేన నాయకులు, వార్డు ఇంచార్జు జన సైనికులు వీర మహిళలు పాల్గొన్నారు.

# ప్రతి ఆదివాసి తరలి వచ్చి రేలా ఉత్సవాలను జయప్రదం చేయండి

**అభిచర్ల గ్రామం నుంచి భారీగా హాజరు కావాలని కొమరం పెంటయ్య పిలుపు**



**కూనవరం, మే 14 (ప్రజాజ్యోతి):** రంపచోడవరం లో ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 24, 25, 26 తేదీల్లో జరిగే ఆదివాసీ రేలా ఉత్సవాలకు అభిచర్ల గ్రామం నుంచి అధిక సంఖ్యలో హాజరై ఉత్సవాలను విజయవంతం చేయాలని కూనవరం వైస్ ఎంపీపీ, గిరిజన సంఘం నాయకుడు కొమరం పెంటయ్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే 24న రంపచోడవరం లో జరిగే ఆదివాసి మహా ప్రదర్శన మరియు బహిరంగ సభలో ప్రతి ఆదివాసి పాల్గొనాలని కోరారు.ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలకు పెద్దపీట వేసే రేలా ఉత్సవాలను జయప్రదం చేయడం ప్రతి గిరిజనుడి బాధ్యత అని తెలిపారు.అదేవిధంగా ఉపాధి హామీ పథకంపై ప్రభుత్వాల వైఫల్యాన్ని ఆయన విమర్శించారు. గతంలో ఉపాధి హామీ పనుల్లో అలవెన్సులు, గడ్డపార, మజ్జిగ వంటి సౌకర్యాలు కల్పించేవారని, ప్రస్తుతం అవి అందడం లేదని తెలిపారు. రోజుకు రెండు సార్లు ఫేస్ యాప్ ద్వారా హాజరు నమోదు చేయడం వల్ల కూలీలు ఇబ్బందులు పడుతూ హాజరు శాతం తగ్గుతోందని అన్నారు. ఉపాధి వేతనాలు సమయానికి అందక ఏజెన్సీ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా ఉపాధి వేతనాలు సమయానికి ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బాబు బొర్రయ్య, మేకల నాగేశ్వరరావు, సత్యం, భీష్మారావు, పాయం రాంబాబు, రాములమ్మ, కోరా తులసి, కాంతమ్మ, జోగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తున్నాం

**రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమీక్ష**



**బాపట్ల మే 14 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** జిల్లాలో ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాన్ని ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ తెలిపారు. గురువారం కలెక్టరేట్‌లో రాజకీయ పార్టీల నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన ఓటర్ల జాబితా సవరణ పురోగతిని వివరించారు.జిల్లాలోని ఐదు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఓటర్ల వివరాలను సమగ్రంగా పరిశీలిస్తూ, 2002 నాటి ఓటర్ల జాబితాను 2024 తాజా జాబితాతో సరిపోల్చే ప్రక్రియ కొనసాగుతోందన్నారు. అద్దంకి నియోజకవర్గ పునర్విభజన అనంతరం జిల్లాలోని 20 మండలాల్లో మొత్తం 10 లక్షలకుపైగా ఓటర్లు నమోదై ఉన్నారని చెప్పారు. వీరిలో పురుషులు 5.11 లక్షలు, మహిళలు 5.38 లక్షలు, ఇతరులు 68 మంది ఉన్నారని వివరించారు. జిల్లాలో ప్రస్తుతం 1,212 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, ఇప్పటివరకు 6.53 లక్షల ఓటర్ల వివరాలను మ్యాపింగ్ చేసినట్లు తెలిపారు. ఎన్నికల కమిషన్‌కు అందిన ఫిర్యాదుల్లో అధిక భాగం పరిష్కరించామని, డబుల్ ఎంట్రీలుగా ఉన్న ఓటర్ల పేర్లను తొలగించే చర్యలు చేపట్టామని చెప్పారు.గత ఏడాది జనవరి నుంచి ఇప్పటివరకు వచ్చిన అర్జీలలో ఎక్కువశాతం పరిష్కరించామని, కొద్ది సంఖ్యలో మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయని కలెక్టర్ వెల్లడించారు. ఓటర్ల జాబితా ప్రక్రియను నిబంధనలకు అనుగుణంగా పారదర్శకంగా కొనసాగిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు.ఈ సమావేశంలో డీఆర్వో జి. గంగాధర్ గౌడ్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు షేక్ షఫీ, రాజకీయ పార్టీల ప్రతినిధులు రామకృష్ణ, గంగయ్య, ఎ,బాలాజీ రెడ్డి, ఐ, మాల్యాద్రి, డి,రవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదపు అంచున విద్యుత్ స్తంభం

**పట్టించుకోని అధికారులు**

**చోడవరం ఎస్సీ కాలనీలో భయాందోళన**



**ఎటపాక, మే 14 (ప్రజాజ్యోతి):** ఎటపాక మండల పరిధిలోని చోడవరం గ్రామం ఎస్సీ కాలనీలో విద్యుత్ స్తంభం ప్రమాదకరంగా ఒరిగిపోయి ఎప్పుడు ఏ క్షణాన కూలుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. మూడు సంవత్సరాలుగా ఇదే దుస్థితి కొనసాగుతున్నప్పటికీ విద్యుత్ శాఖ అధికారులు మాత్రం పట్టించుకోకపోవడంతో స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాలనీ మధ్యలో ఉన్న ఈ స్తంభం పూర్తిగా ఒరిగిపోయి ఉండటంతో అటుగా వెళ్లే పాదచారులు, ముఖ్యంగా చిన్నారులు నిత్యం ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని వెళ్లాల్సి వస్తోంది. ఈ సమస్యపై పలుమార్లు లైన్‌మెన్ నుంచి ఉన్నతాధికారుల వరకు ఫిర్యాదు చేసినా "వస్తాం.. చూస్తాం" అనే హామీలే తప్ప ఎటువంటి చర్యలు తీసుకోలేదని గ్రామస్తులు వాపోతున్నారు. వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో ఈదురు గాలులకు స్తంభం కూలి విద్యుత్ వైర్లు తెగిపడితే భారీ ప్రాణనష్టం సంభవించే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. "మూడేళ్లుగా మొరపెట్టుకుంటున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. పెద్ద ప్రమాదం జరిగే వరకు అధికారులు ఎదురుచూస్తున్నారా? వెంటనే స్తంభాన్ని తొలగించి కొత్తది ఏర్పాటు చేయాలి." అని కాలనీ నివాసులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు స్పందించి ఒరిగిన స్తంభం స్థానంలో కొత్త స్తంభాన్ని తక్షణమే ఏర్పాటు చేసి కాలనీ వాసుల భయాందోళనలను తొలగించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన జీకే కృష్ణమూర్తి



**కంబదూరు మే 14(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,** కుందుర్పిమండల పరిధిలోని శ్రీమజ్జనపల్లి గ్రామానికి చెందిన నాగరాజు--కావేరి వివాహ వేడుక ఘనంగా జరిగింది. ఈ వివాహ కార్యక్రమానికి ప్రముఖ పారిశ్రామిక వ్యాపారవేత్త వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నేత బెస్తరపల్లి కృష్ణమూర్తి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వధూవరులు నిండు నూరేళ్ల ఆనందంగా, చల్లగా జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సీగలపల్లి సుదర్శన్, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు నాగిరెడ్డిపల్లి రామాంజనేయులు తదితరులు పాల్గొని వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా సామూహిక ఉపనయనం కార్యక్రమం



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :**పొందూరు మండల కేంద్రంలో పొందూరు మండల కేంద్రంలో బ్రాహ్మణ సమాఖ్య ఆధ్వర్యంలో యర్రావారి కళ్యాణ మండపంలో సామూహిక ఉపనయనం కార్యక్రమాన్ని నిర్వహించారు. పురోహితులు కూనపులి కిరణ్ శర్మ ,కూనపులి కిరీటి శర్మ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం దిగ్విజయంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో బ్రాహ్మణ కుటుంబాలు హాజరైయ్యారు. వటువులకు యజ్ఞోపవీత ధారణ చేయించి గాయత్రి మంత్రం ఉపదేశం చేశారు. భారతీయ సంస్కృతి , సాంప్రదాయాలను భావితరాల కు అందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు.

## టిడిపి నుండి వైవీపీ లోకి చేరలేదు

- వైసిపి లోనే ఒక గ్రూప్ నుండి వేరొక గ్రూప్ కి మారారు
- వీరికి టిడిపి తో ఎటువంటి సంబంధం లేదు
- తప్పుడు ప్రచారాలతో ప్రజలను మభ్యపెట్టవద్దు
- పి. ఏ.సి.ఎస్ అధ్యక్షులు వందాన మురళీ



**పొందూరు ప్రజాజ్యోతి న్యూస్ :** పొందూరు మండలం బురిడి కంచారం గ్రామంలో కొన్ని కుటుంబాలు వైసిపి లోనే ఒక గ్రూప్ నుండి వేరే గ్రూప్ లోకి మారారు అని దానినే పార్టీ మార్పు అనడం సరికాదని టిడిపి సీనియర్ నాయకులు పి. ఎ.సి.ఎస్ అధ్యక్షులు వందాన మురళీ అన్నారు. ఒక గ్రూప్ నుండి వేరే గ్రూప్ లోకి చేరడాన్ని పార్టీ మార్పుగా చిత్రీకరిస్తూ తప్పుడు ప్రచారం చేయడం తగదన్నారు. వైసిపి ఇంచార్జి ఇంచార్జి చింతాడ రవికుమార్ సమక్షంలో కొన్ని కుటుంబాలు టీడీపీ నుండి మారారని తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. వాస్తవానికి వారందరూ మాజీ స్పీకర్ ,వైసీపీ రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు తమ్మినేని సీతారాం తో గతంలో ఉన్నవాళ్ళే అని స్పష్టం చేశారు. నియోజకవర్గ ఇంచార్జి మారడం వల్ల వీరందరూ ఒక గ్రూప్ నుండి వేరొక గ్రూప్ లోకి చేరారని ,చింతాడ సమక్షంలో చేరిన వారందరూ ఎప్పుడూ టిడిపి లేరని ,తప్పుడు ప్రచారాలు చేసి ప్రజలను మభ్యపెట్టవద్దని తెలిపారు.

# బీఎస్పీ ఆధ్వర్యంలో దళిత క్రైస్తవుల రాజకీయ చైతన్య సభ దిగ్విజయం







**మే 14 ( ప్రజా జ్యోతి ఎమ్మిగనూరు ప్రతినిధి )** బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) ఆధ్వర్యంలో నిర్వహించిన దళిత క్రైస్తవుల రాజకీయ చైతన్య సభ అత్యంత వైభవంగ, విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా వందలాది మంది ప్రజలు, పార్టీ శ్రేణులు తరలివచ్చి సభను జయప్రదం చేశారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన తెలంగాణ బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీనియర్ నాయకులు పి.బాలస్వామి మరియు ఆంధ్రప్రదేశ్ బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి మంచాల లక్ష్మీనారాయణ మహాపురుషుల్ని స్మరించుకొని ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళిత క్రైస్తవులు తమ రాజకీయ హక్కుల పట్ల అవగాహన కలిగి ఉండాలని, రాజ్యాధికారం ద్వారానే బహుజనుల సమస్యలకు పరిష్కారం లభిస్తుందని పిలుపునిచ్చారు. ఉమ్మడి భాగస్వామ్యం: ఈ చైతన్య సభ కేవలం ఒక రాజకీయ కార్యక్రమంగా కాకుండా, బీఎస్పీ (బహుజన్ సమాజ్ పార్టీ) ఎంపీసీసి ఒ బిఎస్ఎస్ ల సంయుక్త భాగస్వామ్యంతో ఒక ప్రజా ఉద్యమంలా సాగింది. సభ విశేషాలు, ప్రజా స్పందన: దళిత క్రైస్తవ వర్గాల నుంచి వేలాది .మంది స్వచ్ఛందంగా తరలివచ్చి, తమ ఐక్యతను చాటారు.రాజకీయ చైతన్యం: అట్టడుగు వర్గాలు రాజకీయంగా ఎదిగినప్పుడే సామాజిక న్యాయం సాధ్యమని నేతలు నొక్కి చెప్పారు. భవిష్యత్ కార్యాచరణ: రాబోయే రోజుల్లో దళిత క్రైస్తవుల సమస్యల పరిష్కారం కోసం, వారి రిజర్వేషన్ల పరిరక్షణ కోసం ఉమ్మడి పోరాటాలు చేస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బి.ఎస్.ఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.అమ్రేష్ మాట్లాడుతూ దేశంలో మతం మారినంత మాత్రాన దళిత సామాజిక వర్గానికి వివక్షత అంటరానితనం అన్నది ఎప్పటికీ పోదు అని అందులకనే దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని 1950 ఆర్టికల్ ను రద్దు చేయాలని డిమాండ్ చేసి మాట్లాడారు. బీఎస్పీ జిల్లా అధ్యక్షులు గుడిపి సామేలు మాట్లాడుతూ ఈ దేశంలో మతంతో పాటు రాజ్యాంగాన్ని కూడా కుటుంబ సభ్యులందరూ తెలుసుకొని జీవించినట్లయితే ఎటువంటి హాని జరగదని తెలియజేశారు, ప్రజా సంఘాల నాయకులు గడ్డం నాగేంద్ర, వైపి నాగరాజు, హుసేని, శ్రీ విముక్తి పిఓడబ్ల్యూ సుజ్ఞానమ్మ, హ్యూమన్ రైట్స్ వైస్ చైర్మన్ చంద్రకళ, ఎమ్మార్పీఎస్ నాయకులు ఎం.సీ గిడ్డయ్య,క్రైస్తవ సంఘాల నాయకులు ప్రకాశం, ఆనంద్ బాబు, శాంతరాజు, జైపాల్, చిదానంద, ఇబ్రాయిస్, యోహాను,ఇవాంజెలిస్ట్ పిఎం శేఖర్, బీఎస్పీ జిల్లా నాయకులు అరుణ్ కుమార్, బొగ్గుల వనమన్న, బోయ రవికుమార్, రామలింగయ్య, సుంకన్న నియోజకవర్గ నాయకులు కొమ్ము రమేష్, బహుజన విద్యార్థి నాయకులు బి.ఈరేష్, చిన్న ప్రశాంత్, ఫయాజ్ భాష, అబ్రహం, యాకోబు, సుధా మండల గ్రామ స్థాయి కార్యకర్తలు తదితర గ్రామ పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నిరుపయోగంగా గ్రామ సచివాలయాలు పట్టించుకోని అధికారులు సిపిఐ ఏరియా కార్యదర్శి షేక్ షావల్లి



**బ్రహ్మంగారి మఠం – ప్రజా జ్యోతి మే 14** మండలంలోని దాదాపు పది గ్రామ సచివాలయాలు నిరుపయోగంలో ఉన్నాయని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఏరియా కార్యదర్శి షేక్ షావల్లి పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో దాదాపు ఒక్క సచివాలయానికి 40 లక్షల పైగా ఖర్చుపెట్టి అన్ని గ్రామ పంచాయతీల్లో 14 గ్రామ సచివాలయాలు 14 రైతు భరోసా కేంద్రాలు 14 విలేజ్ క్లినిక్లను ఏర్పాటు చేయడం జరిగిందని, అందులో భాగంగా మండలంలోని ఐదు గ్రామపంచాయతీలో సచివాలయాలు మాత్రమే వాడుకలోకి తీసుకొచ్చారని మిగిలిన 10 గ్రామ సచివాలయాలు నిరుపయోగంగా అసాంఘిక కార్యకలాపాలకు మరియు లైంగిక కార్యకలాపాలకు అడ్డాలుగా మారాయని ఆయన పేర్కొన్నారు. కొంతమంది సచివాలయ ఉద్యోగులు ఈ సాకుతో కేవలం బయోమెట్రిక్ వేసి సొంత పనులు చూసుకుంటూ విధులకు డుమ్మా కొడుతున్నారని ఉదయం సచివాలయంలో బయోమెట్రిక్ వేసి పనులు చూసుకొని మరల తిరిగి ఇంటికి వెళ్లే సమయంలో సాయంత్రం బయోమెట్రిక్ వేయడానికి మాత్రమే ఆఫీసుకు వస్తున్నారని ప్రజలకు అందుబాటులో ఉండడం లేదని ఆయన తెలిపారు. సచివాలయ సిబ్బంది కూడా పూర్తిస్థాయిలో లేరని కొన్ని సచివాలయాలలో ఇద్దరు ముగ్గురు సిబ్బందితోనే సచివాలయాలు కార్యకలాపాలు జరుగుతున్నాయని పూర్తిస్థాయి సిబ్బందితో సచివాలయాల ద్వారా పరిపాలన మొదలు పెడితే ప్రజలకు మండల కార్యాలయానికి వెళ్లే అవసరం లేకుండా పనులు జరుగుతాయని ఆయన కోరారు. ఇందులో రెండు సచివాలయాలు కూలిపోయే దశలో ఉన్నాయని వాటి నిర్మాణానికి పెట్టిన ఖర్చు దుర్వినియోగం అయిందని కొన్ని సచివాలయాలు పూర్తయినా కూడా ఉపయోగంలో లేవని కోట్ల రూపాయల ప్రజాధనం దుర్వినియోగం చేశారని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి బి. మఠం మండలంలోని అన్ని గ్రామ సచివాలయాలు వాడుకలోకి తీసుకొచ్చి ప్రజలకు సచివాలయాల ద్వారా పరిపాలన అందిస్తే ఉపయోగకరంగా ఉంటుందని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పెద్దుల్లపల్లి ప్రభాకర్ పాల్గొన్నారు.

# అట్రాసిటీ చట్టాన్ని కాపాడుకోవడం ఎంత ముఖ్యమో దుర్వినియోగం చేయడానికి ప్రయత్నించడం అంతే ప్రమాదం ఎస్ హరి ప్రసాద్ యాదవ్



**గుంతకల్లు మే 14 (ప్రజా జ్యోతి):** పట్టణంలో గురువారం ఉదయం ఎంపీడీవో కార్యాలయం నందు ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ రివ్యూ మీటింగ్ సమావేశంలో గుంతకల్ రెవిన్యూ డివిజనల్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ ఎస్. హరి ప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీలు ఎదుర్కొంటున్న టువంటి సమస్యలను పరిష్కరించడంలో అట్రాసిటీ చట్టాన్ని వినియోగించు కోవడం ఎంత ముఖ్యమో – దుర్వినియోగం చేయడానికి ప్రయత్నించడం అంతే ప్రమాదం అని పేర్కొన్నారు. మనిషికి సమాన త్వాన్ని ఇవ్వకుండా వివక్షత ను చూపుతూ కులం పేరుతో దూషించి నానా రకాలుగా ఇబ్బంది పెడితే1989 అట్రాసైటీ చట్టం శిక్షలు ఏ విధంగా కొనసాగుతున్నాయో అదే తరహాలో అమాయకుల పై అనవసరమైన కేసులు పోలీస్ స్టేషన్లో నమోదు చేయిస్తే తప్పుడు కేసులు పెట్టినటువంటి వారిపై ఐపిసి సెక్షన్ 182 బి.ఎన్.ఎస్ ఐపీసీ సెక్షన్ 211 సెక్షన్ 193 కఠిన మైన శిక్షలు అమలు అవుతా యని ముఖ్యంగా అమాయకులను కాపాడేలా సుప్రీంకోర్టు ఆర్టికల్ 21 భంగం కలగకుండా చూడాల్సిన అవసరం ఉందని పేర్కొన్నది అని తెలిపారు. అలాగే వివిధ అంశాలపై ప్రస్తావించడం జరిగింది. వివిధ సమస్యలు అధికారులు దృష్టికి తీసుకురా వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ సాకె గోవిందు, మరియు గుంతకల్ డిఎస్పి శ్రీనివాస్, డిడిఓ తేజస్విని, ఎంపీడీవో దేవదాస్, ఎమ్మార్వో రమాదేవి, సిఐలు, ఎస్ఐలు మరియు ఎనిమిది మం డలాల ఎమ్మార్వోలు, 8 మండలాల ఎంపీడీవోలు, ఎంఈఓలు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దొమ్మరనంద్యాలలో మహిళల భద్రతపై అవగాహన

**శాంతి కమిటీ సమావేశం నిర్వహించిన ఎస్ ఐ శ్యామ్ సుందర్ రెడ్డి**

**సైబర్ నేరాలపై ప్రజలకు సూచనలు**

**సామరస్యంగా పండుగలు జరుపుకోవాలి: పోలీసులు**

**గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచన**



**మే 14 ప్రజా జ్యోతి న్యూస్ మైలవరం** మైలవరం మండలంలోని దొమ్మరనంద్యాల గ్రామంలో ఎస్ ఐ శ్యామ్ సుందర్ రెడ్డి మహిళల భద్రత, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమంతో పాటు శాంతి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎస్సై, ఏఎస్సై మరియు పోలీసు సిబ్బంది గ్రామ ప్రజలు, మహిళలు, హిందూ––ముస్లిం పెద్దలతో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా మహిళలపై జరిగే నేరాలు, బాలికల రక్షణకు సంబంధించిన చట్టాలు, కొత్త క్రిమినల్ చట్టాలపై పోలీసులు వివరించారు. అలాగే ఫోన్ కాల్స్, సోషల్ మీడియా, ఇతర మోసాల రూపంలో జరుగుతున్న సైబర్ నేరాలపై ప్రజలను అప్రమత్తం చేశారు. ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు.అనంతరం నిర్వహించిన శాంతి కమిటీ సమావేశంలో గ్రామంలో జరిగే పండుగలు, మతపరమైన కార్యక్రమాలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించారు. గ్రామంలో సామరస్య వాతావరణం కొనసాగిస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు ఇవ్వకూడదని కోరారు.విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ప్రజలకు సూచించారు. సీసీ కెమెరాల వల్ల నేరాల నియంత్రణకు సహాయపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ప్రజా జ్యోతి రిపోర్టర్ బి ఎస్ .వి ప్రసాద్ ఒమ్మంగి గ్రామంలో మురళీరాజు గారు పర్యటన

ఒమ్మంగి గ్రామంలో మూడు కుటుంబాల్ని పలకరించిన మురళీరాజు గారు



ప్రత్తిపాడు మండలం ఒమ్మంగి గ్రామంలో ఉల్లిశెట్టి కామరాజు గారికిలి ఇటీవల కాలంలో కాలు చెయ్యిలాగి బాధపడుతున్నారని తెలిసి కామరాజు గారిని పలకరించి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకుని 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసి వార రత్నం గారికి కొంతకాలంగా ఆరోగ్యం బాలేని కారణంగా రత్నం గారిని పలకరించి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకుని 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసి నొక్కు నూకరాజు గారికిలి కొంతకాలంగా ఆరోగ్యం బాలేని కారణంగా నూకరాజు గారిని పలకరించి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకుని 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసి ఆ మూడు కుటుంబాల్ని 15000 రూపాయలు ఆ కుటుంబాలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని భరోసా కల్పించిన ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు ఒ నరసాపురం పార్లమెంటు పరిశీలకులు ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ ముదునూరి మురళీకృష్ణం రాజు ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ సీనియర్ నాయకులు గంట గంగబాబు ,ముమ్మిడి వీరబాబు ,తోలేటి శేఖర్ గంట లచ్చబాబు (బుజ్జి ) ,సుంకర తమ్మారావు ,గంట చిట్టిబాబు నార్లంక వెంకన్నబాబు మిత్తన వీరబాబు ,శైలు నాగేశ్వరరావు ,బుర్రే సూరిబాబు ,దారా నూకరాజు దేశెట్టి శ్రీను ,వానిగంటి నాగేశ్వరరావు ,ఉలిశెట్టి బుజ్జి ,సాధనల అర్జునుడు చుక్కల శ్రీను వారా బాలరాజు చెవల వెంకన్న ,ముమ్మిడి రాంబాబు షేక్ సత్తిబాబు,వారా దాసు బొల్లు నాగేశ్వరావు,కోలా తాతబాబు జువ్వల దొరబాబు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఈ - కేవైసీ పెండింగ్‌లపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

స్వర్ణ వార్డు కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా అధికారి విజయలక్ష్మి




**బాపట్ల మే 14 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల మున్సిపాలిటీ పరిధిలోని ఇమ్మడిశెట్టి వారి పాలెం స్వర్ణ వార్డు కార్యాలయాన్ని జిల్లా స్వర్ణ గ్రామ,స్వర్ణ వార్డు అధికారిణి సిహెచ్ విజయలక్ష్మి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయ నిర్వహణ, సిబ్బంది హాజరు, పెండింగ్ ఈ–కేవైసీ వివరాలపై ఆమె సమీక్ష నిర్వహించారు.సిబ్బంది ఆలస్యంగా హాజరు కావడాన్ని గమనించిన ఆమె, ఇకపై ఇదే పరిస్థితి పునరావృతమైతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే వార్డు పరిధిలో ఈ–కేవైసీ పెండింగ్‌లు అధికంగా ఉండటంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజల్లో అవగాహన పెంచేందుకు మైక్ అనౌన్స్‌మెంట్‌లు, వార్డు సభలు నిర్వహించి ఈ–కేవైసీ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు.సర్వేలు లేదా ఇతర విధుల నిమిత్తం కార్యాలయం బయటకు వెళ్లే సిబ్బంది తప్పనిసరిగా మూమెంట్ రిజిస్టర్, మూమెంట్ బోర్డులో వివరాలు నమోదు చేసి వెళ్లాలని ఆదేశించారు.ఈ తనిఖీలో అర్బన్ స్వర్ణ వార్డు అధికారిణి రాధాతో పాటు వార్డు సిబ్బంది పాల్గొన్నారు.

## మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం :- వై.నాగేశ్వరరావు యాదవ్ డిసిఎంఎస్ చైర్మన్ మరియు జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు



**ప్యాపిలి ప్రజాజ్యోతి :** ప్యాపిలి పట్టణం టీడీపీ కార్యలయం లో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో టిడిపి నాయకులు నాగేంద్ర, రామ్మోహన్ యాదవ్, గండికోట రామాంజనేయులు, ఓబులేష్,ఎరుకల పరమేశ్వరుడు, మహేష్ యాదవ్, శ్రీరాములు, మసాలా రామచంద్రుడు, నరేష్ తదితర టీడీపీ నాయకులు మొదలైన వారు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా

**వై నాగేశ్వరరావు యాదవ్ మాట్లాడుతూ. :-** తెలుగుదేశం పార్టీ పేదలపార్టీ, పేదల సంక్షేమ ధ్యేయంగా సూపర్ సిక్స్ పథకాలైన ఎన్టీఆర్ భరోసా పింఛను, అన్నా క్యాంటిన్, మెగా ఋజ, దీపం పథకం, స్త్రీ శక్తి పథకం, అన్నదాత సుఖీభవ పథకాలు విజయవంతం చేయడం జరిగింది. బీసీలకు రక్షణ చట్టాన్ని తీసుకొని రావడం జరిగింది. బీసీ లను ఎమ్మెల్యే, ఎంపీ, మరియు నామినేటెడ్ పోస్టులను కల్పించిన నారా చంద్రబాబు నాయుడు గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ నెల 19వ తేదీ డోన్ పట్టణం నందు మినీ మహానాడు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరుగుతుంది. అలాగే లిఈ నెల 27, 28 మరియు 29 న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు మరియు నారా లోకేష్ బాబు గారి ఆధ్వర్యంలో నిర్వహించబోవు మహానాడులిమరియు డోన్ మినీ మహానాడు కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు.

# శుభ్రత పట్టని ప్రజానీకం... పట్టించుకోని సచివాలయం అధికారులు

వర్షాలు రాకపోవటం ఈ గ్రామస్థులకు వరమే నేమో.. వర్షం వచ్చిందో రస్తా రొచ్చు రొచ్చే
తాళం వేశారు... గొళ్ళెం మరిచారు అనే చందంగా.. రోడ్డు వేశారు కాలువలు మరిచారు
అవస్థలు పడుతున్న ప్రజలు.. పట్టించుకోని అధికారులు.ప్రబలుతున్న విష జ్వరాలు.. నక్కి, ముక్కి మూలుగుతున్న జ్వర పీడితులు

**ప్యాపిలి ప్రజాజ్యోతి :** పక్క ఫొటో చూస్తే అర్ధమవుతోంది పల్లెల్లో పారిశుధ్య పరిస్థితి ఎంత దారుణంగా ఉందో ప్యాపిలి మండలంలోని కలచట్ల పంచాయితీ ఎస్ రంగాపురం లో దుస్థితి. ఇక్కడ డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో బచ్చులి, మురుగు నీరు రోడ్డుపై అడ్డంగా పారుతోంది. ఊరు మధ్యలో నుండి మెయిన్ రోడ్డు వరకు మురికి నీరు ఎక్కడికక్కడ నిలువు ఉంటోంది. డబల్ రోడ్డు వేసినప్పటినుంచి ఇదే పరిస్థితి. అదే మురికి నీటిని తొక్కుకొంటూ నడవడం అక్కడి జనం నిత్యకృత్యమూ జరిగే తంతు. దీంతో దుర్వాసన వెదజల్లుతోందని స్థానికులు గగ్గోలుపెడుతున్నారు. విషజ్వరాలు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే దీనికంతటికీ స్థానికుల నిర్లక్ష్యమూ కారణంగా కనబడుతోంది. ఇష్టారాజ్యాంగ మురుగునీరును రోడ్లపైకి విడిచిపెడుతున్నారనీ, ఇది ఒకరిని చూసి మరొకరు అలవాటుగా మార్చుకున్నారని స్థానికులు దుమ్మెత్తిపోస్తున్నారు. ఇదే పరిస్థితి మండల వ్యాప్తంగా ఉందని ఆయా గ్రామాల ప్రజల నుండి విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి. కాలువలు లేక పోవంతో డ్రైనేజీ మురుగునీరు ఎక్కడికక్కడ నిలిచికంపుకొడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు పారిశుధ్య సమస్య మరీ దారుణంగా ఉందని స్థానికులు విమర్శిస్తున్నారు. డ్రైనేజీ వ్యవస్థలు





లేకపోవడమే పరిశుధ్య సమస్యకు కారణంగా కనబడుతోంది. స్థానిక అధికారులు ఎలాగూ పట్టించుకోరనీ, కనీసం మండల అధికారులైనా స్పందించాలని వేడుకొంటున్నారు. మురుగు నీరు రోడ్లపై పారకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. తద్వారా ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని వేడుకొంటున్నారు.ఇక్కడ ఉన్న పంచాయతీ కార్యదర్శి గ్రామం లో తిరిగితే తెలుస్తుంది అంటున్న ప్రజలు పంచాయతీ ఆదాయ మార్గాలు అన్నింటిని ప్రక్కన పెట్టి పంచాయతీకి నష్టం వచ్చేలా చేస్తున్నట్లు ప్రజలు గుసగుసలుగా మాట్లాడుతున్న ట్లు వినికిడి అలాగే పంచాయతీ కార్యదర్శిగా ఈమె వచ్చినప్పటి నుంచి ఇంతవరకు గ్రామ సభలు కూడా ఎవ్వరికి సమాచారం ఇవ్వకుండా గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుంది కావున ఇప్పటికి అయినా పై అధికారులు స్పందించి నిర్ణయం తీసుకోగలరు అని ప్రజలు కోరుకుంటున్నారు.

# పదవ తరగతిలో ప్రభుత్వ పాఠశాలలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ గుంతకల్లు ప్రతిభా పురస్కార వేడుకలు

**గుంతకల్లు మే 14 (ప్రజా జ్యోతి):** 2025-26 విద్యా సంవత్సరంలో పదవ తరగతి లో ప్రభుత్వ పాఠశాలలలో అత్యధిక మార్కులు సాధించి న విద్యార్థినీ విద్యార్థులకు ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ గుంతకల్లు ప్రతిభా పురస్కార వేడుకలు గురువారం స్థానిక డాక్టర్ సరోజినీ నాయుడు పురపాలక బాలికోన్నత పాఠశాల నందు నిర్వహించా రు. ఈ సమావేశమునకు సుబ్బారావు అధ్యక్షత వహించారు. జిల్లా ఉపాధ్యక్షుడు శేష ఫణి రాజు, గుంతకల్లు మండల ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, రాష్ట్ర కౌన్సిలర్ లక్ష్మీ ప్రసాద్, గుంతకల్లు అర్బన్ అధ్యక్షుడు రాజేష్ , మండల విద్యాధికా రులు మస్తాన్ రావు, సుబ్బారాయుడు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు నారాయణరెడ్డి, మధుసూదన్ రావు, శ్రీదేవి, వేణుగోపాల్ రెడ్డి రంగస్వామి, జిల్లా కౌన్సిలర్లు గీత రాణి, బి ఎల్.జ్యోతి, నరసింహలు ఇమాన్యూల్, మహేష్, హనుమంతు, తిప్పయ్య, ధనుంజయ లు హాజరయ్యారు. జిల్లా ఉపాధ్యక్షుడు శేష ఫణి రాజు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో మొట్టమొదటి సారిగా ప్రముఖ దినపత్రికల లో, ప్రముఖ టీవీ చానల్స్ లో ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థిని విద్యార్థులు ఫోటో లు ప్రచురించడం జరిగిందని, ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులను ప్రోత్సహించడా నికి ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ ప్రతిభ పురస్కార అవార్డుల ఏర్పాటు చేయడం జరిగినది అని, గుంతకల్లు మండలం రూరల్ మరియు అర్బన్



ఉన్నత పాఠశాలలో ప్రథమ శ్రేణిలో వచ్చిన విద్యార్థులను మరియు వారి తల్లిదండ్రులను శాలువులతో మరియు మెమెంటో లతో సత్కరించడం జరిగినది అని, విద్యార్థులు ప్రథమ శ్రేణిలో రావడానికి కృషి చేసినటు వంటి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను మరియు ప్రధాన ఉపాధ్యాయులను ప్రశంసించడం జరిగినది అని తెలియజేశారు. మండల విద్యాధికారులు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను సత్కరించడం చాలా మంచి పరిణామమని, ఈ కార్యక్రమానికి కృషిచేసిన ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ కార్యకర్తలను ప్రశంసించడం జరిగింది. పాత కొత్త చెరువు ఉన్నత పాఠశాల విద్యార్థిని గీతాంజలి మంచి మార్కులు రావడానికి నాకు ఉపాధ్యాయ బృందం మరియు ప్రధానోపా ధ్యాయులు నాకు బాగా సహకరించారని తెలియజేయ డం జరిగింది. మా పిల్లలకు ఈ విధంగా ప్రథమ శ్రేణిలో రావడానికి సహకరించినటు వంటి ఉపాధ్యాయ బృందం మరియు ప్రధానోపాధ్యాయు లకు మా ధన్యవాదాలు అని, విద్యార్థుల తల్లిదండ్రులు సమావేశంలో తెలియజేయ డం జరిగింది. అలాగే ఆంధ్రప్ర దేశ్ టీచర్స్ ఫెడరేషన్ మా పిల్లలను సత్కరించడం మాకు చాలా ఆనందదాయ కమని తెలియజేయడం జరిగినది.

## నిర్భయంగా మున్సిపాలిటీ నీళ్లు త్రాగవచ్చు

**ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం**

**ఎస్ ఎస్ ట్యాంకును పరిశీలించిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం**



**గుంతకల్లు మే 14 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు పట్టణ ప్రజలకు మున్సిపాలిటీ వారు కుళాయిలకు వదులుతున్న మంచినీరు ఎటువంటి సంకోచం లేకుండా నిర్భయం గా త్రాగవచ్చునని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తెలిపారు. గురువారం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆయన సోదరుడు గుమ్మనూరు నారాయణ స్వామి మున్సిపల్ కమిషనర్ మరియు మున్సిపల్ సిబ్బందితో కలిసి సమ్మర్ స్టోరేజ్ (ఎస్ ఎస్) ట్యాంక్ ను పరిశీలించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ పాత ఎస్ ఎస్ ట్యాంక్ లో కొన్ని అనుకోని సంఘటనలు జరిగాయని, కానీ పట్టణ ప్రజలకు పాత ఎస్ ఎస్ ట్యాంక్ నుండి నీటి సరఫరా చేయడం లేదని, ఎటువంటి ప్రమాదం లేని కొత్త ఎస్ఎస్ ట్యాంక్ ద్వారా మున్సిపల్ అధికారులు పట్టణ ప్రజలకు నీటి సరఫరా చేస్తున్నారని కావున పట్టణ ప్రజలు ఎటువంటి సంకోచం లేకుండా కొత్త ఎస్ఎస్ ట్యాంక్ ద్వారా వదులుతున్న నీరు త్రాగవచ్చునని కొత్త ఎస్ఎస్ ట్యాంకు ఈ నీరు సురక్షితమైనవి అని తెలిపారు. అపోహాలు నమ్మవద్దని అన్నారు. రెండు ఎస్ ఎస్ ట్యాంక్ చుట్టూ కూడా ఉన్న చెట్లను తొలగించి, ఇనుప కంచె వేయించి, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయుటకు కలెక్టర్ తో ఎమ్మెల్యే ఫోన్లో మాట్లాడడం జరిగింది. కలెక్టర్ స్పందిస్తూ ఇందుకు సంబంధించిన వివరాలను పంపిస్తే త్వరలోనే సంబంధిత పనులకు నిధులను సమకూరుస్తామని తెలిపారు. పట్టణ ప్రజలను ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రమాదాలు జరగకుండా ఎస్ ఎస్ ట్యాంక్ వద్ద గస్తీ నిర్వహించుటకు సిబ్బందిని కూడా పెంచాలని మున్సిపల్ కమిషనర్ను ఎమ్మెల్యే ఆదేశించారు. అలాగే ఎస్ఎస్ ట్యాంకు నందు ఎవరైనా గాని ప్రవేశించే రాదని మరియు చేపలు పట్టడం చేయరాదని అటువంటి వారి పైన మున్సిపల్ అధికారులు పోలీసువారికి సమాచా రమిచ్చి అటువంటి వారి పైన పోలీసు వారు చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడునని తెలిపారు. ఈ పరిశీలన కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ లక్ష్మీదేవి, ఏఈ హరికృష్ణ, మరియు మున్సిపల్ సిబ్బంది, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ నియంత్రణలో మరో కీలక తీర్పు

**రేపల్లె కేసులో నిందితుడికి మూడేళ్ల జైలు, రూ.20 వేల జరిమానా**



**బాపట్ల మే 14 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**గంజాయి అక్రమ రవాణా కేసుల్లో నిందితులకు కఠిన శిక్షలు పడేలా జిల్లా పోలీస్ శాఖ అమలు చేస్తున్న కోర్టు మానిటరింగ్ విధానం సత్ఫలితాలను ఇస్తోందని మరోసారి రుజువైంది. రేపల్లె పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన గంజాయి కేసులో నిందితుడికి గుంటూరు ప్రథమ అదనపు జిల్లా న్యాయస్థానం మూడు సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ.20 వేల జరిమానా విధించింది.పోలీసుల కథనం ప్రకారం.. 2015 ఫిబ్రవరి 23న గుడికాయలంక వంతెన సమీపంలో ఆటోలో రెండు కిలోల గంజాయిని తరలిస్తున్న మద్దు రామకృష్ణయ్య అలియాస్ కృష్ణ అలియాస్ విజయ్‌ను పోలీసులు పట్టుకున్నారు. అప్పటి పట్టణ సీఐ యు.నాగరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.తర్వాత కోర్టు విచారణ దశలో జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు రేపల్లె పట్టణ ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్ కేసును నిరంతరం ఫాలోఅప్ చేశారు. సాక్షులు కోర్టుకు సమయానికి హాజరయ్యేలా హెడ్ కానిస్టేబుల్ ఎన్.కిషోర్ సమన్వయం చేయగా, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎస్.అశోకవాణి తరఫున బలమైన వాదనలు వినిపించారు. పోలీసులు సమర్పించిన సాక్ష్యాలు, నివేదికలను పరిశీలించిన న్యాయమూర్తి వి.ఏ.యల్ సత్యవతి నిందితుడికి జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెల్లడించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో డ్రగ్స్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాల విక్రయాలు, రవాణా, వినియోగంపై రాజీ లేని చర్యలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. నేరాలకు పాల్పడిన వారు శిక్షల నుంచి తప్పించుకోకుండా ప్రతి కేసును ప్రత్యేకంగా పర్యవేక్షిస్తున్నామని చెప్పారు.గంజాయి కేసులో శిక్ష పడేలా కృషి చేసిన పోలీస్ అధికారులు, కోర్టు సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

## చాగలమర్రి మండల కేంద్రంలో విద్యాభివృద్ధికి మరో ముందడుగు.........



**చాగలమ్మర్రి ,మే14( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** చాగలమర్రి మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన ఆధునిక గ్రంథాలయ భవనాన్ని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గురువారం సాయంత్రం ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అఖిల ప్రియా మాట్లాడుతూ పుస్తకం మనిషికి నిజమైన స్నేహితుడు... యువత చదువుతోనే ఉన్నత స్థాయికి చేరుకుంటారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు కూడా నగర స్థాయి సౌకర్యాలు అందించాలనే లక్ష్యంతో ఈ గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయడం జరిగింది" అని ఎమ్మెల్యే అఖిలప్రియ తెలిపారు.గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు, రోజువారీ పత్రికలు, వివిధ విద్యా విభాగాలకు సంబంధించిన సమాచారాన్ని అందుబాటులో ఉంచనున్నట్లు చెప్పారు. విద్యార్థులు, యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ భవిష్యత్తును నిర్మించుకోవాలని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆకాంక్షించారు

## ఊరిస్తున్న మేఘాలు నేల రాలని చినుకు.

**వర్షం కోసం రైతన్నల ఎదురుచూపులు**

**అడుగంటుతున్న భూగర్భ జలాలు -- ఆందోళనలో అన్నదాతలు**



**కంబదూరు, మే 14(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,**ఈ ఏడాది ఎన్నడూలేని విధంగా వర్షాలు కురవకపోవడంతో రైతన్నలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఆకాశం వైపు ఆశగా ఎదురుచూస్తున్న రైతులకు చినుకు కూడా కనిపించకపోవడంతో సాగు పనులు నిలిచిపోయే పరిస్థితి ఏర్పడింది. భూగర్భ జలాలు రోజురోజుకు అడుగంటిపోతుండటంతో బోర్లు ఎండిపోవడం, చెరువులు నీరులేక వెలవెలబోవడం రైతుల్లో మరింత ఆందోళన కలిగిస్తోంది.వర్షాభావ పరిస్థితుల కారణంగా ఖరీఫ్ సాగు ప్రారంభించాలా వద్దా అనే సందిగ్ధంలో రైతన్నలు ఉన్నారు. పెట్టుబడులు పెట్టినా పంటలు నిలబడతాయో లేదోనన్న భయంతో పలువురు రైతులు సాగుకు దూరమవుతున్నారు. మరోవైపు మండుతున్న ఎండలతో భూములు పూర్తిగా ఎండిపోయి పగుళ్లు పడుతున్నాయి.మరోపక్క మూగజీవాల పరిస్థితి కూడా దయనీయంగా మారింది. పశువులకు మేత, తాగునీరు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పచ్చిక బయళ్లు ఎండిపోవడంతో పశువుల పోషణ భారంగా మారిందని రైతులు వాపోతున్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కరువు పరిస్థితులను గుర్తించి రైతులకు తక్షణ సహాయం అందించాలని, పశువులకు మేత కేంద్రాలు ఏర్పాటు చేయాలని రైతన్నలు కోరుతున్నారు. ఊరిస్తున్న మేఘాలు నేల రాలని చినుకు అలాగే త్వరగా వర్షాలు కురిసి పంటలు బాగుపడాలని అన్నదాతలు దేవుణ్ణి ప్రార్థిస్తున్నారు.

## కాకినాడ కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రతినిధులు



**కాకినాడ జిల్లా మే 14 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)**కాకినాడ జిల్లా నూతన కలెక్టర్ ఎం ఎన్ హరేంధిర ప్రసాద్‌ను ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రతినిధులు గురువారం సాయంత్రం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కాద వెంకటరమణ,కార్యదర్శి డాక్టర్ రామకృష్ణ కలెక్టర్‌కు శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించి సత్కరించారు.ఈ సమావేశంలో మాజీ అధ్యక్షులు డాక్టర్ మోకా పవన్ కుమార్,డాక్టర్ కృష్ణవేణి,డాక్టర్ ప్రశోభ్ కుమార్‌తో పాటు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.జిల్లాలో ప్రజారోగ్య పరిరక్షణ,వైద్య సేవల అభివృద్ధి,అత్యవసర సేవలు,ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు,పాఠశాలల్లో ప్రాణరక్షణ శిక్షణ,ఆరోగ్య శిబిరాల నిర్వహణలో పూర్తి సహకారం అందిస్తామని వైద్యుల సంఘం ప్రతినిధులు కలెక్టర్‌కు తెలిపారు.వైద్యుల సేవలు సమాజానికి ఎంతో అవసరమని పేర్కొన్న కలెక్టర్,ప్రజారోగ్య కార్యక్రమాల్లో వైద్య వర్గాల సహకారం కీలకమని అభినందించారు.

## ప్రజాదర్బార్ నిర్వహించిన ఎమ్మెల్యే ఎమ్మెల్యే ఎంజీఆర్.




**ప్రజాజ్యోతి రిపోర్టర్ :-యం. నరేష్. పాతపట్నం** ప్రజల సమస్యల పరిష్కారం కోసమే "ప్రజా దర్బార్"... ఎమ్మెల్యే ఎంజీఆర్ వీలున్నంత వేగంగా సమస్యలను పరిష్కరించాలని అధికారులకు ఆదేశించిన ఎమ్మెల్యే పాతపట్నం నియోజకవర్గం కేంద్ర కార్యాలయంలో ఈరోజు ప్రజాదర్బార్ నిర్వహించిన పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు,అసెంబ్లీ ప్రివిలేజ్ కమిటీ మెంబర్ మామిడి గోవిందరావు ,ఈ దర్బార్ కు సంబంధించి 29 వినతులు రెవెన్యూ, సీఎంఆర్ఎఫ్, పెన్షన్, త్రాగునీరు,రహదారులు తదితర సమస్యలపై ప్రజలు నుంచి నేరుగా వినతులు స్వీకరించి తక్షణమే వాటిని పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు. అదేవిధంగా ప్రజల సమస్యల పరిష్కారం కోసమే ఇక మీదట తరచూ ప్రజా దర్బార్ లను నిర్వహించడం జరుగుతుందని దీనిని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.

# ఆదివాసీలను అడవుల నుండి వెళ్ళగొట్టి పెట్టుబడుదారులకు కట్టబెట్టడానికి ప్రభుత్వాలు పూనుకుంటున్నాయి





-సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసి-

**బుట్టాయగూడెం మే14(ప్రజాజ్యోతి):-** గిరిజనుల హక్కులను చట్టాలను కాలరాసి జీవించే హక్కునే హరించి వేసే ఏకో సెన్సిటివ్ జోన్ ను వ్యతిరేకిస్తూ ముంజులూరు గ్రామ పంచాయతీ మెంబరు స్టాలిన్ అధ్యక్షతన గ్రామ జనరల్ బాడీ గురువారం ముంజలూరులో జరిగింది. ఈ జనరల్ బాడీ లో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు పోరండ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఎకో సెన్సిటివ్ జోన్ రాష్ట్ర ప్రభుత్వం అటవీశాఖ అమలు చేయుటకు తొందరపాటు చర్యలకు పూనుకుంటున్నదని ఆయన అన్నారు. పీసా చట్టము అమల్లో ఉన్న ఏజెన్సీ ప్రాంతాల్లో గ్రామ సభలు జరిపి ఆమోదము తీసుకున్న తర్వాతనే ఏ చట్టమైన చెల్లుబాటు అవుతుందని అందుకు విరుద్ధంగా గ్రామసభలు జరపకుండా గ్రామ ప్రజల అభిప్రాయాలను నమోదు చేసుకోకుండానే ఫారెస్ట్ వారు వారికి అనుకూలంగా అనుయాయులుగా ఉన్న ఒకరిద్దరు సంతకాలను తీసుకొని మొత్తము గ్రామ సభలో జరిపినట్టుగా గ్రామసభల్లో ప్రజలు ఆమోదించిందిగా ప్రచారం చేసుకుంటున్నారని విమర్శించారు. గ్రామాల్లో బోర్డులను పాతుతున్నారని ఏ కోషన్స్ టు జోన్ల ట్రావెల్ బోర్డులను ఏర్పాటు చేస్తున్నారని విమర్శించారు. అడవిని అడవి జంతువులను అడవి సంపదను సంరక్షించే నిజమైన రక్షకులు ఆదివాసులేనని ఆ ఆదివాసులను అడవుల నుండి వెళ్ళగొట్టి అడవిని అటవీ సంపదను పెట్టుబడుదారులకు కట్టబెట్టడానికి ప్రభుత్వాలు కూనుకుంటున్నాయని విమర్శించారు. ఫారెస్ట్ శాఖ గ్రామాల అనుమతి ప్రజల సమ్మతి లేకుండా పాతినబోటులను అటవీ శాఖ వారు తొలగించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే గడ్డ పల్లి పంచాయతీలో అండ్ రిజర్వుడు భూమిలో కొండపోడు భూములను చేసుకోకుండా ఫారెస్ట్ వారు అడ్డుకుంటున్నారని విమర్శించారు. అన్ రిజర్వుడు ఫారెస్ట్ ఆదివాసుల గ్రామ సమిష్టి అవసరాలకు నాడు బ్రిటిష్ గవర్నమెంట్ కేటాయిస్తే నేటి గవర్నమెంట్ అభయారణ్యం ఎకో సెన్సిటివ్ జోన్ పేరుతో గిరిజనుల అధికారాన్ని రద్దుచేసి గిరిజనుల పొట్ట మీద కొడుతున్నారు అన్నారు. ఉగ్రెంక రహదారిలో గవర్నమెంట్ గ్రాంట్ చేసిన కల్వర్టను నిర్మించకుండా ఫారెస్టు శాఖ అధికారులు అడ్డంకులు పెడుతున్నారని విమర్శించారు. ఆదివాసి గ్రామాల్లోని ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. పాతకాలం ఫారెస్టు పరిపాలనను ఏజెన్సీలో కొనసాగిస్తే ఎవరు చూస్తూ ఊరుకోరని అందుకు గిరిజన ప్రజానీకం ఏకం కావాలని హక్కులను చట్టాలను జీవించే హక్కును రక్షించుకొనుటకు ఉద్యమాన్ని చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ సభలో ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కురుసంలత ప్రగతిశీల యువజన సంఘం జిల్లా కో కన్వీనర్ గురుగుంట్ల ప్రసాదు అరుణోదయ రాష్ట్ర నాయకులు నడపల మొక్క రెడ్డి అఖిల భారత రైతుకులే సంఘం మండల నాయకులు వల్ల దుర్గారెడ్డి ముంజులూరు పెద్దకాపు కెచ్చల రామిరెడ్డి ముంజులూరు పంచాయతీ సర్పంచ్ కెచ్చల ముక్క రెడ్డి మాట్లాడుతూ అటవీ శాఖ అధికారులు గ్రామాల అనుమతి గ్రామసభల అనుమతి లేకుండా ఏకో సెన్సిటివ్ జోన్ లా బోర్డులను ఏర్పాటు చేయటం దేనికి సంకేతం అని అన్నారు. ఎకో సెన్సిటివ్ జోన్ ను వ్యతిరేకిస్తూ మా హక్కులను మా చట్టాలను మా జీవించే హక్కును కాపాడాలని వేలాది ఆదివాసులము సంతకాలను సేకరించి ఈ నెల 4వ తారీఖున జిల్లా కలెక్టర్కు ఇచ్చామని అన్నారు. వేలాదిమంది సెన్సిటివ్ జోన్ వ్యతిరేకిస్తూ చేసిన సంతకాలకు ఆదివాసుల అభిప్రాయాలకు విలువ ఇవ్వకుండా ఏజెన్సీ ప్రాంతాల్లో బలవంతంగా ఎకో సెన్సిటివ్ జోన్ పనులు చేస్తున్నారని అంటే ప్రజల అభిప్రాయాలను లెక్కచేయకపోవటమేనని విమర్శించారు. గ్రామాల ప్రజల అభిప్రాయాలను ఇప్పటికైనా అటవీశాఖ అధికారులు గౌరవించాలని లేనిపక్షంలో ఆదివాసులకు తమ హక్కులను చట్టాలను జీవించే హక్కును ఎలా కాపాడుకోవాలో తెలుసునని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకునే వరకు ఉద్యమాన్ని ఉధృతం చేసి నిరంతరం పోరాడాలని సభ తీర్మానం చేసింది. మహిళలు పురుషులు, యువతీ,యువకులు పాల్గొన్నారు.

## వారా రత్నం కుటుంబానికి అండగా మురళీ కృష్ణంరాజు

--రూ.5 వేల సాయం అందజేత



**కాకినాడ జిల్లా మే 14 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ప్రత్తిపాడు మండలం ఒమ్మంగి గ్రామంలో వైయస్సార్ సీపీ నాయకులు,నరసాపురం పార్లమెంటు పరిశీలకులు,ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజు పర్యటించి గ్రామానికి చెందిన వారా రత్నం కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకుని ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని కుటుంబానికి ధైర్యం చెప్పారు. అనంతరం రత్నం కుటుంబానికి రూ.5 వేలు ఆర్థిక సాయం అందజేశారు. భవిష్యత్తులో ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు గంటా గంగబాబు,ముమ్మిడి వీరబాబు,తోలేటి శేఖర్, గంటా లచ్చబాబు (బుజ్జి),సుంకర తమ్మారావు,గంటా చిట్టిబాబు,నార్లంక వెంకన్నబాబు, మిత్తన వీరబాబు,శైలు నాగేశ్వరరావు,బుర్రే సూరిబాబు,దారా నూకరాజు,దేశెట్టి శ్రీను, వానిగంటి నాగేశ్వరరావు,ఉలిశెట్టి బుజ్జి, సాదనాల అర్జునుడు,చుక్కల శ్రీను, వారా బాలరాజు చెవల వెంకన్న,ముమ్మిడి రాంబాబు,షేక్ సత్తిబాబు,వారా దాసు,బొల్లు నాగేశ్వరరావు,కోలా తాతబాబు,జువ్వల దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామంలో ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- ఎంపీడీవో పుల్లయ్య



**నందవరం మే 21 (ప్రజాజ్యోతి ):** మండలం పరిధిలోని పెద్దకొత్తిలి గ్రామాన్ని సందర్శించిన ఎంపీడీఓ పూలయ్య. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొదట స్వర్ణ గ్రామం కార్యాలయమును తనిఖీ చేసి, హాజరు రిజిస్టర్ మరియు మూమెంట్ రిజిస్టర్ పరిశీలించి హాజరు విషయంలో తగు సూచనలు పంచాయతీ కార్యదర్శి కి జారీ సూచించారు. తర్వాత గ్రామంలో జరుగుతున్న సెన్సెస్ సర్వేను పరిశీలించామన్నారు. సర్వే ఈనెల 20వ తారీకు నాటికి పూర్తి చేయాలని ఎన్యుమరేటర్స్ కు ఆదేశాలు ఇవ్వడమైనది. ఇందుకు గ్రామ ప్రజలు కూడా హౌస్ హోల్డ్ సర్వే పూర్తి గా సహకరించాలని కోరడమైనది. గ్రామంలో తిరుగుతున్న స్వచ్ఛ రథశీ వాహనంలో డ్రై వేస్ట్ కు బదులు ప్రజలకు అందిస్తున్న వస్తువులను పరిశీలించి గ్రామ ప్రజలందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దకొత్తిలి గ్రామ పంచాయతీ కార్యదర్శి పెద్దిరెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో రామచంద్ర పాల్గొన్నారు.

## బ్రహ్మంగారి ఆలయంలో హుండీ ఆదాయం4030468



**బ్రహ్మంగారిమఠం- ప్రజా జ్యోతి మే 14** బ్రహ్మంగారిమఠం మండలం ప్రముఖ పుణ్యక్షేత్రమైన జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి ప్రాంగణంలో భక్తులు సమర్పించుకున్న కానుకలను రూపంగా హుండీలు లెక్కింపు కార్యక్రమా న్ని ఆలయ మఠాధిపతులు శ్రీశ్రీశ్రీ వీర ధర్మజ వెంకటాద్రి స్వాములవారు ఆధ్వర్యంలో దేవదాయ శాఖ జిల్లాఅసిస్టెంట్ కమిషనర్ శంకర్ బాలాజీ సమీక్షంలో ఆలయం మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి పర్యవేక్షణలో భక్తుల మధ్య హుండీలను లెక్కించే కార్యక్రమం చేపట్టారు మఠం మేనేజ్ ఈశ్వర ఆచారి మాట్లాడుతూ బ్రహ్మంగారి హుండీ ఆదాయం మరియు పోలేరమ్మ హుండీ ఆదాయం కలిపి 4030468 రూపాయలు వచ్చిందని అలాగే 4 గ్రాములు బంగారు 10 గ్రాముల వెండి వచ్చిందని తెలిపారు ఈ కార్యక్రమానికి ఏపీ జిపి బ్యాంకు సిబ్బంది చెన్నూరు భక్త బృందం ఆలయం సిబ్బంది పాల్గొన్నారు

## గంజాయి రవాణాపై రాజీలేని చర్యలు

### అనకాపల్లి పోలీసుల దర్యాప్తుకు కోర్టు మద్దతు



**అనకాపల్లి మే 13 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** గంజాయి అక్రమ రవాణా కేసులో నిందితుడికి విశాఖపట్నం మెట్రోపాలిటన్ సెషన్స్ కోర్టు నాలుగేళ్ల రెండు నెలల కఠిన కారాగార శిక్ష విధించింది. అలాగే రూ.5 వేల జరిమానా కూడా విధిస్తూ కోర్టు తీర్పు వెలువరించింది. మాకవరపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఈ కేసులో నేరం రుజువుకావడంతో జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్ హర్షం వ్యక్తం చేశారు. 2022 మార్చి 24న పైడిపాల జంక్షన్ వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న నలుగురు వ్యక్తులు పోలీసులను చూసి పారిపోవడానికి యత్నించారు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు వారిని వెంబడించి పట్టుకుని తనిఖీలు చేపట్టగా 8 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై మాకవరపాలెం పోలీసులు ఎన్‌డీపీఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. కేసు విచారణలో భాగంగా పోలీసులు సమర్పించిన సాక్ష్యాధారాలు, సాక్షుల వాంగ్మూలాలు, దర్యాప్తు వివరాలను కోర్టు పరిగణనలోకి తీసుకుంది. అనంతరం నిందితుడు సెల్లదురైపై నేరం నిరూపితమవడంతో న్యాయమూర్తి ఎం.వెంకటనారాయణ కఠిన కారాగార శిక్ష విధించారు. జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా నెలరోజుల సాధారణ జైలు శిక్ష అనుభవించాలని కోర్టు ఆదేశించింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ జిల్లాలో గంజాయి సాగు, రవాణా, విక్రయాలపై ఉక్కుపాదం మోపుతున్నామని తెలిపారు. యువతను మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడేందుకు అవగాహన కార్యక్రమాలతో పాటు చట్టపరమైన చర్యలను కూడా కఠినంగా అమలు చేస్తున్నామని చెప్పారు. నేరాలకు పాల్పడిన వారికి శిక్ష పడేలా పోలీసులు సమన్వయంతో పనిచేస్తున్నారని పేర్కొన్నారు. కేసును సమర్థంగా దర్యాప్తు చేసిన పోలీస్ అధికారులు, కోర్టులో బలమైన వాదనలు వినిపించిన అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె.శ్రీనివాస్‌ను ఎస్పీ అభినందించారు.

## అనంతగిరి పెట్రోల్. బంకులో వాహనాలకు పెట్రోల్. డీజిల్ కొట్టేందుకు సిబ్బంది నిరాకరణ.

బంకు క్లోజ్ అని సమాధానం.



**అనంతగిరి మండలం. మే 14. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.** ప్రభుత్వ ఖజానాకు గండి కొట్టే విధంగా అనంతగిరి పెట్రోల్ బంక్ సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న తీరు స్పష్టంగా కనబడింది. అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం అనంతగిరి ప్రధాన రహదారి వద్ద హెచ్పి పెట్రోల్ బంక్ ఉన్నప్పటికీ వాహనదారులకు ఉపయోగపడే విధంగా లేదు సమయానికిబంకులోసిబ్బంది అందుబాటులో ఉండటం లేదు. ఒకవేళ ఉన్న పెట్రోల్ డీజిల్ వాహనాలకు వేయటం లేదు ఎందుకని వాహన సాధకులు ప్రశ్నిస్తే బంక్ క్లోజ్ అయిపోయిందని సమాధానం చెబుతున్నారు. ఈ సంఘటన గురువారం రోజు జరిగింది. సాయంత్రం ఐదు గంటల నుండి వాహనదారులు 8. గంటల వరకు పెట్రోల్ డీజిల్ కోసం వేచి ఉన్నప్పటికీ సిబ్బంది స్పందించలేదు స్థానిక విలేకరులు విషయం తెలుసుకుని బంకు సూపర్వైజర్ కి ఫోన్ చేస్తే నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారు. సూపర్వైజర్.సిబ్బంది నిర్లక్ష్యంపై స్థానిక ఎమ్మార్వో కు. ఐ.టీ.డీ.పీ.ఓ కు ఫిర్యాదు చేస్తామని వాహనదారులు తెలిపారు. ఇంతలోగా సిబ్బందిలో ఒకరైన దిసరి లక్ష్మణరావు అనే ఉద్యోగి హుటా హుటీనా బంకు వద్దకు వచ్చి వాహనదారులకు పెట్రోల్.డీజిల్ అందించారు. ప్రభుత్వ బంకులో పనిచేస్తూ ప్రభుత్వానికి గండి కొట్టే విధంగా వ్యవహరిస్తున్నవారిపై తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేశారు. సిబ్బంది ఏవిధంగా వ్యవహరించారో ప్రజా జ్యోతి దినపత్రిక విలేకరి శంకర్రావు స్వయంగా చూడడం జరిగింది.

## దూరదర్శిని కలిపింది ఇద్దరిని సినిమాను ఆదరించండి

సామాన్య కుటుంబం నుండి హీరోగా నటిస్తున్న మొదటి చిత్రం ఈ నెల 15 న ప్రేక్షకుల ముందుకు రానుంది

లయన్స్ క్లబ్ రీజినల్ చైర్మన్ షేక్ మహమ్మద్




**రాయచోటి మే 14 ప్రజా జ్యోతి** సువిక్షిత్ బొజ్జా,గీతిక రతన్ జంటగా నటిస్తున్న తాజా చిత్రం దూరదర్శిని కలిపింది ఇద్దరిని ఈ నెల 15 వ తేదీన అనగా రేపు ప్రేక్షకుల ముందుకు వస్తున్నట్లు లయన్స్ క్లబ్ రీజినల్ చైర్మన్ షేక్ మహమ్మద్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా వారాహి బ్యానర్ పై కార్తికేయ కొమ్మి దర్శకత్వంలో "దూరదర్శిని కలిపింది ఇద్దరిని" అనేది 1990ల నేపథ్యంలో సాగే ఒక తెలుగు పీరియాడిక్ ప్రేమకథా చిత్రం అని అన్నారు. మన అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం గాలివీడు మండలం బోరెడ్డిగారి పల్లె గ్రామానికి చెందిన ఒక సామాన్య కుటుంబం నుండి ఒక సినిహీరోగా మంచి కథతో వస్తున్నటువంటి మనమంతా ఆదరించి విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఇప్పటికే మన ప్రాంతం నుండి కిరణ్ అబ్బవరం సూపర్ హిట్ లు కొట్టి సీనియర్ కథానాయకులు సరసన నిలుస్తున్నారు. అదే విధంగా మన బొజ్జా సువిక్షిత్ ను ఆదరించి ప్రోత్సహించాలని ఆయన కోరారు.

## 13 సంవత్సరాల నిరుపయోగంలో ఉన్న నీళ్ల ట్యాంకు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ద్వార మోక్షం



**బ్రహ్మంగారి మఠం- ప్రజా జ్యోతి మే 14** బ్రహ్మంగారిమఠం మండల కేంద్రంలోని జింకలు నగర్ లో 13 సంవత్సరాల క్రితం ప్రజల అవసరాల కోసం నిర్మించిన నెల ట్యాంకు నిరుపయోగంగా ఉన్నది. స్థానిక నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్లడంతో మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ యుద్ధ ప్రాతిపదికన 2 లక్షల రూపాయలు మండల గ్రామీణ నిధులు కేటాయించి నిరుపయోగంలో ఉన్న నీళ్ల ట్యాంకును మళ్ళీ ప్రజల అవసరాల కోసం ఉపయోగపడేలాగా చేయడం జరిగినది. గురువారం ఎమ్మెల్యే చేతుల మీదుగా నీళ్లను ప్రజలకు అందించేలాగా శ్రీకారం చుట్టారు. 34 లక్షల రూపాయలతో నిర్మించిన నీళ్ల ట్యాంకు 2 లక్షల రూపాయలు వెచ్చించి బోర్ వేయక నిర్లక్ష్యంతోనే ప్రజలకు నీళ్ల ట్యాంకు అందుబాటులో లేదంటూ ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం జింకల నగర్ లోని నీళ్ల ప్లాంటు నిరుపేయంగా ఉండడం ఎమ్మెల్యే దృష్టికి వెళ్లడంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే 60,000 వెచ్చించి రేపటి నుండి పనులు ప్రారంభించాలని ఆదేశాలు ఇవ్వడం జరిగినది. అనంతరం ప్రాథమిక వైద్యశాలను తనిఖీ చేసి అక్కడ విషయాలు తెలుసుకున్నారు అక్కడ రెగ్యులర్ స్టాఫ్ నర్సు లేరు అని తెలపడంతో వెంటనే వైద్య అధికారికి ఫోన్ చేసి మాట్లాడారు అనంతరం మండల అభివృద్ధి కార్యాలయంలో విలేకరులతో ఎమ్మెల్యే మాట్లాడుతూ త్వరలోనే 162 కోట్ల రూపాయలతో ప్రసాదం స్కీం కింద మఠం అభివృద్ధి కోసం నిధులు రావడం జరుగుతుందన్నారు. అందరం కలిసి కట్టుగా మంచి ప్రాణాలికలు సిద్ధం చేసి మఠం అభివృద్ధికి కృషి చేద్దామని వారు పిలుపునిచ్చారు. జింకల నగర ప్రాంతంలో కొందరు ఆకతాయిలు మద్యం సేవించి ప్రజలకు ఇబ్బందులు కలిగేలాగా చేస్తున్నారని ప్రజలు తెలిపారు వెంటనే వాటి మీద చర్యలు తీసుకోమని పోలీసు వారికి తెలిపాను అన్నారు.

# ఉపాధి కూలీల అవస్థలు.. కూలి కంటే కష్టాలే ఎక్కువ

ఎండలో మూడు కిలోమీటర్ల నడక..ఉపాధి పనులకు వెళ్లలేక వృద్ధుల ఇబ్బందులు

చేసిన కష్టానికి తగిన కూలి లేదంటూ వాపోతున్న వద్దిరాల ప్రజలు ఉపాధి పనులకు వెళ్లి రావడానికే సరిపోని కూలి డబ్బులు

ఆన్లైన్ హాజరు సమస్యలతో ఉపాధి కూలీల ఆందోళన మండుతున్న ఎండల్లో ఉపాధి పనులు.. అండగా నిలవాలంటున్న కూలీలు

ఉపాధి హామీ పనుల్లో కూలీల కష్టాలు పట్టించుకోని అధికారులు?



**మే 14 ప్రజా జ్యోతి న్యూస్ మైలవరం** కడప జిల్లా మైలవరం మండలం వద్దిరాల గ్రామానికి చెందిన ఉపాధి హామీ కూలీలు రోజురోజుకూ పెరుగుతున్న ఇబ్బందులతో తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కుటుంబ పోషణ కోసం మండుతున్న ఎండలను సైతం లెక్కచేయకుండా ఉపాధి పనులకు వెళుతున్నప్పటికీ, చేసిన కష్టానికి తగిన కూలి అందడం లేదని వారు వాపోతున్నారు. ఉదయం నుంచే పనిముట్లు పట్టుకుని బయలుదేరే కూలీలు పని ప్రదేశానికి చేరుకోవాలంటే సుమారు మూడు కిలోమీటర్ల దూరం నడిచి వెళ్లాల్సి వస్తోందని తెలిపారు.ముఖ్యంగా వృద్ధులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్థులు చెబుతున్నారు. గ్రామం నుంచి పని ప్రదేశానికి ఎటువంటి రవాణా సౌకర్యాలు లేకపోవడంతో వాహనాలు ఉన్నవారు మాత్రమే సులభంగా వెళ్లి వస్తుండగా, మిగతా వారు ఎండలో నడుచుకుంటూ వెళ్లాల్సి వస్తోందన్నారు. ఎండ తీవ్రత రోజురోజుకూ పెరుగుతున్నా జీవనోపాధి కోసం కూలీలు తప్పనిసరిగా పనికి హాజరవుతున్నారని తెలిపారు.ఉపాధి పనులకు సంబంధించిన హాజరు నమోదులో కూడా అనేక సమస్యలు ఎదురవుతున్నాయని కూలీలు పేర్కొన్నారు. పని చేసినట్లు ఆన్లైన్లో నమోదు కావాలంటే గుంపుగా ఫోటోలు తీసి అప్‌లోడ్ చేయాల్సి ఉంటుందని, అయితే ఫోటోలు సరిగా పడకపోవడం లేదా సాంకేతిక సమస్యల కారణంగా తమ హాజరు నమోదు కాకపోతుందనే భయం కూలీల్లో నెలకొందని తెలిపారు. దీనివల్ల పని చేసినా డబ్బులు వస్తాయో లేదో అన్న అనుమానంతో రోజూ ఆందోళన చెందుతున్నామని చెప్పారు.ఉపాధి పనులకు సంబంధించిన కొలతలను నమోదు చేసేందుకు టెక్నికల్ అసిస్టెంట్ శ్రీనివాసుల రెడ్డి వచ్చి పనులను పరిశీలించి వివరాలను ప్రభుత్వానికి పంపిస్తున్నారని గ్రామస్థులు తెలిపారు. ఆ వివరాల ఆధారంగా ప్రభుత్వం నుంచి కూలి డబ్బులు విడుదల అవుతున్నప్పటికీ, వచ్చిన డబ్బులు చేసిన కష్టానికి సరిపోవడం లేదని కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పని ప్రదేశానికి వెళ్లి రావడానికి అయ్యే ఖర్చులు, రోజంతా ఎండలో పడే శ్రమను చూసుకుంటే వచ్చే కూలి చాలా తక్కువగా ఉందని వారు పేర్కొన్నారు.వృద్ధులు, మహిళలు, పురుషులు ఇలా అన్ని వర్గాల ప్రజలు కుటుంబాల కోసం కష్టపడుతుండగా, కనీస సౌకర్యాలు కూడా లేకపోవడం బాధాకరమని గ్రామ పెద్దలు తెలిపారు. పని ప్రదేశాలకు రవాణా సౌకర్యం కల్పించడం, సరైన హాజరు విధానం అమలు చేయడం, చేసిన కష్టానికి తగిన కూలి చెల్లించడం వంటి అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలకు జీవనాధారంగా ఉన్న ఉపాధి హామీ పథకం నిజమైన అర్థంలో వారికి అండగా నిలవాలంటే కూలీల సమస్యలను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని గ్రామస్థులు అభిప్రాయపడుతున్నారు.

# ప్రజా విశ్వాసమే టీడీపీ బలం

# రాయచోటిలో వైసీపీకి భారీ షాక్

## చెన్నముక్కపల్లి, పెమ్మడపల్లి గ్రామాల నుంచి 40 కుటుంబాల టీడీపీలో చేరిక



**రాయచోటి, మే 14 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ బలపాటుకు మరో నిదర్శనం కనిపించింది. చెన్నముక్కపల్లి, పెమ్మడపల్లి గ్రామపంచాయతీలకు చెందిన సుమారు 40 కుటుంబాలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరడం రాజకీయంగాచర్చనీయాంశమైంది. రాయచోటి ఎన్‌జీవో కాలనీలోని టీడీపీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మేనల్లుడు మిన్నం రెడ్డి మౌర్యా రెడ్డి సమక్షంలో ఈ చేరికలు ఘనంగా జరిగాయి.రాయచోటి టీడీపీ మండల అధ్యక్షుడు గండికోట సుధాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పార్టీలో చేరిన కుటుంబాలకు మౌర్యా రెడ్డి గారు పార్టీ కండువాలు కప్పి ఆత్మీయంగా స్వాగతం పలికారు. రాష్ట్రంలో సీఎం నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అభివృద్ధి, పారదర్శక పాలన కొనసాగుతుండటంతో ప్రజలు స్వచ్ఛందంగా టీడీపీ వైపు అడుగులు వేస్తున్నారని నాయకులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా గండికోట సుధాకర్ మాట్లాడుతూ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, యువ నాయకులు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి నాయకత్వంలో రాయచోటి నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల సమస్యల పరిష్కారానికి టీడీపీ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని, అదే ప్రజల్లో విశ్వాసాన్ని పెంచుతోందని అన్నారు. రానున్న రోజుల్లో మరింత మంది యువత, కుటుంబాలు టీడీపీలో చేరనున్నాయని విశ్వాసం వ్యక్తం చేశారు.పార్టీలో చేరిన వారిలో రసూల్, ఖాదర్ బాషా, అల్లాబక్ష, కమల్, దర్బార్, శామీర్, జమాల్, నాసిర్, మస్తాన్, ఖాదర్ హుస్సేన్, షాకీర్, ఐస్ ఫ్యాక్టరీ వెంకటేష్, రెడ్డయ్య, రాజా, సురేంద్ర తదితరులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో రాయచోటి మండలం ప్రధాన కార్యదర్శి కోటకొండ రవిశంకర్, ఏఎంసీ ఉదయగిరి డైరెక్టర్ మస్తాన్, ప్రభాకర్ రెడ్డి, సిద్ధారెడ్డి, రాజేష్, రెడ్డి శేఖర్ రెడ్డి, బాబ్జి, శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఉగాండా గతి మార్చిన భారత్

అది 1972... గడియారపు ముళ్లు వేగంగా తిరుగుతున్నాయి. చేతిలో కేవలం తొంభై రోజుల గడువు. కళ్ల ముందే తాము ఎంతో కష్టపడి నిర్మించుకున్న సామ్రాజ్యాలు కుప్పకూలుతుంటే కట్టుబట్టలతో, కన్నీటి మూటలతో ఒక జాతి పరాయి దేశాల వైపు అడుగులు వేసింది. ఆనాడు ఉగాండా నేల విడిచి వెళ్లిన చాలా మందిలో తీరని వేదన. కానీ, కాలం పగ తీర్చుకోలేదు.. ఆ గాయాన్ని మాన్పేసింది.అర్ధ శతాబ్దం గడిచింది. నాడు బహిష్కరించిన అదే మనుషులు, నేడు ఎర్ర తివాచీ పరిచారు. అప్పుడు అక్కడి నుంచి బయటకు వెళ్లిన వారే, ఇప్పుడు ఆ ఆర్థిక వ్యవస్థకు కీలకంగా మారారు. చక్కెర మిల్లులు, స్టీలు పరిశ్రమలు, బ్యాంకింగ్ వ్యవస్థ... ఇలా అన్ని రంగాల్లో భారతీయులు వ్యాపారం సాగిస్తూ దేశ వృద్ధికి తోడ్పడుతున్నారు.

### 90 రోజుల గడువు.. తరాల కష్టం బుగ్గిపాలు

ఆగస్టులో ఉగాండా సైనిక పాలకుడు ఇడి అమీన్ తీసుకున్న నిర్ణయం ప్రపంచాన్ని విస్మయానికి గురిచేసింది. స్థానికులను దోపిడీ చేస్తున్నారనే సాకుతో దాదాపు 80,000 మంది భారత సంతతి ప్రజలను కేవలం 90 రోజుల్లో దేశం విడిచి వెళ్లాలని ఆదేశించారు. దశాబ్దాలుగా నిర్మించుకున్న వ్యాపారాలు, చక్కెర మిల్లులు, బ్యాంకులు, ఆస్తులను వదిలి వారంతా బ్రిటన్, కెనడా, భారత్‌లకు శరణార్థులుగా వెళ్లారు. ఫలితంగా ఉగాండాలో 90 శాతం వ్యాపారాలు మూతపడ్డాయి. సరఫరా గొలుసు కుప్పకూలి దేశం తీవ్ర ఆర్థిక సంక్షోభంలోకి వెళ్లింది.

### గణాంకాలు ఇలా..

1972–75 మధ్య ఉగాండా జీడీపీ 5% మేర పడిపోయింది. 1972లో 740 మిలియన్ షిల్లింగ్‌లుగా ఉన్న ఉత్పత్తి 1979 నాటికి 254 మిలియన్లకు దిగజారింది.

### ముసెవెని పిలుపుతో మారిన దశ

1986లో యోవేరి ముసెవెని అధికారం చేపట్టాక పరిస్థితి తలకిందులైంది. అమీన్ నిర్ణయాన్ని చారిత్రక తప్పిదంగా అభివర్ణించిన ఆయన, భారతీయులను తిరిగి రావాల్సిందిగా ఆహ్వానించారు. వారి ఆస్తులను తిరిగి ఇస్తామని హామీ ఇచ్చారు. 'మనం పోగొట్టుకున్నది కేవలం వ్యక్తులను కాదు, దేశ ఆర్థిక పునాదులను. భారతీయులు ఉగాండా రక్తంలో భాగం' అని యోవేరి ముసెవెని (అధ్యక్షుడు) అన్నారు.

### ఆర్థిక సామ్రాజ్యాల పునరుద్ధరణ

తిరిగి వచ్చిన భారతీయులు వ్యాపారాలు చేయడంతోపాటు దేశ భవిష్యత్తును మార్చేశారు. ప్రస్తుతం ఉగాండా జనాభాలో కేవలం 1 శాతం కంటే తక్కువగా ఉన్న భారతీయులు దేశ ఆదాయపు పన్నులో 65 శాతం వాటాను అందిస్తున్నారంటే వారి ప్రాధాన్యత అర్థం చేసుకోవచ్చు.

### సుధీర్ రుపారేలియా

బహిష్కరణ సమయంలో లండన్‌కు పారిపోయి చిన్న ఉద్యోగాలు చేసిన సుధీర్ కేవలం 25,000 డాలర్లతో తిరిగి వచ్చి నేడు ఉగాండాలోనే అత్యంత ధనవంతుడిగా ఎదిగారు. బ్యాంకింగ్, విద్య, రియల్ ఎస్టేట్ రంగాల్లో ఆయనది తిరుగులేని ముద్ర.

### మధ్వానీ గ్రూప్

గుజరాత్ నుంచి వలస వచ్చిన ముల్జీభాయ్ మాధ్వానీ స్థాపించిన ఈ సంస్థ నేడు తూర్పు ఆఫ్రికాలోనే అతిపెద్ద వ్యవసాయ–పారిశ్రామిక సంస్థగా ఎదిగింది. 'కకీరా షుగర్



వర్క్స్' ద్వారా లక్షలాది మందికి ఉపాధి కల్పిస్తూ 70,000 కంటే ఎక్కువ ఉద్యోగాలకు ఈ గ్రూప్ జీవనాధారంగా ఉంది.

### మెహతా, ముక్వానో గ్రూప్స్

మెహతా గ్రూప్ అధినేత మహేంద్ర మెహతాకు భారత ప్రభుత్వం 'ప్రవాసీ భారతీయ సమ్మాన్' పురస్కారం ఇచ్చి గౌరవించింది. అలాగే ముక్వానో గ్రూప్ సబ్బులు, నూనెలు వంటి నిత్యావసర వస్తువుల ఉత్పత్తిలో ఎ?ంతో ఎదిగింది.

### భారత్ – ఉగాండా సంబంధాలు

ప్రస్తుతం రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం 1.2 బిలియన్ డాలర్లను దాటింది. ఫార్మా, మౌలిక సదుపాయాలు, ఉక్కు, విద్య వంటి రంగాల్లో భారతీయ సంస్థల పెట్టుబడులు వెల్లువెత్తుతున్నాయి. చైనా పెట్టుబడులతో పోలిస్తే భారతీయ వ్యాపారవేత్తలు స్థానిక ప్రజలతో మమేకమై పాఠశాలలు, ఆసుపత్రులు నిర్మిస్తూ అక్కడ సామాజిక బాధ్యతను చాటుకుంటున్నారు. అయితే, ఇప్పటికీ కొన్ని ప్రాంతాల్లో భారతీయుల ఆర్థిక ఆధిపత్యంపై కొన్ని వర్గాల్లో అసహనం ఉన్నప్పటికీ, ఇండియన్స్ లేని ఉగాండా ఆర్థిక వ్యవస్థను ఊహించడం అసాధ్యమని మెజారిటీ ప్రజల నమ్మకం. ఒకప్పుడు బహిష్కరణకు గురైన ఒక జాతి, అదే దేశానికి ఆర్థిక రక్షకులుగా మారడం అనేది ప్రపంచ చరిత్రలోనే అరుదైన దృశ్యం.

## జనగణనకు ప్రతీ ఒక్కరూ సహకరించాలి



**బుట్టాయగూడెం మే14(ప్రజాజ్యోతి):-** జనగణనకు వచ్చిన వారికి ప్రతీ ఒక్కరూ సహకరించాలని బుట్టాయగూడెం తహసిల్దార్ రాధాకృష్ణ సూచించారు.గురువారం బుట్టాయిగూడెంలోని తహశీల్దార్ రాధాకృష్ణ జనగణన అవగాహన ప్రచార వాహనాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా తహశీల్దార్ రాధాకృష్ణ మాట్లాడుతూ సంక్షేమ పథకాల రూపకల్పనకు జన గణన ఎంతో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు.జనగణనకు వచ్చిన ఎన్యూమారేటర్లకు పూర్తి వివరాలు అందించాలని ఆయన కోరారు.దీనివల్ల ఎవరికి ఎటువంటి ఇబ్బంది ఉండదని ఆ వివరాలు అధికారుల వద్ద గోప్యంగా ఉంటాయని ఆయన తెలిపారు.ఈనెల 30వ తేదీతో ఇంటింటికి తిరిగి జనగణన చేయడం పూర్తవుతుందని ఆయన అన్నారు.మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రచార రథం తిరిగి జన గణనపై ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ పాయం రమేష్, ఆర్ఐ గంగరాజు, వీఆర్వోలు మోహనకృష్ణ, శ్రీరామమూర్తి, రాంమూర్తి,సర్వేరు ముత్యాలరావు, సిబ్బంది పఠాన్ వలి భాష, మాధవ్ తదితరులు ఉన్నారు.

## పాలకొల్లు శాఖా గ్రంథాలయంలో కొనసాగుతున్న వేసవి విజ్ఞాన తరగతులు.

ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన చిన్నారుల యోగాసనాలు



**పాలకొల్లు, ప్రజా జ్యోతి ప్రతినిధి కొట్టి రామం మే 14 :** స్థానిక మారుతి థియేటర్ సమీపంలో ఉన్న పాలకొల్లు శాఖా గ్రంథాలయంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఆదేశాల మేరకు ఏప్రిల్ 28 నుండి జరుగుతున్న వేసవి విజ్ఞాన తరగతులు కొనసాగుతున్నాయి. గ్రంథాలయ అధికారిణి వర్ధనపు శాంతకుమారి ఆధ్వర్యంలో ప్రతిరోజు ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. విద్యార్థుల్లో దాగియున్న సృజనాత్మకతను, నైపుణ్యాలను గుర్తించేందుకు వివిధ అంశాల్లో శిక్షణ తరగతులు కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా చిన్నారులకు వ్యాసరచన, చిత్రలేఖనం, క్విజ్, యోగ, దేశభక్తి గేయాలు, జాతీయ గీతాలు, ఆటల పోటీలు, ప్రముఖ రచయితల పరిచయాలు, చాపలు, బుట్టలు అల్లిక, నీతి కథలు తదితర అంశాల్లో శిక్షణ కల్పిస్తున్నారు. గురువారం విజ్ఞాన శిక్షణ తరగతుల్లో భాగంగా కన్వీనర్ శాంతకుమారి, కార్యదర్శి కె వి వి సత్యనారాయణ, కమిటీ సభ్యులు వేదాంతం వెంకట్రావు ఆధ్వర్యంలో విద్యార్థులకు యోగాసనాల అభ్యాసన వాటి ఉపయోగాలు పై అవగాహన కల్పించారు. వాలంటీర్ ఎం. బాలు తదితరులు సహకారం అందించారు.

## ఉప రాష్ట్రపతిని కలిసిన సిరిపురం తెజేశ్వరరావు.



**తేది. 14/05/2026.ప్రజాజ్యోతి రిపోర్టర్ :-**యం. నరేష్.పాతపట్నం శ్రీకాకుళం జిల్లా పర్యటనలో భాగంగా వచ్చిన భారత ఉపరాష్ట్రపతి సి.పి రాధాకృష్ణను మర్యాదపూర్వకంగా భారతీయ జనతా పార్టీ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు కలిశారు. అనంతరం ఆయనతో పాటు పార్టీ విశేషాలను కాసేపు ముచ్చటించారు. ఆయనతోపాటు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, శ్రీకాకుళం జిల్లా బిజెపి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## చింతలూరులో మాజీ ఎమ్మెల్యే పర్వత పర్యటన

--వివాహ వేడుకకు హాజరై వధూ వరులను ఆశీర్వదించిన పర్వత



**కాకినాడ జిల్లా మే 14(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ప్రత్తిపాడు మండలంలోని చింతలూరు గ్రామంలో గురువారం మాజీ ఎమ్మెల్యే పర్వత శ్రీ పూర్ణచంద్ర ప్రసాద్ పర్యటించారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మైలపల్లి సత్యనారాయణ,రత్నం తదితరులు ఆయనకు ఘనస్వాగతం పలికారు.గ్రామంలోని పరిస్థితులపై ఆయన నాయకులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం మైలపల్లి విశ్వాస్ రాజు,విజయ్ కుమారి ఇంటి వద్ద జరుగుతున్న వినయ్ కుమార్,జెస్సి జాయ్ వివాహ శుభకార్యానికి మాజీ ఎమ్మెల్యే పర్వత హాజరయ్యారు.నూతన దంపతులను ఆశీర్వదించి ఆయన శుభాకాంక్షలు తెలిపారు.అలాగే ఎం విశ్వాస్ రాజు ఇంటి వద్ద నిర్వహించిన శుభ కార్యక్రమంలో ఎంపీపీ గోళ్ళ కాంతి సుధాకర్,నాయకులు గుడాల వెంకటరత్నం,సీఆర్పీ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు ఎలిపే రాంజీ ప్రసాద్,ఊబ కృపావరం,జి సుందర్రావు,పాస్టర్లు ఎలేషా కాళీ, డి.సాలెంరాజ్,ఎం నాని బాబు,సామ్యూల్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# అసాంఘిక శక్తుల ఆట కట్టిస్తాం

గంజాయి, రౌడీ మూకలపై కఠిన చర్యలు

అవసరమైతే పి.డి. యాక్టు ప్రయోగం

జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో గ్రామాల వారీగా పోలీసుల ప్రత్యేక నిఘా.

గంజాయి నిందితులపై హిస్టరీ షీట్లు ప్రారంభించాలని ఆదేశం..

సీసీ కెమెరాలు, ఈ-సాక్ష్య యాప్‌తో నేరాల నియంత్రణ

మహిళల భద్రత, సైబర్ నేరాలపై ప్రత్యేక దృష్టి

హత్య, పోక్సో, అత్యాచార కేసుల్లో వేగవంతమైన దర్యాప్తు



**మదనపల్లి, మే 14: ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లాలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అసాంఘిక శక్తులు, గంజాయి ముఠాలు, రౌడీ మూకలపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ పోలీసు అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అవసరమైతే పి.డి. యాక్టు ప్రయోగించి చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. గురువారం మదనపల్లిలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా స్థాయి నేర సమీక్షా సమావేశంలో పాల్గొన్న ఎస్పీ గారు జిల్లాలోని వివిధ కేసుల పురోగతిని సమీక్షిస్తూ పోలీసు అధికారులకు కీలక దిశానిర్దేశం చేశారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో గ్రామాలు, వార్డుల స్థాయిలో పోలీసు పర్యటనలు పెంచాలని సూచించిన ఎస్పీ, గతంలో గొడవలకు పాల్పడిన వారు, శాంతిభద్రతలకు భంగం కలిగించే అవకాశం ఉన్న వ్యక్తులను ముందుగానే గుర్తించి బైండోవర్ చేయాలన్నారు. హిస్టరీ షీటర్ల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని స్పష్టం చేశారు.జిల్లాలో గంజాయి విక్రయాలు, రవాణాపై రాజీలేని పోరాటం చేయాలని అధికారులను ఆదేశించిన ఎస్పీ, గంజాయి కేసుల్లో పట్టుబడిన నిందితులపై కొత్తగా హిస్టరీ షీట్లు ప్రారంభించాలని సూచించారు. యువతను మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు.నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకమని పేర్కొన్న ఎస్పీ, వ్యాపార వర్గాలు, అపార్టుమెంట్ వాసులతో సమన్వయం చేసుకుని ప్రధాన కూడళ్లలో కెమెరాలు ఏర్పాటు చేయించాలని సూచించారు. దర్యాప్తులో పారదర్శకత కోసం ఈ-సాక్ష్య యాప్ వినియోగాన్ని పెంచాలని ఆదేశించారు. మిస్సింగ్ కేసులలో ఫేస్ రికగ్నిషన్ టెక్నాలజీ వినియోగించి బాధితులను త్వరగా గుర్తించే చర్యలు తీసుకోవాలని సూచించారు.మహిళల భద్రత, సైబర్ నేరాల నియంత్రణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఎస్పీ స్పష్టం చేశారు. దత్తత కానిస్టేబుళ్లు, మహిళా సంరక్షణ పోలీసులు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని తెలిపారు. అలాగే మైనర్ డ్రైవింగ్, హెల్మెట్ లేకుండా వాహనాలు నడపడం, డ్రంకన్ డ్రైవ్ వంటి ట్రాఫిక్ ఉల్లంఘనలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హత్య, అత్యాచారం, పోక్సో, ఎస్సీ/ఎస్టీ వేధింపుల కేసుల దర్యాప్తులో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని హెచ్చరించిన ఎస్పీ, నిందితులకు శిక్ష పడేలా బలమైన సాక్ష్యాధారాలు సేకరించాలని ఇన్వెస్టిగేషన్ అధికారులకు సూచించారు. ఎఫ్ఎస్ఎల్, డీఎన్ఏ నివేదికలను త్వరితగతిన పొందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పీ (పరిపాలన) శ్రీ ఎం. వెంకటాద్రి రాయచోటి డీఎస్పీ శ్రీ ఎం.ఆర్. కృష్ణమోహన్ మదనపల్లి డీఎస్పీ శ్రీమతి బి. పావని, జిల్లాలోని పలువురు సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

## ప్రధాని మోదీ సూత్రాలు సప్త పరివర్తన"ను

# ప్రజలు ఆచరించాలి

### మాజీ ఎంపీ, బీజేపీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. బూర నర్సయ్య గౌడ్



**హైద్రాబాద్ :** ;దేశ ఆర్థిక భద్రత కోసం ప్రధాని మోదీ సూచించిన "సప్త సూత్రాలు ? సప్త పరివర్తన"ను ప్రజలు ఆచరించాలని మాజీ ఎంపీ, బీజేపీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. బూర నర్సయ్య గౌడ్ పిలుపునిచ్చారు. గురువారం పార్టీ రాష్ట్ర కార్యాలయం లో మీడియా సమావేశం లో మాట్లాడుతూదేశ ఆర్థిక భద్రత కోసం ప్రధానమంత్రి మోదీ సూచించిన "సప్త సూత్రాలు ? సప్త పరివర్తన" గురించి ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న యుద్ధాలు, ముఖ్యంగా రష్యా?ఉక్రెయిన్ యుద్ధం, గల్ఫ్ ప్రాంత పరిణామాలు వంటి అంతర్జాతీయ పరిస్థితులు భారత ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపుతున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో భారతదేశం నుంచి "ఆవలవశ్రీనీజూవట ఔజీబితినీని"గా ఎదగాలంటే దేశ ఆర్థిక స్థిరత్వాన్ని కాపాడుకోవడం అత్యంత అవసరమన్నారు.దేశ అభివృద్ధి రేటు దెబ్బతినకుండా, భవిష్యత్ ఆర్థిక సవాళ్లను ముందుగానే ఎదుర్కొనేందుకు ప్రధాని మోదీ గారు ప్రజల ముందుకు తీసుకువచ్చిన ఈ సప్త సూత్రాలు రాజకీయాల కోసం కాకుండా దేశ ఆర్థిక భద్రత కోసం చేసినబాధ్యతాయుతమైన విజ్ఞప్తి అని అన్నారు.భారతదేశం ప్రస్తుతం భారీ ట్రేడ్ డెఫిసిట్‌ను ఎదుర్కొంటోందని పేర్కొంటూ, ప్రతి సంవత్సరం సుమారు 700 బిలియన్ డాలర్ల దిగుమతులు జరుగుతుండగా, ఎగుమతులు దాదాపు 400 బిలియన్ డాలర్ల వరకు మాత్రమే ఉన్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో సుమారు 300 బిలియన్ డాలర్ల ట్రేడ్ డెఫిసిట్ దేశ కరెన్సీ విలువపై ప్రభావం చూపుతోందన్నారు.దేశ కు టుంబ పెద్దగా ప్రధాని మోదీ గారు 140 కోట్ల భారతీయుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని కొన్ని బాధ్యతాయుతమైన సూచనలు చేశారని పేర్కొన్నారు. "ఖతీవలవనిబితినీని తిబ ఃవబివివతీ ్ఘ్ట్రజీని అబీతీవ" అన్న సూత్రంతో భవిష్యత్ సంక్షోభాలను ముందుగానే అరికట్టేందుకు ఈ చర్యలు అవసరమని తెలిపారు.ప్రధాని మోదీ గారు సూచించిన సప్త సూత్రాల్లో ముఖ్యంగా ఒక సంవత్సరం పాటు బంగారం కొనుగోళ్లను వాయిదా వేయాలని కోరారని, శాశ్వతంగా కొనొద్దని కాదు, కేవలం తాత్కాలిక నియంత్రణ మాత్రమేనని స్పష్టం చేశారు. భారతదేశం ప్రపంచంలో చైనా తర్వాత అత్యధికంగా బంగారం దిగుమతి చేసుకునే దేశమని, ప్రతి సంవత్సరం దాదాపు 800 టన్నుల బంగారం దిగుమతి అవుతోందని తెలిపారు. దీని విలువ సుమారు రూ.5.5 లక్షల కోట్ల నుంచి రూ.6 లక్షల కోట్ల వరకు ఉంటుందని, ఇందులో 95 శాతం వ్యక్తిగత వినియోగానికే ఉపయోగపడుతోం దన్నారు. భారతీయుల వద్ద ఇప్పటికే ప్రపంచంలోనే అత్యధిక ప్రైవేట్ గోల్డ్ నిల్వలు ఉన్నాయని, కేవలం 25 శాతం బంగారం కొనుగోళ్లు తగ్గించినా భారీగా విదేశీ మారక ద్రవ్యం ఆదాచేయవచ్చన్నారు. అదే మొత్తాన్ని భూమి, తయారీ రంగం లేదా మార్కెట్లలో పెట్టుబడులుగా మళ్లిస్తే దేశ ఆర్థిక వ్యవస్థకు మరింత బలం చేకూరుతుందని తెలిపారు. పెట్రోల్, డీజిల్ దిగుమతులపై భారత్ భారీగా ఖర్చు చేస్తోందని పేర్కొంటూ, ప్రజలు పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్, కార్ పూలింగ్, ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని పెంచి, అనవసర ప్రయాణాలను తగ్గిస్తే విదేశీ మారక ద్రవ్యం ఆదాఅవుతుందన్నారు.కరోనా సమయంలో విజయవంతంగా అమలైన "చినీతీని ఈతీనీఎ ఊనీఎవ" విధానాన్ని సాధ్యమైనంత వరకు కొనసాగిస్తే ఇంధన వినియోగం తగ్గడమే కాకుండా దేశ ఆర్థిక వ్యవస్థకు కూడా మేలు జరుగుతుందని అభిప్రాయపడ్డారు."నేను ఒక డాక్టర్‌గా చెబుతున్నాను? భారతదేశంలో అధికంగా వంటనూనె వినియోగం జరుగుతోంది. ఫ్రైడ్ ఫుడ్స్ అధికంగా తినడం వల్ల బీపీ, షుగర్, కొలెస్ట్రాల్, ఊబకాయం వంటి అనేక వ్యాధులు పెరుగుతున్నాయి. ప్రతి కుటుంబం నెలకు కనీసం ఒక లీటర్ ఆయిల్ వినియోగం తగ్గించినా దేశానికి వేల కోట్ల రూపాయల విదేశీ మారక ద్రవ్యం ఆదా అవుతుంది. ప్రజల ఆరోగ్య ఖర్చులు కూడా తగ్గుతాయి" అని డా. బూర నర్సయ్య గౌడ్ గారు పేర్కొన్నారు.సహజ వ్యవసాయం, ఆర్గానిక్ ఫార్మింగ్‌ను ప్రోత్సహించడం ద్వారా ఎరువుల దిగుమతులను తగ్గించవచ్చని, భూమి సారాన్ని కాపాడటంతో పాటు రైతులకు దీర్ఘకాల ప్రయోజనం కలుగుతుందని తెలిపారు."స్వదేశీ" ఉత్పత్తులను వినియోగించాలన్న ప్రధాని పిలుపు వెనుక స్పష్టమైన ఆర్థిక దృష్టి ఉందని పేర్కొంటూ, విదేశీ బ్రాండ్లపై ఆధారపడకుండా భారతీయ ఉత్పత్తులను ప్రోత్సహిస్తే దేశ సంపద దేశంలోనే ఉంటుందన్నారు. చిన్న ఉత్పత్తుల నుంచి లగ్జరీ వాహనాల వరకు స్వదేశీకి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.విదేశీ పర్యటనలు, డెస్టినేషన్ వెడ్డింగ్స్‌పై భారతీయులు భారీగా ఖర్చు చేస్తున్నారని, మన దేశంలోనే అద్భుతమైన పర్యాటక ప్రదేశాలు ఉన్నప్పుడు విదేశీ ఖర్చులను కొంతవరకు తగ్గించడం ద్వారా కూడా విదేశీ మారక ద్రవ్యం సేవ్ చేయవచ్చన్నారు.ఈ సప్త సూత్రాలను ప్రజలు కనీసం 25 శాతం స్థాయిలో అయినా అమలు చేస్తే దేశ ట్రేడ్ డెఫిసిట్‌ను గణనీయంగా తగ్గించవచ్చని, రూపాయి విలువ బలపడుతుందని, భారతదేశం మరింత ఆర్థికంగా శక్తివంతమైన దేశంగా ఎదుగుతుందని తెలిపారు.బంగారం పెట్టుబడుల కంటే భూమి, ఉత్పత్తి రంగాలు, మార్కెట్లలో పెట్టుబడులు పెడితే అధిక లాభాలు వచ్చే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. అలాగే ఉనీశ్రీట ఇఈఉ, ాసీలవతీవతిణని ఉనీశ్రీట ఃనీనిటబ వంటి ప్రత్యామ్నాయాల ద్వారా కూడా పెట్టుబడులు పెట్టవచ్చన్నారు.ప్రధాని మోదీ గారు "ఖతీజీఇబితిఇవ చిప్ట్రజీబి జనీబీ ఖతీవజీఇష్ట్ర" అనే విధానాన్ని స్వయంగా ఆచరిస్తున్నారని పేర్కొంటూ, దేశ నాయకులు, ముఖ్యమంత్రులు, మంత్రులు, ప్రజా ప్రతినిధులు ముందుగా ఈ సూత్రాలను పాటిస్తే ప్రజలు కూడా అనుసరిస్తారని తెలిపారు.భగవద్గీతలో శ్రీకృష్ణుడు చెప్పిన "యద్యదాచరతి శ్రేష్ఠస్తత్తదేవేతరో జనః" అనే శ్లోకాన్ని ఉదహరిస్తూ, నాయకులు ఏది ఆచరిస్తారో ప్రజలు అదే అనుసరిస్తారని పేర్కొన్నారు. దేశ ప్రయోజనం కోసం అందరూ కలిసి ఈ మార్పులో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ అంశాలను రాజకీయ కోణంలో కాకుండా జాతీయ ప్రయోజన దృష్టితో చూడాలని ప్రజలను కోరుతూ, భారతదేశం ఆర్థికంగా మరింత బలోపేతం కావాలంటే ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించాలని డా. బూర నర్సయ్య గౌడ్ పేర్కొన్నారు.

# పట్టణంలో ట్రాఫిక్ పునరుద్ధరణకు పోలీస్ చర్యలు

**కోదాడ :** కోదాడ పట్టణంలో ముఖ్య కూడల వద్ద ట్రాఫిక్ క్రమవృద్ధీకరణ చర్యలను ఎస్పీ నర్సింహ స్థానిక పోలీస్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా సామాన్య ప్రజలకు వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా ఉండే విధంగా ట్రాఫిక్ పునరుద్ధరణ చర్యలను పటిష్టంగా చేపట్టాలని తెలిపారు. రోడ్లు ఆక్రమించి ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తున్న వారిని గుర్తించి స్థానిక మున్సిపల్ అధికారులతో సమన్వయం చేసుకొని సర్దుబాటు చేయాలని రోడ్లపై దుకాణ సామాగ్రి పెట్టకుండా చూడాలని ట్రాఫిక్ పోలీసులను పట్టణ పోలీసులను ఆదేశించారు. కోదాడ పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణ పునరుద్ధరణ కోసం ఆపరేషన్ రోప్ అనే కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు చేస్తున్నామని ఎస్పీ తెలిపారు. ప్రజలు వాహనదారులు ప్రయాణ సమయంలో జాగ్రత్తలు పాటించాలని ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటిస్తూ వాహనాలను నడపాలని తెలిపారు. పట్టణ కేంద్రంలో వాహనాలు నడిపేటప్పుడు ఇతరులకు ఇబ్బంది కలగకుండా క్రమ పద్ధతిలో నడపాలని కోరారు. అవసరమైనచోట రోడ్డు మరమ్మతులు చేపిస్తున్నామని అన్నారు. ఎస్పీ వెంట స్థానిక డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి పట్టణ ఇన్స్పెక్టర్ శివశంకర్ ట్రాఫిక్ ఎస్ఐ అంజిరెడ్డి పోలీసు సిబ్బంది ఉన్నారు.



## సాఫ్ట్ వేర్ ఇంజనీర్ నే బురిడీ కొట్టించిన కిలాడి జంట

**81.67 లక్షల రూపాయలు స్వాహా**

**ఇద్దరినీ అరెస్ట్ చేసిన బద్వేల్ పోలీసులు**



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ మే 14 (ప్రజా జ్యోతి)** గురువారం నాడు స్థానిక అర్బన్ పోలీస్ స్టేషన్లో సీఐ రామకృష్ణ ఎస్సై కొండారెడ్డి ల ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ రామకృష్ణ మాట్లాడుతూ.. ఇన్స్టాగ్రామ్ ద్వారా గోవిందు మానస, అనే యువతి బద్వేల్ పట్టణం గూడెం గ్రామానికి చెందిన సాఫ్ట్వేర్ ఉద్యోగి ఊరు బిండి అశోక్ తో పూజిత రెడ్డి గా పరిచయం ఏర్పరచుకొని అతని తో ప్రేమిస్తున్నట్లు పెళ్లి కూడా చేసుకుందామని అతనిని బాగా నమ్మించి 81 లక్ష 67 వేల రూపాయలను వివిధ కారణాలను చూపుతూ ఫోన్ పే ద్వారా బ్యాంకు ఖాతా ద్వారా కాజేయడం జరిగినదని, ఇందులో ఆదూరి రామలింగారెడ్డి అనే వ్యక్తి పూజిత, అనే అమ్మాయి తమ బంధువు అమ్మాయి అని నమ్మబలికి లక్షల రూపాయలు పూజిత రామలింగారెడ్డి కలిసి అశోక్ వద్ద నుండి విడతలవారీగా దోచుకోవడం జరిగినదని పూజిత రామలింగారెడ్డి ఇద్దరు కలిసి తనను మోసం చేస్తున్నారని గ్రహించిన ఊరు బిండి అశోక్ బద్వేల్ అర్బన్ పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించారు. బాధితుడు ఫిర్యాదుతో రంగం లోకి దిగిన పోలీసులు నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఎట్టకేలకు పరారీలో ఉన్న రామలింగారెడ్డిని మానస అలియాస్ పూజిత రెడ్డిలను చెన్నంపల్లె ఫ్లైఓవర్ వద్ద అర్బన్ సీఐ రామకృష్ణ ఆధ్వర్యంలో బద్వేల్ ఎస్ఐ కొండారెడ్డి తమ సిబ్బందితో కలిసి అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు సీఐ రామకృష్ణ తెలిపారు. ముఖ్యంగా యువత ఇలాంటి ప్రలోభాలకు లొంగకుండా బెట్టింగులకు, దూరంగా ఉంటూ మంచి నడవడికతో ఉండాలని, ఇలాంటివి ఏవైనా జరిగితే మా దృష్టికి తేవాలని, ఈ కేసును చేదించిన బద్వేల్ ఎస్సై కొండారెడ్డి, సిబ్బందిని సిఐ రామకృష్ణ అభినందించారు.

## ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారిని మర్యాదపూర్వకంగా కలిసిన కడప జిల్లా డిసిసి బ్యాంక్ ఛైర్మన్ మంచూరి సూర్యనారాయణ రెడ్డి



**బద్వేల్ స్టాప్ రిపోర్టర్ మే 14 (ప్రజా జ్యోతి)** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు గారిని సచివాలయంలోని ఆయన ఛాంబర్‌లో ఉమ్మడి కడప జిల్లా డీసీసీబీ ఛైర్మన్ మంచూరి సూర్యనారాయణ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బద్వేలు నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన అంశాలపై వినతి పత్రాన్ని సమర్పించి, పలు అభివృద్ధి కార్యక్రమాలకు చర్యలు తీసుకోవాలని కోరారు. దీనికి ముఖ్యమంత్రి గారు సానుకూలంగా స్పందించి, బద్వేలు నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారన్నారు.

## డీజిల్ పెట్రోల్ వద్దు బ్యాటరీ

**సోలార్ ముద్దుగ్రేటర్ వరంగల్ కాంగ్రెస్**

**వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీ హరి**

**వరంగల్ :** వరంగల్ చౌరస్తాలో గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీ హరి ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ నిర్వహించారు ముఖ్య ఉద్దేశం పెట్రోల్ డీజిల్ గ్యాస్ వాటి మీద భారతీయులు ఎప్పుడుఆధారపడవద్దని ఇతర దేశాల మీద ఆధారపడవద్దని ఏ దేశంలో యుద్ధం జరిగిన ఆ యొక్క ఎఫెక్ట్ భారతదేశ మీద కూడా పడుతుందని దాని ద్వారా సమర్లు విజిల్ పెట్రోల్ గ్యాస్ లాంటి ప్రజలకు టైముకుఅందకపోవడం వాటిపై అతిగా అధికమైన రేట్లు పెట్టడం ఇది వల్ల ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు కనుక ప్రతి ఒక్కరు సైకిల్ వినియోగం పెంచాలి పెట్రోల్ డీజిల్ ని ఆదా చేయాలి పాత వ్యవస్థలో సైకిల్ విధానం అనేది చాలా గొప్పది దానివల్ల ఆరోగ్యమే కాకుండా ఆర్థిక భారం తగ్గుతుంది ఇటువంటి పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ బ్యాటరీ సోలార్ బండ్లను వినియోగించుకోవాలని అలాగాకముఖ్యమంత్రులు మంత్రులు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు మిగతా రాజకీయ నాయకులు వారి యొక్క సెక్యూరిటీ వాహనాలను తగ్గించుకోవాలని కోరారు వీరిని చూసి దేశ ప్రజలు స్ఫూర్తిగా తీసుకొని వారి బాటలు నడవాలని రాజనాల స్వేరి కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి మూలపాక ప్రసాద్ మాగంటి శివ గంద్రకోట రామచందర్ తదితరులు పాల్గొన్నారు...

## 15 నుండి బాలసంస్కార్-2026 ప్రారంభం


**సేవా సమితి అధ్యక్షులు కటంగూరి సత్యనారాయణ రెడ్డి**

**హన్మకొండ :** శ్రీరామకృష్ణ సేవా మందిరం, కె ఎల్ ఎన్ రెడ్డి కాలనీ, హనుమకొండ యందు "బాలసంస్కార్-2026 వేసవి శిక్షణా శిబిరం" ఈ నెల 15 నుండి పది రోజులు ప్రతి రోజు ఉదయం 6 నుండి 11 గంటలవరకు నిర్వహిస్తున్నట్లు సేవా సమితి అధ్యక్షులుకటంగూరి సత్యనారాయణ రెడ్డి తెలిపారు. శుక్రవారం నుండి జరుగనున్న "బాల సంస్కార్ 2026" కార్యక్రమంలో ఈ 10 రోజులపాటు ఉదయం గం. 5:40 ల నుండి గం 11:30ల వరకు తమ సమయాన్ని కెటాయించి, స్వచ్ఛంద వాలంటీర్ గా తమ సేవలు అందించాలన్న తపన, అభిలాష కలవారి కొరకు నిన్న (తేది:14.05.2026 శనివారం) సాయంత్రం 5 గంటలకు "వాలంటీర్ల శిక్షణ సమావేశము" మన సేవా మందిరంలో ఏర్పాటు చేయనైనది. అందులో వాలంటీర్లకు వారి బాధ్యతల పంపిణీ మరియు పాటించాల్సిన నియమనిబంధనల గురించి చర్చించి సరైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించు కోవడం జరిగింది. శిక్షణ సమావేశంలో పాల్గొన్న వాలంటీర్లు వేసవి శిబిరంలో పాల్గొనే అర్హత పొందడంతో పాటుగా తమ అమూల్య సేవలతో మూర్తిత్రయ ఆశీస్సులు పొంది 10 రోజుల బాలసంస్కార్-2026 వేసవి శిబిరాన్ని విజయవంతం చేయాలని కటంగూరి సత్యనారాయణ రెడ్డి కోరారు.

## నీట్ పరీక్ష పేపర్ లీకేజీ పూర్తిగా కేంద్రం ప్రభుత్వం వైపల్యం


**-ఓయూ ఐక్య విద్యార్థి సంఘాలు**

నీట్ పరీక్ష పేపర్ లీకేజీ పూర్తిగా కేంద్రం ప్రభుత్వం వైపల్యం అని, నీట్ పేపర్ లికేజీ సంఘటన బాధ్యత వహిస్తూ కేంద్రం విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని ఓయూ ఐక్య విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. బీసీ స్టూడెంట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొమ్మనబోయిన సైదులు యాదవ్ ఆధ్వర్యంలో ఓయూ ఆర్ట్స్ కళాశాల వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఓయూ ఐక్య విద్యార్థి సంఘాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నేతలు మాట్లాడుతూ నీట్ పేపర్ లికేజీ సంఘటన



# పెద్ది' పవర్ ప్లే టూర్ షురూ..
# 8 రోజుల్లో 7 నగరాలు, భారీ వేడుకలకి పక్కా స్కెచ్!

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా దర్శకుడు బుచ్చిబాబు సాన తెరకెక్కిస్తున్న 'పెద్ది' సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న ఈ చిత్రం కోసం అభిమానులు, సినీ ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటివరకు విడుదలైన రెండు గ్లింప్స్, రెండు పాటలు సినిమాపై అంచనాలను మరింత పెంచేశాయి. ముఖ్యంగా ఈ సినిమాలో రామ్ చరణ్ కుస్తీతో పాటు క్రికెట్ ఆడే పాత్రలో కనిపించనున్నారని ఇప్పటికే విడుదలైన విజువల్స్ స్పష్టం చేశాయి. మాస్, ఎమోషన్, స్పోర్ట్స్ అంశాల కలయికగా రూపొందుతున్న ఈ చిత్రంపై రోజురోజుకీ హైప్ పెరుగుతోంది. ఇప్పుడు సినిమాకు సంబంధించిన ప్రమోషన్స్‌ను కూడా భారీ స్థాయిలో ప్లాన్ చేశారు. ఓ అభిమాని "పెద్ది ప్రమోషన్స్ ఎక్కడ?" అంటూ లేఖ రాయగా, దానికి స్పందించిన చిత్రబృందం 'పవర్ ప్లే టూర్' పేరుతో ప్రత్యేక ప్రమోషనల్ షెడ్యూల్‌ను విడుదల చేసింది. ఇందులో ఏ తేదీన ఏ నగరంలో ఈవెంట్ జరుగుతుందో ప్రకటించారు. మే 18న ముంబైలో భారీ వేడుక నిర్వహించి 'పెద్ది' ట్రైలర్‌ను విడుదల చేయనున్నారు. దేశవ్యాప్తంగా మీడియా దృష్టిని ఆకర్షించేలా ఈ కార్యక్రమాన్ని ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. ఆ తర్వాత మే 22న ఉప్పల్ స్టేడియంలో భారీ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ వేడుకలో ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్‌తో ప్రత్యేక సంగీత కచేరీ నిర్వహించబోతున్నట్లు టాక్ వినిపిస్తోంది. మే 23న భోపాల్‌లో ప్రత్యేక పాటల విడుదల కార్యక్రమం ఉండనుండగా, మే 24న బెంగళూరులో మరో భారీ ఈవెంట్ జరగనుంది. అనంతరం మే 28న ఢిల్లీలో, మే 30న చెన్నైలో ప్రమోషనల్ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఇక జూన్ 1న విజయనగరంలో అభిమానులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తున్నారు. సినిమా కథ విజయనగరం నేపథ్యంతో సాగనున్న నేపథ్యంలో అక్కడి ఈవెంట్‌కు ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చినట్లు తెలుస్తోంది. చివరగా జూన్ 2న హైదరాబాద్‌లో భారీ ప్రీ రిలీజ్ వేడుకను అభిమానుల మధ్య నిర్వహించనున్నారు. మొత్తంగా కేవలం 8 రోజుల్లో 7 నగరాల్లో 'పెద్ది' ప్రమోషన్స్ ప్లాన్ చేయడం ఇప్పుడు ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. "ఇదే అసలైన పాన్ ఇండియా ప్రమోషన్" అంటూ రామ్ చరణ్ అభిమానులు సోషల్ మీడియాలో సందడి చేస్తున్నారు. ట్రైలర్ విడుదలతో 'పెద్ది' ఫీవర్ మరింత పెరగనుందని, విడుదలకు ముందే సినిమా దేశవ్యాప్తంగా భారీ హైప్ సృష్టించడం ఖాయమని సినీ వర్గాలు భావిస్తున్నాయి.



# రష్మిక కష్టాలు ..
# కాళ్లకు టేప్ వేసుకొని మరి..!

స్టార్ హీరోయిన్ రష్మిక మందన్న ప్రస్తుతం వరుస భారీ ప్రాజెక్టులతో ఫుల్ బిజీగా ఉన్నారు. ముఖ్యంగా ఆమె నటిస్తున్న యాక్షన్ డ్రామా 'మైసా'పై ఇప్పటికే సినీ ప్రేక్షకుల్లో మంచి ఆసక్తి నెలకొంది. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన కేరళ షెడ్యూల్ పూర్తి చేసిన రష్మిక.. అక్కడి అనుభవాలను సోషల్ మీడియాలో అభిమానులతో పంచుకోవడంతో అవి వైరల్‌గా మారాయి. కొచ్చిలో జరిగిన షూటింగ్ గురించి రష్మిక చేసిన పోస్టులు ఇప్పుడు నెటింట చర్చనీయాంశంగా మారాయి. ప్రకృతి అందాలు, అడవులు, జలపాతాలు, ఎత్తైన కొండలు, వర్షాల మధ్య సాగిన షూటింగ్ తనకు జీవితాంతం గుర్తుండిపోయే అనుభవమని ఆమె వెల్లడించారు. ప్రత్యేకంగా ఎత్తైన ప్రదేశాలంటే తనకు భయం ఉన్నప్పటికీ.. 'మైసా' సినిమాలో యాక్షన్ సన్నివేశాల కోసం ఆ భయాన్ని ఎదుర్కొంటూ స్పెషల్ ట్రైనింగ్ తీసుకున్నానని రష్మిక తెలిపారు. షూటింగ్ సమయంలో అడవుల్లో ట్రెక్కింగ్, ఔట్‌డోర్ యాక్షన్ ఎపిసోడ్స్, భారీ వర్షాల మధ్య చిత్రీకరణ చాలా కష్టంగా సాగిందని చెప్పారు. ఈ షెడ్యూల్‌లో యాక్షన్ సీన్ల కోసం శారీరకంగా చాలానే శ్రమపడాల్సి వచ్చిందని రష్మిక వెల్లడించారు. మోకాళ్లు, కాళ్లకు టేపింగ్ వేసుకుని కూడా యాక్షన్ సన్నివేశాల్లో పాల్గొన్నానని తెలిపారు. తనతో పనిచేస్తున్న యూనిట్ సభ్యులు కూడా జాగ్రత్తగా ఉండాలని తరచూ చెప్పేదాన్నని గుర్తు చేసుకున్నారు. అయితే ఈ కష్టాల మధ్య కేరళలో ఫేమస్ అయిన 'పాళమ్ పూరీ'ని మాత్రం బాగా ఎంజాయ్ చేశానంటూ సరదాగా చెప్పడం అభిమానులను ఆకట్టుకుంటోంది. అలాగే బాల్కనీలో నిలబడి ప్రకృతి అందాలను ఆస్వాదిస్తున్న కొన్ని ఫొటోలను కూడా రష్మిక ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేశారు. ఆ ఫొటోల్లో ఆమె చాలా నేచురల్‌గా కనిపించడంతో అభిమానులు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఇక 'మైసా' సినిమా విషయానికి వస్తే.. దర్శకుడు రవీంద్ర పుల్లే తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో రష్మిక పవర్‌ఫుల్ పాత్రలో కనిపించనున్నట్లు సమాచారం. ముఖ్యంగా హై ఆక్టేన్ యాక్షన్ సన్నివేశాలు సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయని టాక్ వినిపిస్తోంది. ఈ సినిమా కోసం రష్మిక ఇప్పటికే థాయ్‌లాండ్‌లోని బ్యాంకాక్‌లో ప్రత్యేక యాక్షన్ ట్రైనింగ్ కూడా తీసుకున్నట్లు తెలిసింది. తాజాగా కేరళలో జరిగిన షెడ్యూల్‌లో కీలకమైన స్టంట్స్‌ను చిత్రీకరించినట్లు సినీ వర్గాలు చెబుతున్నాయి. షెడ్యూల్ పూర్తైన సందర్భంగా యూనిట్ సభ్యులతో కలిసి తీసుకున్న వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేసిన రష్మిక.. "ఇంత కష్టపడి పనిచేసిన నా టీమ్‌కు థ్యాంక్యూ.. త్వరలో మళ్లీ సెట్స్‌లో కలుద్దాం" అంటూ ఎమోషనల్‌గా స్పందించారు.

# హీరో ఇష్యూ మానసికంగా నన్ను ఇబ్బంది పెట్టింది..
# చాలా బాధ పడ్డాను..



నిత్యా మీనన్ కు ఉండే క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషలలో దాదాపు 50కి పైగా సినిమాల్లో నటించి తనదైన ముద్ర వేశారు. 2011లో వచ్చిన 'అలా మొదలైంది' సినిమాతో టాలీవుడ్‌లోకి అరంగేట్రం చేసి మొదటి చిత్రంతోనే బ్లాక్‌బస్టర్ విజయాన్ని అందుకున్నారు. ఆ తర్వాత 'ఇష్క్', 'గుండెజారి గల్లంతయ్యిందే', 'మళ్లీ మళ్లీ ఇది రాని రోజు', 'సన్నాఫ్ సత్యమూర్తి', 'జనతా గ్యారేజ్' 'భీమ్లా నాయక్' వంటి సినిమాలతో సూపర్ హిట్ అందుకుంది. ప్రస్తుతం తమిళం, మలయాళంలో బ్యాక్ టూ బ్యాక్ సినిమాలు చేస్తూ బిజీగా ఉంటుంది. అయితే గతంలో ఓ ఇంటర్వ్యూలో నిత్యా మీనన్ మాట్లాడుతూ ఓ హీరో ఇష్యూ కారణంగా తాను చాలా బాధపడ్డానని అన్నారు. నిత్యా మీనన్ కెరీర్ ఆరంభంలో ఒక జర్నలిస్ట్ అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ "ప్రభాస్ ఎవరు?" అని అడగడం అప్పట్లో పెద్ద చర్చకు దారితీసింది. ఈ విషయంపై ఆమె క్లారిటీ ఇస్తూ, ఆ సమయంలో తాను చాలా అమాయకంగా ఉండేదాన్నని, కేవలం ఆ ఒక్క మాటను పట్టుకుని తనను చాలా ఇబ్బంది పెట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు. తన నిజాయితీని, అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని కొంతమంది ఆ విషయాన్ని పెద్దది చేశారని ఆమె పేర్కొన్నారు. ఆ సంఘటన తర్వాతే అందరి దగ్గర నిజాయితీగా ఉండకూడదని, కొన్నిసార్లు 'డిప్లొమాటిక్'గా వ్యవహరించడం అవసరమని తాను నేర్చుకున్నానని నిత్య చెప్పారు. "ప్రతి ఒక్కరూ నా నిజాయితీకి అర్హులు కారు" అని ఆ ఇష్యూ ద్వారా తనకు అర్థమైందని, ఆ తర్వాతే తాను లోకజ్ఞానాన్ని పెంచుకున్నానని వివరించారు. ప్రభాస్ ఇష్యూ కారణంగా తాను మానసికంగా ఇబ్బంది పడ్డానని అన్నారు. అలాగే తన గురించి వచ్చిన ట్రోల్స్ పై స్పందిస్తూ.. దాదాపు రెండు సంవత్సరాల పాటు సినిమాలకు దూరంగా ఉండి, తనను తాను తెలుసుకోవడానికి ప్రయత్నించానని, ఆ సమయంలో కొన్ని ఫేక్ ఫోటోలు సృష్టించి తనను మానసికంగా కృంగదీసే ప్రయత్నం చేశారని ఆమె తెలిపారు. కొన్ని ఘటనలు తన జీవితంలో ఒక పెద్ద పాఠం నేర్పిందని, అప్పటి నుండి తాను మనుషులను అంచనా వేయడంలో చాలా మారానని నిత్యా మీనన్ ఈ ఇంటర్వ్యూలో స్పష్టం చేశారు.

# నాగబాబు మేము'కాప్'లం ట్రైలర్ వచ్చేసింది



జీ5 ఎప్పటికప్పుడు వైవిధ్యమైన కంటెంట్‌తో ప్రేక్షకులను మెప్పిస్తోన్న సంగతి తెలిసిందే. ఇప్పుడు మరో డిఫరెంట్ వెబ్ సిరీస్‌తో ఆడియెన్స్‌ను అలరించటానికి సిద్ధమైంది. అదే "మేము'కాప్'లం". కొన్నాళ్ల నుంచి ఈ సిరీస్ టైటిల్ దగ్గర నుంచి ప్రతీ విషయంలోనూ క్యూరియాసిటీని పెంచుతోంది. మే 22 నుంచి ఈ సిరీస్ జీ5లో స్ట్రీమింగ్ కానుంది. ఈ నేపథ్యంలో ఈ సిరీస్‌పై మరింత ఆసక్తిని పెంచేలా "మేము'కాప్'లం" ట్రైలర్‌ను విడుదల చేశారు. ట్రైలర్‌ను గమనిస్తే.. మహదేవపట్నం అనే ప్రాంతంలో కథ మొదలవుతుంది. అయ్యగారు వారసుడొచ్చాడండోయ్.. అని పాలేరు అని అరిచి మరి చెబుతాడు. అప్పుడు గజపతిరాజు పాత్రలో నటించిన నాగబాబు ఆనందపడతాడు. సలార్‌రాజు తన వారసుడు అని ప్రకటిస్తాడు. అయితే అనుకోకుండా ఆ సలార్ రాజు కనిపించకుండా పోతాడు. దీంతో ఊరంతా గందరగోళంలో పడుతుంది. ఇంతకీ సలార్ రాజు ఎవరో కాదు.. కోళ్ల పందెల్లో పాల్గొనాల్సిన కోడిపుంజు. దీన్ని వెతకటానికి ఇద్దరు పోలీసులు(గెటప్ శీను, రవితేజ నన్నిమల) ఊళ్లోకి వస్తారు. సలార్ రాజు కనిపించకపోవటం వల్ల..ఎవరికి లాభం అనే కోణంలో పోలీసులు అన్వేషిస్తుంటారు. అయితే వారికి ఊళ్లో మరో సమస్య కనిపిస్తుంది. దీంతో వాళ్లు కొత్త సమస్య నుంచి ఊరిని బయటపడేయటానికి ప్రయత్నిస్తారు. ఇంతకీ మహదేవపట్నంలోని ప్రధాన సమస్య ఏంటి? పోలీసులు దాన్ని ఎలా పరిష్కరిస్తారు. అసలు ఇంతకీ సలార్ రాజు దొరికాడా? లేదా? అనే విషయాలు తెలియాలంటే మే 22న జీ5లో స్ట్రీమింగ్ కానున్న "మేము'కాప్'లం" వెబ్ సిరీస్ చూడాల్సిందేనంటున్నారు మేకర్స్.

నాగబాబు ప్రధాన పాత్రలో నటించిన "మేము 'కాప్'లం" సిరీస్‌ను రా ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై బి.వి.ఎస్. రవి, కౌముది కె నేమాని నిర్మాతలుగా ప్రదీప్ మద్దాలి క్రియేటివ్‌తో కలిసి రూపొందింది. 'వికటకవి' డైరెక్టర్ ప్రదీప్ మద్దాలి దర్శకత్వం వహిస్తున్నారు. శోభన్ చిట్టిప్రోలు కథను అందించారు. గెటప్ శ్రీను, రవితేజ నన్నిమల కీలక పాత్రల్లో నటించారు. కామెడీ, మిస్టరీ కలయికగా అందరినీ ఆకట్టుకునే కథాంశంతో..గ్రామీణ నేపథ్యంలో, అక్కడి రోజువారీ జీవితం, స్థానిక రాజకీయాలు, ఊహించని గందరగోళం..ఇలా అన్నీ కలగలిపిన ఆసక్తికరమైన కథతో ఈ సిరీస్ తెరకెక్కింది.



# విరోష్ జంట.. సోషల్ మీడియాలో సరికొత్త రికార్డ్

ఈ ఏడాది పెళ్లిబంధంలోకి అడుగుపెట్టిన జంట విజయ్- రష్మిక. కొన్నేళ్లుగా డేటింగ్ ఉన్న వీరిద్దరు ఉదయ్‌పూర్ వేదికగా ఒక్కటయ్యారు. అత్యంత సన్నిహితులు, కుటుంబ సభ్యుల సమక్షంలో పెళ్లిబంధంలోకి అడుగుపెట్టారు. ఆ తర్వాత హైదరాబాద్‌లో టాలీవుడ్ సినీ ప్రముఖుల కోసం గ్రాండ్ రిసెప్షన్ ఈవెంట్ నిర్వహించారు. అయితే విరోష్ జంటగా క్రేజ్ తెచ్చుకున్న వీరిద్దరు ఓ యాడ్ ప్రమోట్ చేశారు. ప్రముఖ ఎయిర్ బీఎన్ బీ కపుల్ యాడ్‌లో పాల్గొన్నారు. దీనికి ఏకంగా 9.1 మిలియన్ లైక్స్ వచ్చాయి. దీంతో ఇన్‌స్టాలో మరో గ్లోబల్ రికార్డ్ క్రియేట్ జంటగా విరోష్ జోడీ నిలిచింది. ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక యాడ్‌కు వరల్డ్ వైడ్‌గా వచ్చిన రెండో అత్యధిక లైక్స్ ఇవే కావడం విశేషం. దీంతో విజయ్- రష్మిక ఫ్యాన్స్ ఫుల్ ఖుషీ అవుతున్నారు. ఇక సినిమాల విషయానికొస్తే ప్రస్తుతం వీరిద్దరు జంటగా రణబాలిలో కనిపించనున్నారు.

## మొదటి ప్లేస్ కూడా వీరిదే..

ఈ జాబితాలో మొదటి స్థానం రికార్డ్ సైతం వీరిదే కావడం గమనార్హం. గతంలో వీరిద్దరూ కలిసి చేసిన మాన్యవార్ అనే వెడ్డింగ్ యాడ్ 11.5 మిలియన్లకు పైగా లైక్స్ సాధించి అగ్రస్థానంలో నిలిచింది. దీనికి తోడు 104 మిలియన్ల వ్యూస్ రావడం విశేషం. ప్రముఖ దిగ్గజాలు మెస్సీ, క్రిస్టియానో రొనాల్డో వంటి గ్లోబల్ ఐకాన్స్ కలిసి చేసిన ఇంటర్నేషనల్ బ్రాండ్ యాడ్స్‌కు మించిన ఆదరణ విరోష్ జంటకు అందరినీ షాకింగ్‌కు గురి చేస్తోంది.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,